

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తారకరత్న పరిస్థితి అత్యంత విషమం 2లో

చివరి దశకు చేరిన రాహుల్ జోడో యాత్ర 5లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 359, పేజీలు : 10+4 వెల : 8.00


## రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది డిఎస్పీల బదలీ

### ఉత్తర్వులు జారీ చేసిన డిజిపి అంజనీకుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి28:** రాష్ట్ర వ్యాప్తంగా 41 మంది డిఎస్పీలు బదిలీ అయ్యారు. ఈ మేరకు డిజిపి అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సిఐడిలో డిఎస్పీగా ఉన్న జె.వెంకట్‌రెడ్డి నారాయణ్‌ఖేడ్‌కు, సత్తుపల్లి ఏసీగా ఉన్న ఎన్.వెంకటేశ్ పాల్వంచ డిఎస్పీగా, బాసర డిఎస్పీగా ఉన్న వి.సురేశ్ కమారెడ్డికి బదిలీ అయ్యారు. సైబర్ క్రైమ్స్ డిఎస్పి రవికుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి, సిసిఎస్‌లో ఎసిపిగా ఉన్న వై. వెంకట్ రెడ్డి కుషాయిగూడకు బదిలీ అయ్యారు. వరంగల్ ఎసిపిగా ఉన్న అబ్దుల్ రహమాన్ కొత్తగూడెంకు, అసిఫాబాద్ డిఎస్పీ మియాపూర్ ఏసిపీగా బదిలీ అయ్యారు. ఇంటెలిజెన్స్ డిఎస్పీ పి.వెంకటగిరి మిర్యాలగూడకు, ఏసీపీ బొంతు కిషన్ వరంగల్‌కు బదిలీ అయ్యారు. మెదక్ డిఎస్పీ కె.బాలకృష్ణారెడ్డి మెట్రో రైల్‌కు, పంజాగుట్ట ఎసీపీ పివి గనేష్ ఖమ్మంకు బదిలీ అయ్యారు. మిర్యాలగూడ డిఎస్పీ వై.వెంకటేశ్వరరావు ఖమ్మంకు,బెల్లంపల్లి ఎసీపీ మహేశ్ పెద్దపల్లికి, రోడ్ సేఫ్టీ డిఎస్పి సామల వెంకట్‌రెడ్డి మేడ్చల్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఏసీపీ టి.కృపాకర్ మమ్నూర్‌కు, భువనగిరి ఏసీపీ ఎన్. సైదిలు యాదాద్రికి, హెచ్‌ఎండిఏ డిఎస్పి జివి రామాగౌడ్ నార్సింగి ఏపీపీగా, సైబరాబాద్ ఏసీపీగా పి.ధనలక్ష్మీ కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఇంటెలిజెన్స్ డిఎస్పీ పూర్ణా చందర్ ఆబిడ్స్ ఏసీపీగా, సంగారెడ్డి డిఎస్పీ ప్రభాకర్ చేవెళ్ల ఏసీపీగా బదిలీ అయ్యారు. ≫2

## కడప ఎంపి అవినాష్ సుదీర్ఘ విచారణ



### వివేకా హత్యకేసులో పకడ్బందీగా సాగుతున్న దర్యాప్తు

### సిబిఐ ప్రశ్నలకు సమాధానాలిచ్చానన్న ఎంపి

### నాలుగున్నర గంటలు ప్రశ్నించిన అధికారులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ శనివారం నాడు మొదలయ్యింది. ఇప్పటి వరకు ఎపి కేంద్రంగా సాగిన ఈ కేసు విచారణ సుప్రీం కోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సిబిఐకి మారడం తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా మొదటి సారిగా కడప ఎంపి అవినాష్ రెడ్డి కోఠిలోని సిబిఐ కార్యాలయానికి శనివారం మధ్యాహ్నం వచ్చారు. మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు రావాలని సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డికి తాఖీదులు అందజేయగా ఆయన పావు గంట ముందుగానే సిబిఐ కార్యాలయానికి వచ్చారు. కాగా అవినాష్ రెడ్డిని సిబిఐ ఎస్‌పి రాంసింగ్ నేతృత్వంలోని బృందం నాలుగున్నర గంటల పాటు విచారించింది. రాత్రి ఏడున్నర గంటల వరకు సాగిన ఈ విచారణలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి అనేక ప్రశ్నలను సిబిఐ బృందం అవినాష్ రెడ్డిని సంధించింది. విచారణ సమయంలో న్యాయవాదితో అవినాష్‌రెడ్డి రాగా విచారణ గదిలోకి న్యాయవాదిని సిబిఐ అధికారులు అనుమతించలేదు. ఈ విషయంలో అవినాష్ రెడ్డి విజ్ఞప్తిని సిబిఐ అధికారులు తిరస్కరించారు.

ఇందుకు నిబంధనలు అంగీకరించవని చెప్పడంతో ఆయన ఒక్కరే విచారణ గదిలో వెళ్లారు. రాత్రి ఏడున్నర గంటల సమయంలో అవినాష్ రెడ్డి విచారణ తరువాత బయటకు వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వివేకా నందరెడ్డి హత్య కేసులో సిబిఐ అధికా ≫2

# మీరు పార్లమెంటు రద్దు చేస్తే మా అసెంబ్లీ అదేబాట



శనివారం నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### బిజెపికి మంత్రి కెటిఆర్ సవాల్

### 'విభజన' హామీల అమలులో విఫలమైన కేంద్రం

### కొత్తగా విద్యా సంస్థలను అనుమతించాలి

**నిజామాబాద్, జనవరి 28, ప్రభాతవార్త :** దమ్ముంటే పార్లమెంటును రద్దు చేసి ఎన్నికలకు రావాలని, తాము కూడా అసెంబ్లీని రద్దు చేసి ముందస్తుకు వస్తామని రాష్ట్రమంత్రి కెటిఆర్ బిజెపికి సవాల్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కేంద్రం ఇప్పటి వరకు తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. శనివారం నిజామాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, కనీసం తమకు హక్కుగా రావాల్సిన నిధులనుకూడా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కొత్తగా విద్యాసంస్థలకు అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పసుపు బోర్డును నిజామాబాద్‌కు ఇస్తామని హామీఇచ్చిఉన్న జ్యూట్ బోర్డును ఎత్తివేసిందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల ≫2



## మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

**న్యూఢిల్లీ, జనవరి 28:** రాష్ట్రపతి భవన్‌లోని మొఘల్ గార్డెన్స్ అందాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధికెక్కాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం మొఘల్ గార్డెన్స్ పేరు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రఖ్యాత ఉద్యానవనం పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చింది. 75 వసంతాల స్వతంత్ర భారతావనిని దృష్టిలో ఉంచుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యాచరణను చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం అందుకు అనుగుణంగానే మొఘల్ గార్డెన్స్ పేరును అమృత్ ఉద్యాన్‌గా మార్చినట్లు తెలుస్తోంది. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదం తెలిపారు. ≫2



అటవీ శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి రాస్తారోకో చేస్తున్న దృశ్యం

## అటవీ శాఖ దౌర్జన్యంపై భగ్గుమన్న ఆదివాసీలు

### సారలమ్మ గుడిని కూల్చడంపై ఆగ్రహావేశాలు

### ఆందోళనకు దిగిన గిరిజన సంఘాలు

### ఫారెస్టు ఆఫీసు ఎదుట బైఠాయించి రాస్తారోకో

### గుడిని తిరిగి కట్టించాలని, రేంజర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఆదివాసీలు పూజించే సారలమ్మ గుడిని ఫారెస్టు అధికారులు కూలగొట్టడంపై ఆదివాసీలు భగ్గున మండిపడ్డారు. అటవీ శాఖ అధికారులు పాల్పడుతున్న దౌర్జన్యాలు అంతు పంతు లేకుండా పోయిందని ఆరోపించారు. తాడ్వాయిలో ఉన్నటువంటి సారలమ్మ గుడిని ధ్వంసం చేయడం స్థానిక సౌకత్ అలీ తెర వెనుక ఉండి కింది స్థాయి సిబ్బందిని ఉసిగొలిపి మా దేవతలను కించపరచడం ఏమిటి అని ప్రశ్నించారు. ఆదివాసీలంతా భారీ ఎత్తున చేరుకుని రోడ్డుపై ఆందోళనకు దిగారు. తాడ్వాయిలోని ఫారెస్టు ఎదుట బైఠాయించి రాస్తారోకో చేశారు. జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగ సంఘాలు, గిరిజనసంఘాలు,విద్యార్థి సంఘాలు వివిధ పార్టీల నాయకులు వైల్డ్‌లెఫ్ రేంజర్‌ను ≫2

# కిసాన్ సాయం 8 వేలకు పెంపు!

### • ఎరువులు, ఆహార సబ్సిడీలపై దృష్టి • వ్యవసాయ రుణాలు రూ.20 లక్షల కోట్లు! • కేంద్ర 2023-24 వ్యవసాయ బడ్జెట్‌పై అన్నదాతల ఆశలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** కొత్త 2023-24 వార్షిక బడ్జెట్‌లో వ్యవసాయానికి కేంద్రం ఎంత వరకూ కేటాయింపులు జరుపుతుందనేదానిపై రైతాంగం ఆశతో ఎదురు చూస్తోంది. రానుంది సాధారణ ఎన్నికల సంవత్సరం కావడంతో దాని ప్రభావం కొత్త బడ్జెట్‌పై చూపనుంది. ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే ఈ బడ్జెట్‌లో రైతులకు అనుకూలమైన విధానాలు తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రధానంగా రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి, వ్యయసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు ఈ కొత్త బడ్జెట్‌లో తీసుకోనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. అయితే ఇదే సమయంలో ఎరువులు తదితర వాటికి ఇచ్చే సబ్సిడీలు పెంచే అకాశాలు ఉన్నా కొన్నింటికి మాత్రం కోత పడే వీలున్నట్లు కూడా తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆహారం, ఎరువులకు ఇచ్చే సబ్సిడీల్లో కోత పెడతారా, పెంచుతారా అనేది ప్రశ్నార్థకమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఎరువుల ధరలు తగ్గుతాయని, దీనికి తగినట్లుగా దేశీయంగా వాటి ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేస్తున్న నేపథ్యంలో వీటికి ఇచ్చే సబ్సిడీలను కొత్త బడ్జెట్‌లో తగ్గించనున్నట్లు సమాచారం. ప్రధానంగా రెండేళ్లుగా ఆహార, ఎరువుల సబ్సిడీ తగ్గుతూ వస్తోంది. 2021-22 సంవత్సరంలో సవరించిన బడ్జెట్‌లో ఆహార సబ్సిడీ 2,86,469 కోట్ల రూపాయలు ఉండగా, 2022-23లో అది 2,06,83 కోట్ల రూపాయలకు తగ్గింది. అలాగే ఎరువుల సబ్సిడీకి సంబంధించి 1,40,122 కోట్ల రూపాయల నుండి 1,05,222 కోట్ల రూపాయలకు తగ్గించింది. ఎరువుల సబ్సిడీని తగ్గించడానికి కారణం వ్యవసాయ రసాయన ఇన్‌పుట్‌లలో కమోడిటీ ద్రవ్యోల్బణం పెరగటం, కొతకు దారితీయటం, గత సంవత్సరం ఒకటి కంటే ఎక్కువసార్లు ఎరువుల సబ్సిడీ పెంచడమేనని వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలియచేశారు. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఆహార సబ్సిడీ 2,42,836 కోట్ల రూపాయల నుండి 2,86,469 కోట్ల రూపాయలకు పెరిగిందని, పెరిగిన ≫2


### ప్రపంచ స్టార్టప్ వ్యవస్థలో

## భారత్ కీలకం

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త:** భారతదేశ యువతలో అపారమైన శక్తి సామర్యాలున్నాయని అందుకే వినూత్నమైన, సృజనాత్మకమైన ఆలోచనలతో, ఉద్యోగాల కోసం వేచిచూడటం నుంచి, ఉద్యోగాలు సృష్టించే స్థితికి మన దేశ యువత ముందుకెళ్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లో ఒకటిగా ఉన్న భారతదేశం నుంచి రానున్న రోజుల్లో ఈదిశగా మరింత పురోగతి సాధించేలా కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మక కార్యాచరణ రూపొందించిందన్నారు. శనివారం నగరంలో ఒక హోటల్‌లో జి - 20 స్టార్టప్ ఎంగేజ్‌మెంట్ గ్రూపు సమావేశాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరుఅయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టార్టప్ సదస్సుకు భారతదేశం సరైన వేదికఅన్నారు., భారత దేశంలో 85వేల రిజిస్టర్ స్టార్టప్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఏకోసిస్టం భారత్ సొంతం అన్నారు. దేశంలో 350 బిలియన్ డాలర్ల విలువ చేసే వందకుపైగా స్టార్టప్స్ ఉన్నాయని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద యూనికార్న్ వ్యవస్థగా భారతదేశం నిలిచిందన్నారు. గత కొంత కాలంగా ఈ రంగంలో సాధిస్తున్న విజయాలకు ఒక ఉదాహరణ అన్నారు. భారతదేశానికి యువ జనాభయే బలమైన ఆస్తి అన్నారు. దేశ యువత తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగపరుస్తూ, దేశ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చేందుకు వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తుందన్నారు. సరికొత్త సాంకేతికతతో, సృజనాత్మకమైన ఐడియాలతో పాటు చిత్తశుద్ధితో మన యువత చేస్తున్న కృషి కారణంగానే ఈ రోజు భారతదేశం స్టార్టప్‌ల రంగంలో ప్రపంచంలో తన కంటూ సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు.

భారతయువతను ప్రోత్సహించేందుకు స్టార్టప్‌లరంగానికి మరింత చేయూతనందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఫర్ స్టార్టప్స్, స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీం వంటి పథకాలను తీసుకుని వచ్చిందన్నారు. భారతదేశంలో విదేశీ పెట్టుబడులు పెరగడం కూడా స్టార్టప్‌లకు ప్రోత్సాహకరంగా ఉందన్నారు. భారతదేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వంలో కారణంగా మరిన్ని ఎఫ్‌డిఐలు వస్తున్నా ≫2



శనివారం రాజస్థాన్‌లోని భిల్వారాలో దేవనారాయణజీ అవతరణ్ మహోత్సవ్‌లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపిన ప్రధాని మోదీ

# తారకరత్న పరిస్థితి అత్యంత విషమం

## నారాయణ హృదయాలయలో అత్యవసర చికిత్స

## బెంగళూరు చేరిన చంద్రబాబు, బాలకృష్ణ



**కుప్పం, జనవరి 28 ప్రభాతవార్త :** సినీ నటుడు తారకరత్న పరిస్థితి విషమకరంగా ఉన్నట్లు బెంగళూరు నారాయణ హృదయాలయ వైద్య బృందం శనివారం హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. కాగా శనివారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరితో సహా హుటాహుటిన బెంగళూరుకు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా తారకరత్న గుండెపోటుకు గురైన విషయం విదితమే. ఎడమవైపు రక్తనాళాలు 90శాతం క్లాట్ కావడంతో శుక్రవారం రాత్రి నారాయణ హృదయా లయ వైద్య బృందం కుప్పం పిఇఎస్‌కు హుటాహుటిన వచ్చి పరిశీలించారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ, తారకరత్న భార్య అలేఖ్యారెడ్డి, కుటుంబీకులు సూచనలతో తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలకు రాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఆంబులెన్స్‌లో తరలించారు. తారకరత్న కుటుంబం ఆంబులెన్స్‌లోనే బెంగళూరు చేరుకోగా బాలకృష్ణ శనివారం ఉదయం ప్రత్యేక చాపర్‌లో బెంగళూరు చేరుకున్నారు. కాగా ప్రస్తుతానికి అయితే తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు నారాయణ హృదయాలయ వైద్యులు నిర్ధారించారు. తీవ్రమైన గుండెపోటు రావడంతో ఇలా జరిగిందన్నారు. మరికొన్ని రోజులు అత్యవసర వైద్య సేవలను గుండెవైద్య నిపుణులచే అందించడం జరుగుతుందన్నారు. కాగా తారక రత్న ఆరోగ్యంపై తెలుగుదేశం పార్టీ అధినేత బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి తారకరత్నను ఐసియులోనే ఉంచి చికిత్స అందిస్తున్నారన్నారు. కోలుకునేందుకు కొంత సమయం పడుతుందని వైద్యులు పేర్కొన్నట్లు తెలిపారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నా.. కోలుకుంటారు అని చంద్రబాబు పేర్కొన్నారు. తారకరత్న కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాగా నందమూరి కుటుంబీకులు మోహన్‌కృష్ణ, పురంధేశ్వరి, సుహాసినిలు నారాయణ హృదయాలవైద్యులతో చర్చించారు. కాగా ఎక్మో ద్వారా తారకరత్నకు కృత్రిమ శ్వాస అందిస్తున్నారని సోమవారం మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని సమాచారం. శనివారం రాత్రి నటుడు జూనియర్ ఎన్టీఆర్ సైతం బెంగళూరుకు రానున్నట్లు తెలిసింది.

# మా అసెంబ్లీ అదేబాట

రూపంలో వెళుతున్న నిధుల కంటే కేంద్రం తిరిగి రాష్ట్రానికి ఇచ్చేది తక్కువ అని, ఈ విషయం తప్పు అని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వచ్చే నెలలో కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనైనా తెలంగాణకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. బడ్జెట్‌లో పెద్దల కోసం కాకుండా పేదల సంక్షేమం కోసం నిధులు ఇవ్వాలని సూచించారు. ఎకరానికి 5 వేల రూపాయలు, ప్రతి పంటకు 5 వేల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నెల రోజుల్లో ఐటీ హబ్, న్యాక్ భవనాన్ని ప్రారం భిస్తున్నామని, జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం 936 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ఆయన అన్నారు. పన్నుల రూపంలో రాష్ట్రం రూపాయి ఇస్తే కేంద్రం నుంచి తిరిగి 46 రూపాయలు వస్తున్నాయని ఆయన వివరించారు. రైతుల కోసం నిరంతరం శ్రమించేది కెసిఆర్ ప్రభుత్వమని అన్నారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును మంజూరు చేయాలని, కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులలో ఒక దానికి జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టాల్లో ఉన్న సంస్థలను జాతీయం చేస్తూ లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. దేశం మొత్తానికి ఉచిత విద్యుత్ ఇస్తే ఏటా లక్షల 45 వేల కోట్లు ఖర్చు అవుతుందని ఆయన తెలిపారు. దీనికి మోడీ ససేమిరా అంటూనే బడాబాబులకు 12 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని ఆయన అన్నారు. నిజామాబాద్ ఎంపిగా గెలిచిన అర్వింద్ ఈ నాలుగేళ్లలో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోయారని ఆరోపించారు. ఎంపి అర్వింద్ పెద్దాయన కుమారుడని గౌరవిస్తున్నామని, నిధులు తీసుకురాకుండా, హామీలను అమలు చేయ కుండా ఇష్టారాజ్యంగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. దమ్ముంటే మా కంటే ఎక్కువ నిధులు తీసుకువచ్చి పనిచేసి చూపించాలని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి కెటిఆర్‌తో పాటు మరో మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎంపి సురేష్‌రెడ్డి, ఎమ్మెల్యే గణేష్ గుప్తా, జీవన్‌రెడ్డి, షకీల్, బాజిరెడ్డి, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# భారత్ కీలకం

యన్నారు. దీని కారణంగా వచ్చే 25 సంవత్సరాలలో భారతదేశంలో స్టార్టప్‌లు మరింతగా వృద్ధి చెంది, భారతదేశ జిడిపి కీలకం అవుతాయని అన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదంతో అందరికి అభివృద్ధి ఫలాలు అందించేందుకు డిజిటల్ మౌలికవసతుల కల్పనకు, డీ కార్బనైజేషన్ తదితర ప్రక్రియలపై ప్రత్యేక విధానతో భారత స్టాప్టర్‌లు పనిచేస్తున్నాయన్నారు. గడిచిన ఏడు సంవత్సరాలలో భారతదేశ గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 41 స్థానాలను మెరుగుపరుచుకుందన్నారు. జీ -20 సదస్సు కోసం ఎంచుకున్న థీమ్ కూడా బాగుందని, ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యతుగా నిర్ణయించడం బాగుందన్నారు. జి 20 దేశాల సదస్సు కోసం వస్తున్న వివిధ దేశాల ప్రతినిధులు, సమావేశ కేంద్రాల సమీపం లోని పర్యాటక కేంద్రాలను సందర్శించాలని కిషన్‌రెడ్డి సూచించారు. స్టార్టప్ కంపెనీల అభివృద్దే అజెండా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో జీ 20 దేశాల ప్రతినిధులు, తొమ్మిది దేశాల ప్రత్యేక ఆహ్వానితులు, వివిధ అంతర్జాతీయ స్టార్టప్ సంస్థలు పాల్గొన్నాయి.

# డిఎస్పీల బదలీ

సిసిఎస్ ఎసిపిగా దామోదర్‌రెడ్డి మీర్‌చౌక్‌కు, ఇంటెలిజెన్స్ డిఎస్‌పీ మహమూద్ గౌస్ సంతోష్‌నగర్ ఏసీపీగా బదిలీ అయ్యారు. రుద్ర భాస్కర్ ఏసీపీగా పదోన్నతి పొంది చార్మినార్‌కు బదిలీ అయ్యారు. సిఐడి డిఎస్‌పి శ్యామ్ సుందర్ మలక్‌పేట్ ఏసీపీగా, సిసిఎస్ ఏసీపీ ఎస్.మోహన్‌కుమార్ పంజాగుట్టకు బదిలీ అయ్యారు. పంజాగుట్ట ఏసీపీ పివి గణేశ్ బదిలీ అయ్యారు. కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీగా ధనలక్ష్మీ నియమితులయ్యారు. ఇంకా పలువురు డిఎస్పీలకు,ఎస్పీలకు స్థానచలనం చేసి వారికి ఎక్కడా పోస్టింగ్‌లు ఇవ్వలేదు. ఇటీవలే రాష్ట్రంలో 91 మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే.



కూల్చిన ఆలయాన్ని పరిశీలిస్తున్న ఆదివాసీ నాయకులు

# భగ్గుమన్న ఆదివాసీలు

సస్పెండ్ చేయాలని కిందిస్థాయి సిబ్బందితో సారలమ్మ గుడిని కూలగొట్టారని అన్నారు. బీట్ అధికారిపై చర్య తీసుకోవాలని కోరారు. ఆదివాసీలు చేపట్టిన రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి. పసరా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతు న్నట్లు ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్ర మంలో తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్, సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర, ఉద్యో గులసంఘం రాష్ట్ర నాయకులు మంకిడి బుచ్చయ్య, మేడారం పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లచ్చు పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, మేడారం జాతర చైర్మన్ కొర్నిబెల్లి శివయ్య, కొర్నిబెల్లి గణేష్, జీసిసి డైరెక్టర్ పులుసం పురుషోత్తం, బిర్సా ముండా స్టేట్ డైరెక్టర్ పాక నర్సింగారావు, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు మల్లెల రామారావు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బొల్లు దేవేందర్, పాకా సాంబయ్య, యూత్ కమిటీ సభ్యులు మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సారలమ్మ గుడిని కట్టించకపోతే ప్రతి దాడులు**

కూలగొట్టిన సారలమ్మ గుడిని తిరిగి కట్టించకపోతే ప్రతిదాడులు చేయాల్సి వస్తాయని గిరిజన సంఘ నాయకులు హెచ్చరించారు. రాస్తారోకో విరమించిన అనంతరం గిరిజన సంఘాల నాయకులు, గ్రామ స్తులు పోలీసు అధికారులతో కలిసి గుడి వద్దకు చేరుకుని పరిశీలించారు. సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావులకు విషయాన్ని వివరించారు. 80 సంవత్సరాల క్రితమే ఈ ఆలయం అడవిలో కట్టించారని పోలీసు అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, గుడిని కూలగొట్టి బూట్లతో గుడి అడుగు భాగాన గల సిమెంట్ ఇటుకలపై తిరగడం కనిపిస్తుందని, ఇంత దారుణంగా చేస్తారని అనుకోలేదన్నారు. అంతా బాగుండాలనే కోరుకునే సారలమ్మ దేవత గుడిని ధ్వంసం చేసిన వాళ్లకు వదిలి పెట్టేది లేదన్నారు.

**శాంతింపజేసిన పోలీసు అధికారులు**

మండిపడుతూ రాస్తారోకో చేస్తున్న ఆదివాసీలను శాంతించమని, సమస్యను పరిష్కరించుటకు తాము కూడా సహకరిస్తామని, పసరా సిఐ శంకర్, తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు అన్నారు. అటవీ శాఖ వాళ్లది తప్పిదమే .. వాళ్లను ఒప్పుకునే మాట్లాడుకుందామన్నారు. దీంతో రాస్తారోకో చేస్తున్న ఆదివాసీ సంఘాలు, గ్రామస్తులు ధర్నాను విరమించారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# 8 వేలకు పెంపు!

ఆహార, ఎరువుల సబ్సిడీ భారం కావడంతో 2023–24 బడ్జెట్‌లో సబ్సిడీలను తగ్గించనున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుత 2022–23 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనాల ప్రకారం ఎరువుల సబ్సిడీ 2.3 లక్షల కోట్ల రూపాయల నుండి 2.5 లక్షల కోట్ల రూపాయలకు పెరగ నుంది. ఇందులో భాగంగా ఎరువుల సబ్సిడీపై ఖర్చు దాదాపు 1.4 లక్షల కోట్ల రూపాయలకు తగ్గే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

సాధారణ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎరువులు, వ్యవసాయ రసాయనాలపై కేంద్రం అధిక ఇన్‌పుట్ సబ్సిడీని అందించే అవకాశాలు కూడా లేకపోలేదని అంటున్నాయి. అదే విధంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రస్తుతం రైతులకు అందిస్తున్న వ్యవసాయ పెట్టుబడి సాయం 6 వేల రూపాయలను 8 వేల రూపాయలకు పెంచవచ్చనే చర్చలు జరుగుతు న్నాయి. ఈ సాయాన్ని రెట్టింపు చేయాలనే సూచనలు ఉన్నప్పటికీ ఆదాయ, వ్యయాలను అరికట్టడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను అరికట్టడం అనేది సవాళ్లతో కూడుకుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పిఎం కిసాన్ సాయాన్ని మరో రెండు వేల రూపాయలకు పెంచే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

ఒక్కో రైతుకు 2 వేల రూపాయలు పెంచడం వల్ల కేంద్రానికి ఏటా దాదాపు 22 వేల కోట్ల రూపాయల మేర అదనపు వ్యయం అవుతుందని లెక్కకడుతున్నారు. అదేవిధంగా వ్యవసాయం చేస్తున్న రైతాంగానికి అధిక రుణం అందించేందుకు కేంద్రం ప్రాధాన్యతనిస్తోంది. ఇందులో భాగంగా 2022–23 వార్షిక అంచనా బడ్జెట్‌లో 18 లక్షల కోట్ల రూపాయలను కేటాయించింది. కొత్త బడ్జెట్‌లో కూడా దీన్ని 20 లక్షల కోట్ల రూపాయలకు చేయచ్చనే అంచనాలు ఉన్నాయి.

## 'వాల్తేరు వీరయ్య' విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట

హనుమకొండ, జనవరి 28: చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య' విజయోత్సవ వేడుకలో తొక్కిసలాట జరిగి పలువురు గాయపడ్డారు. సంక్రాంతికి విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో శనివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో విజయోత్సవ వేడుక నిర్వహించారు. చిరంజీవి అభిమానులు ఒక్క సారిగా గేటువద్ద ఒకరినొకరు తోసుకుంటూ రావడంతో తొక్కిస లాట జరిగింది. ఈసందర్భంగా పోలీసులకూ, చిరంజీవి అభిమానులకూ మధ్య కూడా తోపులాట జరిగిందని సమాచారం.

# సుదీర్ఘ విచారణ

రులు తనకు 160 సిఆర్‌పిసి నోటీసు ఇవ్వడంతో విచారణకు వచ్చానని, ఈ క్రమంలో అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారని, ఇందులో తనకు తెలిసిన అంశాలపై సమాధానాలు చెప్పానని తెలిపారు. వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణ పారదర్శకంగా జరగాలని తాను కోరానని, అవసరం అయితే మరోసారి విచారణకు హాజరు కావాల్సి వుంటుందని సిబిఐ అధికారులు వెల్లడించారని, దానికి తాను సిద్ధంగా వున్నట్లు చెప్పానని ఆయన తెలిపారు. సిబిఐ అధికారుల సందేహాలను తాను నివృత్తి చేశానని ఆయన తెలిపారు. ఈ కేసులో తన విచారణకు సంబంధించి ప్రజలకు అన్ని వివరాలు తెలియజేయాలనే కారణంగా ఆడియో, వీడియో అనుమతిని కోరారని, అందుకు సిబిఐ అధికారులు అనుమతించలేదని ఆయన తెలిపారు. కాగా వివేకాంద రెడ్డి హత్య కేసును కొందరు కావాలనే తప్పుదోవ పట్టిస్తున్నారని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారని అవినాష్ రెడ్డి తెలిపారు. విచారణకు సంబంధించిన అంశాలను తాను బహిర్గతం చేయలేనని ఆయన వెల్లడించారు. అంతకు ముందు అవినాష్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని లోటస్ ఫాండ్‌లో వున్న వై.ఎస్ సతీమణి విజయమ్మను కలిశారు. విజయమ్మతో భేటీ అయిన తరువాతే అవినాష్ రెడ్డి సిబిఐ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు. ఈకేసులో ఇప్పటికే 248 మంది వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు సేకరించడం విదితమే. ఈ వాంగ్మూలం ఆధారంగా సిబిఐ అధికారులు తాజాగా అవినాష్ రెడ్డిని విచారించారని తెలిసింది. 2019 మార్చి నెలలో జరిగిన వివేకానంద రెడ్డి హత్య అప్పట్లో సంచలనం రేపింది. మొదట ఈ కేసును ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ చేబట్టింది. ఈ కే సులో అవినాష్ రెడ్డిపై ఆరోపణలు వచ్చినా ఆయనను ఇప్పటి వరకు విచారణకు పిలువలేదు. తొలిసారిగా సిబిఐ ఆయన్ను విచారించింది. మరోవైపు అవినాష్‌రెడ్డి విచారణ సందర్భంగా వైఎస్సార్సీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిబిఐ కార్యాలయానికి రావడంతో అక్కడ్డ ఎలాంటి ఉద్రిక్తలు తలెత్తకుండా వుండేందుకు పోలీసులను మోహరించారు. స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలను కూడా మోహరించారు. విచారణ తరువాత అవినాష్ రెడ్డి వెళ్లిపోగా ఆయనతో పాటు కార్యకర్తలు తరలివెళ్లారు.

**మరో ఐదుగురిరి సిబిఐ తాఖీదులు, ఫిబ్రవరి 10న విచారణకు రావాలని ఆదేశం**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో ఐదుగురికి సిబిఐ అధికారులు తాజాగా తాఖీదులు జారీ చేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితులుగా వున్న ఉమాశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి, శివశంకర్ రెడ్డిలకు సిబిఐ తాఖీదులు జారీ చేసింది. వీరిని ఫిబ్రవరి 10వ తేదీన కోఠిలోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని ఆదేశించారు.

# మొఘల్ గార్డెన్స్ .. ఇక 'అమృత్ ఉద్యాన్'

ఇకపై సరికొత్త నామధేయంతో కొనసాగనున్న ఈ ఉద్యానవనాన్ని ద్రౌపది ముర్ము రేపు ప్రారంభించనున్నారు. కాగా ప్రజల సందర్శన నిమిత్తం ఈ అమృత్ ఉద్యాన్‌ను జనవరి 31 నుంచి మార్చి 26 వరకు తెరిచి ఉంచుతారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఈ ఉద్యానవనం పూర్తిగా వికసించిన రంగురంగుల పువ్వులతో ఆహ్లాదకరంగా ఉంటుంది. 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగానే ఈ గార్డెన్స్‌ను అమృత్ ఉద్యాన్‌గా నామకరణంచేస్తున్నట్లు రాష్ట్రపతి ప్రెస్ అకాడమీ డిప్యూటి కార్యదర్శి నవికా గుప్తా తెలిపారు. శీతాకాలంలో ప్రతి ఏటా ఈగార్డెన్స్‌ను సందర్శకులకోసం తెరిచి ఉంచుతారు.

ఈ గార్డెన్‌ను ఎడ్విన్ ల్యూత్యేన్స్ డిజైన్‌చేసారు. 15 ఏకరాల్లో ఈ గార్డెన్‌ను విస్తరించారు. ముఘల్, ఇంగ్లీష్ పద్ధతుల్లో వీటిని పెంచుతున్నారు. ప్రధాన గార్డెన్ రెండు ఛానళ్లుగా ఉంటుంది. నలుగుమూలల గార్డెన్ వచ్చేవిధంగా ముఘల్ ల్యాండ్‌స్కేప్‌తో రూపొందింది. మొత్తం ఆరు లోటస్‌ఆకారంలోని ఫౌంటేన్లు నిరంతరం పనిచేస్తుంటాయి. ఈ ఉద్యానవనంలో 2500 రకాల దహిలియాస్, 120 రకాల గులాబీలు ఉంటాయి. ఆర్కిటెక్ట్ కెటి రవీంద్రన్ మాట్లాడుతూ ఈ ఉద్యానవం పేరు మార్చడం సహేతుకం కానేకాదని గార్డెన్‌ను పర్షియన్ స్టైల్‌లోరూపొందించామని అందుకే ముఘల్ గార్డెన్స్ అని పేరుపెట్టారన్నారు. ఎడ్వర్డ్ ల్యూథియేన్స్ వైస్‌రాయ్ హౌస్‌ను డిజైన్‌చేసారని, ఇపుడు ఆభవనాన్ని మనం రాష్ట్రపతిభవన్ అని పిలుస్తున్నా మన్నారు. ఈ భవనం మొత్తం ముఘల్ శైలి ఉట్టిపడుతుందని, ఆయన చెప్పారు.ఎపిజె కలాం, రామ్‌నాథ్‌కోవింద్‌కాలంలో మరిన్ని గార్డెన్స్‌ను అభివృద్ధిచేసారు. వీటిలో రెండు ఔషధ వనమూలికల గార్డెన్స్ ఉన్నాయి. బోన్సాయి గార్డెన్‌కూడాఉంది. రాష్ట్రపతి కలాం మణిపురితరహా మేఘోకుటీరాన్ని నిర్మించారు.

## వారం - వర్జ్యం

**29-1-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
అష్టమి మ.01-49; భరణి రా.12-34
వర్జ్యం ఉ.09-57 ల 11-34
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మిథునం:** ప్రముఖులను సందర్శిస్తారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** మీ శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఆకస్మిక గృహ ప్రాప్తి.

**సింహం:** చోర భయం పొంచి వుంది, విలువైన పత్రాల పట్ల అప్రమత్తత అవసరం.

**కన్య:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** అకారణంగా ఆందోళన చెందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**మకరం:** ఉద్యోగులకు స్థాన చలనం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. ప్రముఖులతో పరిచయం.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:28/01/23

| DAY - SINGAM SERIES Dr No:171 | DAY - KUIL SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 867192 | 1st Prize Rs.100000/- 193584 |
| 2nd Prize Rs.7000/- 73102 | 2nd Prize Rs.7000/- 55271 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20882 31774 39943 43725 46835 | 01009 03707 12765 35950 56269 |
| 49165 49225 76054 87356 88291 | 74331 85733 87383 87559 97908 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0076 1153 1322 3042 3855 4809 7201 | 0113 0235 0950 2128 2473 3791 4364 |
| 7535 7743 8828 | 5808 6233 6311 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0323 1876 2995 4016 4110 4248 5457 | 0297 2525 2974 3455 3700 4688 5489 |
| 5588 8522 9020 | 6364 7880 9564 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0404 1994 3426 4824 6320 7204 8793 | 0035 1865 3520 4818 6804 8123 9319 |
| 0602 2004 3447 4883 6340 7359 9075 | 0337 1890 3560 4902 6921 8283 9389 |
| 0661 2077 3460 4943 6343 7424 9103 | 0643 2016 3568 5019 7033 8308 9417 |
| 0793 2259 3582 5047 6429 7437 9473 | 0762 2033 3626 5131 7068 8391 9481 |
| 1072 2328 3698 5078 6432 7460 9521 | 0782 2039 3630 5231 7132 8434 9494 |
| 1086 2443 3720 5123 6538 7513 9605 | 0860 2228 3688 5677 7151 8605 9516 |
| 1093 2597 3741 5346 6547 7704 9674 | 1071 2283 3890 5683 7164 8783 9582 |
| 1227 2755 3767 5637 6684 7776 9879 | 1130 2328 3980 6046 7327 8817 9624 |
| 1432 2797 4115 5730 6690 7794 9880 | 1147 2358 4058 6176 7372 8826 9647 |
| 1516 2869 4154 5742 6703 7905 9896 | 1354 2785 4061 6222 7431 8855 9971 |
| 1588 2896 4287 5871 6849 7979 | 1540 2834 4130 6227 7498 9042 |
| 1608 3094 4398 5975 6889 8034 | 1568 2850 4288 6338 7503 9076 |
| 1867 3312 4546 5990 6895 8348 | 1647 3079 4438 6434 7529 9096 |
| 1981 3325 4675 6108 6956 8634 | 1671 3297 4571 6482 7971 9199 |
| 1988 3358 4782 6303 7134 8789 | 1791 3491 4734 6570 8075 9235 |

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:28/01/23

| DAY - ROSA SERIES Dr No:171 | DAY - DEAR SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.100000/- 663473 | 1st Prize Rs.100000/- 174566 |
| 2nd Prize Rs.7000/- 17770 | 2nd Prize Rs.7000/- 27734 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14811 26950 44401 47276 64751 | 08922 18100 21757 22729 23045 |
| 68020 68352 77599 95698 98047 | 24134 25534 37324 42783 43655 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1419 1872 2552 3908 5755 6623 6794 | 0909 1322 1784 2169 2487 3413 4066 |
| 6906 6995 9045 | 4093 5007 8339 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0124 0138 3617 4408 4938 5766 6229 | 0753 1031 2357 2911 3180 4919 5854 |
| 8032 9112 9471 | 6173 8329 8799 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0170 1469 2938 4221 6084 7279 8584 | 0040 1989 2878 3926 5744 7413 9282 |
| 0179 1785 3042 4243 6227 7521 8595 | 0062 1996 3004 3999 5794 7503 9385 |
| 0343 1878 3136 4276 6259 7636 8636 | 0275 2011 3270 4018 6081 7530 9500 |
| 0374 1968 3150 4613 6496 7644 8732 | 0399 2021 3399 4164 6233 7722 9619 |
| 0458 2061 3195 4810 6592 7651 8976 | 0654 2111 3425 4167 6282 7819 9682 |
| 0498 2090 3292 4893 6761 7768 9199 | 0793 2124 3438 4186 6324 7833 9843 |
| 0533 2194 3294 4896 6775 7788 9507 | 0912 2281 3649 4269 6496 7963 9857 |
| 0588 2269 3598 5017 6797 7911 9673 | 0988 2323 3661 4310 6567 8090 9863 |
| 0620 2459 3710 5080 6853 7990 9811 | 1007 2430 3666 4537 6613 8258 9892 |
| 0662 2503 3747 5090 6890 8149 9903 | 1315 2489 3700 4855 6811 8562 9951 |
| 0783 2607 3889 5207 6936 8269 | 1321 2522 3702 5140 7012 8580 |
| 1043 2672 3970 5328 6966 8273 | 1498 2577 3755 5223 7017 8803 |
| 1112 2736 3977 5500 7031 8370 | 1699 2818 3770 5297 7044 8854 |
| 1156 2844 3986 5892 7234 8490 | 1734 2828 3783 5337 7069 8930 |
| 1316 2896 4129 5997 7241 8542 | 1824 2829 3870 5543 7404 9180 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:28/01/23

| DAY - THANGAM SERIES Dr No:171 | DAY - VAIRAM SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.100000/- 738857 | 1st Prize Rs.50000/- 923849 |
| 2nd Prize Rs.7000/- 50757 | 2nd Prize Rs.7000/- 28494 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 32118 44914 50928 51011 59826 | 06138 14024 29794 35674 73724 |
| 64883 75394 75739 86322 99207 | 75176 75503 85814 90015 93519 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0882 1646 1808 2259 2272 4669 6380 | 0125 1424 2864 3545 4187 4230 4680 |
| 8639 9576 9928 | 5830 7572 9720 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2688 3045 4831 5518 6525 6762 7613 | 2465 2548 3830 4490 5402 5616 8541 |
| 9069 9379 9851 | 9044 9918 9933 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1375 2893 4392 6040 7999 9097 | 0060 1930 3957 5787 6988 7875 8783 |
| 0118 1381 3162 4718 6187 8093 9345 | 0144 1943 3976 5809 7099 8010 8800 |
| 0125 1383 3163 4762 6674 8120 9394 | 0151 2075 4196 6280 7149 8025 8852 |
| 0298 1616 3173 4948 6792 8165 9451 | 0419 2317 4485 6359 7164 8042 8939 |
| 0337 1661 3261 5057 6884 8252 9505 | 0485 2368 4785 6406 7183 8184 9329 |
| 0372 1710 3271 5058 6955 8398 9517 | 0522 2446 4823 6537 7287 8189 9401 |
| 0397 1908 3414 5068 7136 8431 9661 | 0932 2492 4844 6630 7551 8219 9625 |
| 0598 1924 3553 5129 7537 8433 9677 | 1199 2624 4911 6650 7555 8299 9650 |
| 0670 1988 3576 5163 7626 8520 9681 | 1314 2669 4920 6660 7667 8326 9782 |
| 0911 2104 3774 5268 7686 8574 9716 | 1429 3087 4951 6755 7749 8422 9906 |
| 1012 2222 3853 5393 7740 8745 | 1470 3259 5013 6771 7767 8467 |
| 1070 2418 4037 5398 7783 8828 | 1476 3319 5030 6796 7771 8501 |
| 1115 2532 4073 5555 7860 8963 | 1566 3618 5069 6845 7777 8527 |
| 1174 2773 4258 5616 7875 9074 | 1609 3712 5157 6926 7847 8549 |
| 1213 2850 4355 6035 7900 9079 | 1779 3897 5570 6985 7851 8627 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:28/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:171 | DAY - MANI SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 627186 | 1st Prize Rs.50000/- 538709 |
| 2nd Prize Rs.7000/- 87290 | 2nd Prize Rs.7000/- 20323 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03019 25816 27643 39210 40559 | 17295 19232 32863 60523 65469 |
| 47630 77558 85910 93131 97246 | 71281 82766 90304 91012 96488 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1442 1912 2473 3295 4695 4880 7732 | 0781 0985 0999 1698 2516 2644 3475 |
| 7920 9381 9578 | 3775 6367 9834 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0103 0249 0869 2232 3233 4676 5006 | 0794 1077 1487 1910 2279 3998 4792 |
| 7921 8317 9733 | 5128 6346 7895 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 1049 3091 4785 6077 7537 9046 | 0027 0957 3073 4812 6204 7824 9048 |
| 0105 1132 3160 4810 6263 7628 9108 | 0037 1090 3245 4813 6630 7826 9212 |
| 0123 1726 3196 5015 6308 7942 9275 | 0064 1157 3296 4907 7012 7911 9229 |
| 0152 1771 3236 5037 6316 7983 9379 | 0080 1234 3725 4964 7014 7996 9270 |
| 0192 1795 3438 5241 6337 8022 9422 | 0146 1284 3776 4978 7056 8031 9400 |
| 0286 1858 3508 5366 6413 8123 9440 | 0186 1310 3867 5097 7207 8046 9660 |
| 0310 1981 3555 5601 6417 8167 9752 | 0272 1374 3917 5222 7220 8083 9672 |
| 0455 2389 3653 5626 6617 8190 9805 | 0330 1441 3923 5364 7246 8244 9673 |
| 0538 2391 3985 5723 6629 8272 9854 | 0437 1552 4251 5545 7403 8285 9694 |
| 0574 2429 4071 5759 6690 8388 9989 | 0752 1553 4257 5662 7492 8481 9802 |
| 0651 2545 4090 5808 6733 8567 | 0798 1633 4356 5707 7585 8729 |
| 0680 2630 4138 5924 6761 8579 | 0799 1704 4380 5767 7649 8848 |
| 0848 2641 4172 5975 6841 8580 | 0830 2003 4443 6028 7706 8913 |
| 0860 2677 4619 6007 7026 8832 | 0874 2222 4497 6035 7720 8957 |
| 1027 2913 4704 6012 7359 8940 | 0929 2381 4741 6175 7752 8958 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:28/01/23

| DAY - KUMARAN SERIES Dr No:171 | DAY - VISHNU SERIES Dr No:171 |
|---|---|
| 1st Prize Rs.50000/- 829328 | 1st Prize Rs.50000/- 178321 |
| 2nd Prize Rs.7000/- 46749 | 2nd Prize Rs.7000/- 63660 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25469 38991 39668 43194 60608 | 10991 13973 24788 46761 51636 |
| 63647 66015 66103 68662 73190 | 74953 78646 79314 98404 98461 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1555 1639 1692 2867 3862 3864 6312 | 1731 2005 2282 2871 3529 3975 5074 |
| 6846 9500 9572 | 6895 7081 8110 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1932 2217 2385 5553 5662 6046 6963 | 0087 2145 2254 4051 5896 6592 7392 |
| 8287 8668 9746 | 7628 8194 8472 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0041 1197 2525 4436 5713 7260 8970 | 0065 1285 3020 4127 4937 6735 9150 |
| 0265 1331 2881 4472 5726 7345 8999 | 0110 1445 3058 4135 4956 6760 9316 |
| 0281 1393 3043 4530 5751 7370 9138 | 0141 1472 3060 4180 5031 6908 9498 |
| 0283 1412 3225 4562 5926 7542 9207 | 0244 1529 3167 4281 5253 7174 9530 |
| 0305 1455 3229 4639 6044 7641 9349 | 0246 1587 3204 4287 5391 7296 9630 |
| 0395 1576 3287 4752 6109 7665 9350 | 0342 2071 3334 4297 5400 7400 9714 |
| 0517 1672 3376 4876 6135 7691 9467 | 0492 2235 3366 4317 5652 7771 9724 |
| 0659 1678 3459 5029 6156 7844 9578 | 0518 2420 3377 4414 5845 8348 9759 |
| 0867 1931 3473 5108 6428 8062 9692 | 0621 2423 3790 4517 6094 8597 9902 |
| 0944 2139 3519 5315 6473 8098 9897 | 0701 2442 3879 4628 6348 8608 9919 |
| 0947 2176 3602 5407 6624 8155 | 0950 2481 3904 4743 6376 8824 |
| 0993 2305 3906 5464 6873 8335 | 1039 2517 4014 4745 6408 8890 |
| 1046 2311 3916 5531 7001 8489 | 1117 2578 4050 4810 6521 8989 |
| 1109 2443 4021 5558 7131 8745 | 1158 2674 4072 4891 6560 9011 |
| 1142 2448 4040 5678 7228 8861 | 1180 3010 4125 4932 6618 9140 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:28/01/23

| SWARNALAXMI SERIES Dr No:171 | DAY - LION SERIES Dr No:30 |
|---|---|
| 1st Prize Rs.50000/- 859408 | 1st Prize Rs.50000/- 469206 |
| 2nd Prize Rs.7000/- 94810 | 2nd Prize Rs.7000/- 71538 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15315 26406 37501 48639 59780 | 14157 25402 36491 47501 58510 |
| 61849 72871 82107 83595 94248 | 69720 71931 82429 82984 93657 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0290 1770 3019 6149 6250 7063 7717 | 0026 4692 4711 5137 5740 6344 6378 |
| 8451 9434 9889 | 6441 9590 9729 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1508 3925 4592 5293 5333 6056 7271 | 0430 3259 6229 6534 6652 7453 8330 |
| 8311 8931 9365 | 8420 8884 9491 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 1783 2700 4354 5927 7443 9064 | 0077 1445 2928 4998 6494 7667 9103 |
| 0272 1883 2813 4392 5966 7625 9084 | 0085 1499 3181 5058 6549 7745 9129 |
| 0302 2002 3120 4399 6001 7734 9168 | 0350 1526 3408 5131 6658 7875 9216 |
| 0310 2139 3124 4619 6066 7763 9247 | 0404 1645 3412 5223 6709 7895 9254 |
| 0404 2198 3140 4665 6097 7810 9506 | 0557 1808 3479 5375 6915 8105 9311 |
| 0428 2292 3461 4855 6154 7968 9544 | 0683 1824 3550 5382 6933 8115 9576 |
| 0548 2295 3473 4894 6231 8161 9659 | 0713 1863 3836 5718 7089 8153 9586 |
| 0873 2344 3624 4979 6237 8629 9711 | 0720 1915 3925 5815 7128 8165 9609 |
| 1012 2506 3765 5035 6283 8660 9853 | 1000 2037 4081 5906 7145 8380 9789 |
| 1137 2515 3803 5181 6377 8695 9991 | 1114 2249 4321 6076 7159 8425 9878 |
| 1147 2518 4038 5195 6438 8791 | 1246 2331 4356 6191 7231 8820 |
| 1261 2533 4107 5281 6633 8920 | 1308 2463 4690 6343 7294 8821 |
| 1306 2541 4137 5526 6653 8928 | 1327 2464 4798 6354 7400 8966 |
| 1315 2549 4307 5558 6692 8966 | 1364 2813 4848 6428 7513 9037 |
| 1349 2620 4328 5893 7122 8968 | 1422 2865 4855 6492 7523 9080 |

# ఈసారి ప్రజారంజక బడ్జెట్!

**వ్యవసాయ, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత**
**అంచనా రూ.2.73 నుండి 2.79 లక్షల కోట్లు!**
**వ్యవసాయ, అనుబంధాలకు రూ.30 వేల కోట్లు**
**మొత్తం సంక్షేమానికి రూ.36 వేల కోట్లు**
**'దళితబంధు'కు రూ.22 వేల కోట్లు**
**ఎస్టీ సంక్షేమానికి రూ.13 వేల కోట్లు**
**ఫైనల్‌కు చేరిన 2023-24 అంచనా బడ్జెట్ కసరత్తు**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వచ్చే వారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర 2023-24 వార్షిక అంచనా బడ్జెట్ కసరత్తు దాదాపు పూర్తయింది. రైతుల రుణ మాఫీ, దళిత బంధు వంటి పథకాలకు ఈ బడ్జెట్‌లో అగ్రస్థానం కల్పిస్తున్నారు. ఈ కొత్త బడ్జెట్ 2.73 లక్షల కోట్ల రూపాయల నుండి 2.79 లక్షల కోట్ల రూపాయల వరకూ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణకు ఎంత మేర కేంద్రం ఆర్థికంగా సహకారం అందిస్తుందనేది ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌లో వెల్లడి కానుంది. అందుకు అనుగుణంగా రాష్ట్ర కొత్త వార్షిక బడ్జెట్‌లో స్వల్పమార్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ప్రభుత్వ శాఖల నుండి మొత్తం 3 లక్షల కోట్ల రూపాయలకు పైగా ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ప్రధానంగా విద్య, వైద్యం, సంక్షేమం, వ్యవసాయ, నీటిపారుదల, రోడ్లు, భవనాలు, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖల నుండి భారీగా ప్రతిపాదనలు వచ్చాయి. అయితే కేంద్రం నుండి వచ్చే నిధులతో పాటు, రాష్ట్ర ఆదాయం, వ్యయం, బేరీజు వేసుకుని శాఖల వారీగా జరిపిన కసరత్తులో ఆ మొత్తాన్ని 2.79 లక్షల కోట్ల రూపాయల వరకూ కుందించినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ప్రస్తుత 2022-23 వార్షిక అంచనా బడ్జెట్ 1.89 లక్షల కోట్ల రూపాయల మేర ఆదాయం, వ్యయం కాగా, 29,728.44 కోట్ల రూపాయల మూలధన వ్యయంతో సహా మొత్తం 2.56 లక్షల కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. దీని కన్నా 2023-24 బడ్జెట్‌లో 17 వేల నుండి 23 వేల కోట్ల రూపాయల వరకూ అదనంగా ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోపక్క కొత్త బడ్జెట్‌లో వ్యవసాయ, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ముఖ్యంగా ఎన్నికల ఏడాది కావడంతో రుణ మాఫీని ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఈ నేపధ్యంలోనే వ్యవసాయానికి దాదాపు 26 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయిస్తున్నట్లు సంబంధిత అధికారవర్గాలు వెల్లడించాయి. రైతు బంధుకు 15 వేల కోట్ల రూపాయల మేర కేటాయింపులు ఉండనున్నాయి. ప్రస్తుత 2022-23 అంచనా బడ్జెట్‌లో వ్యవసాయానికి 22,139 కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటి వరకూ 18,780 కోట్ల రూపాయలను విడుదల చేసింది. మరోపక్క ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల సంక్షేమానికి సుమారు 36 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయిస్తున్నారు. ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు అమలు చేయనున్న నేపధ్యంలో ఈ సారి 19 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయింపులు జరిపే వీలున్నట్లు సమాచారం. ప్రస్తుత బడ్జెట్‌లో దళిత బంధుకు 17 వేల కోట్ల రూపాయలు కేటాయించగా, కొత్త బడ్జెట్‌లో దీనికి అదనంగా దాదాపు మరో 2 వేల కోట్ల రూపాయలకు పెంచుతున్నారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కోసం బడ్జెట్‌లో 3 వేల కోట్ల రూపాయల వరకూ కేటాయించనున్నారు.

## ఫిబ్రవరి 1న 'మన ఊరు- మన బడులు' ప్రారంభం

### ఏర్పాట్లు కోసం కలెక్టర్లకు విద్యా శాఖ మంత్రి సబిత ఆదేశం



**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనులు పూర్తయిన మన ఊరు- మన బడులను ఫిబ్రవరి 1న ప్రారంభించనున్నట్లు విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఇందుకు జిల్లా కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. కార్పొరేట్ స్కూల్స్‌కి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను రూపుదిద్దేందుకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన మన ఊరు- మన బడి మొదటి విడతలో పనులు పూర్తయిన పాఠశాలలను ఫిబ్రవరి 1న ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. 12 రకాల సదుపాయాలను ప్రభత్వ స్కూల్స్‌లో ఏర్పాటు చేయడానికి ఈ పథకానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1200పైగా పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే పనులన్నీ పూర్తి చేసుకున్న పాఠశాలలు ఎక్కువ సంఖ్యలో ఉంటే కొన్నింటి తదుపరి రోజుల్లో చేసుకోవచ్చని తెలిపారు. ఇందుకు సంబంధించి జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీ, ఎంపీలు, జిల్లా పరిషత్ చైర్మన్‌లతో సమన్వయం చేసుకొని ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని 26,055 స్కూల్స్‌ను మూడేళ్లల్లో మూడు దశల్లో రూపురేఖలు మార్చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. మొదటి విడతలో 9123 స్కూల్స్‌లో రూ. 3497.62 కోట్లతో ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఏ పనిలో కూడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా ప్రతి వస్తువును పది కాలాలపాటు ఉండేలా ప్రభుత్వం బ్రాండెడ్ వస్తువులను సమకూర్చుతుందన్నారు. పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతుందని మంత్రి పేర్కొన్నారు. ఫిబ్రవరి 1 తేదిన గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి సబిత ఆదేశించారు.

## నేడు బ్యాంకుల సమ్మె లేదు

### యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా ఈ నెల 30, 31వ తేదీల్లో నిర్వహించ తలపెట్టిన బ్యాంకుల సమ్మె నిలిచిపోయింది. తమ డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేయాలని యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ తీసుకున్న నిర్ణయాన్ని తాజాగా వెనక్కి తీసుకున్నట్లు శనివారం ప్రకటించాయి. సమ్మె తలపెట్టిన జనవరి సోమ, మంగళవారాల్లో ( జనవరి 30, 31 తేదీల్లో) ఎప్పటి లాగానే బ్యాంకులు పనిచేస్తాయని వెల్లడించింది. బ్యాంకు బ్రాంచ్‌లలో సర్వీసులు, ఏటీఎం లావాదేవీలు యధావిధగానే ఉంటాయని యూనియన్స్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రధానంగా వారానికి ఐదు రోజుల పని, పెన్షన్ అప్‌డేట్, నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) రద్దు, వేతన సవరణ, నియామకాల విషయమై తక్షణమే చర్చలు ప్రారంభించడం వంటి డిమాండ్ల కోసం అచల భారత బ్యాంకు యూనియన్లు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. అయితే ఈ డిమాండ్లపై డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌తో సమావేశం అయిన తర్వాత యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మె నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించాయి.

## నిత్యపెళ్లికొడుకుపై కేసు నమోదు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 29, ప్రభాతవార్త:** మ్యాట్రిమోని ద్వారా యువతులను పెళ్లి చేసుకొని మోసానికి పాలుపడుతున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు అయిన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హైటెక్‌సిటీ మాదాపూరలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న వంశీకృష్ణ(39) గతంలో రెండు పెళ్లిళ్లు చేసుకొని విడాకులు తీసుకున్నాడు. నెల్లూర్ జిల్లాకు చెందిన డా.మీనారెడ్డి(40) భర్త మరణించడంతో తన కుటుంబసభ్యుల అనుమతితో నగరంలో ఓ మ్యాట్రిమోనిలో తన వివరాలను నమోదు చేసుకుంది. దీంతో వీరిద్దరికి పరిచయం ఏర్పడింది. ఇద్దరు మాట్లాడుకోవడంతో వంశీకృష్ణ నెల్లూరుకు వెళ్లి మీనారెడ్డిని కలిశాడు. ఇద్దరు జనవరి 5న నగరానికి వచ్చిన మీనారెడ్డిని వంశీ తన ఇంట్లో పెళ్లి చేసుకున్నట్లు బాధితురాలు తెలిపింది. కొద్దిరోజుల క్రితం పనిమీద స్వంత గ్రామం వెళ్లి వచ్చిన మీనాతో వంశీకృష్ణ కాపురం చేయడానికి నిరాకరించడంతో తన భర్త తనను మోసం చేశాడని బాధితురాలు బోయిన్‌పల్లి పిఎస్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## 2 వేల మంది వైద్యులతో యశోద హాస్పిటల్స్ అంతర్జాతీయ పల్మనాలజీ సదస్సు

● ముఖ్యఅతిధిగా పాల్గొన్న వైద్య, ఆరోగ్య, శాఖ మంత్రి హరీశ్‌రావు




**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో 2వేల మంది వైద్యులతో అంతర్జా తీయ పల్మనాలజీ సదస్సును యశోద ఆసుపత్రి నిర్వహించింది. ఆదివారం ప్రారంభమైన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సదస్సులో యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ జీఎస్‌రావు, డైరక్టర్ డాక్టర్ పవన్ గోరుకంటి, యశోద పల్మనాలజీ వైద్యులు డాక్టర్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఆధునికతను సంతరించుకుంటూ తన పరిధిని విస్తరించుకుంటున్న ఊపిరితిత్తుల వైద్య విభాగం వైద్య విజ్ఞాన శాస్త్రంలో చోటుచేసుకుంటున్న సరికొత్త ఆవిష్కరణలపై దృష్టిసారించేందుకు వివిధ దేశాల వైద్య నిపుణుల మధ్య వైద్య విజ్ఞానాన్ని పంచుకోవడానికి వేదికగా నిలిచిందన్నారు. యశోద హాస్పిటల్స్ బ్రాంకస్-2023 దేశంలోనే వరుసగా మూడోసారి అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అత్యాధునిక ప్రపంచస్థాయి అంతర్జాతీయ పల్మనాలజీ సదస్సు మరియు లైవ్ వర్క్ షాప్ ఇదే మొట్టమొదటిదన్నారు. నానాటికి పుట్టుకొస్తున్న కొత్తకొత్త మహమ్మారులు ఊపిరితిత్తుల వ్యాధులు, సుదీర్ఘకాలంగా వేధించే ఉబ్బస వ్యాధి నుంచి ప్రస్తుత కరోనా వైరస్ వరకు అనేక ఊపిరితిత్తుల వ్యాదులకు ఉపశమనం కలిగించే బ్రాంకి యాల్ థర్మో ప్లాస్టీ మరియు ఇంటర్నేషనల్ బ్రాంకోస్కోపిక్ థర్మల్ వెపార్ అబ్లేషన్(బీవీటీఏ) లాంటి అత్యాధునిక వైద్య విధానాలను దక్షిణాదిలో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనత యశోద వైద్యులకు దక్కిందని యశోద ఆసుపత్రుల ఎండీ డాక్టర్ జిఎస్ రావు తెలిపారు.

## 31న మరో రూ.1,000 కోట్ల రుణం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మరో 1,000 కోట్ల రూపాయల మేర రుణం సేకరించనుంది. దీనికి సంబంధించి ఈ నెల 31వ తదీన రిజర్వ్ బ్యాంక్ బహిరంగ మార్కెట్‌లో బాండ్లను వేలం వేయనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ద్వారా రాష్ట్ర ఆర్థిక శాఖ బాండ్లను జారీ చేసింది. రెండు సార్లుగా 500 కోట్ల రూపాయల చొప్పున రుణాన్ని సమీకరించనుంది. 19 యేళ్ల కాలానికి, 21 ఏళ్ల కాలానికి ఈ సొమ్మును సేకరించనుంది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 31,500 కోట్ల రూపాయల మేర రుణాలను సమకూర్చుకోగా, తాజాగా జారీ చేసిన బాండ్లతో ఇది 32,500 కోట్ల రూపాయలకు చేరనుంది.

## ఇంటర్ ద్వితీయ విద్యార్థులకు 100 శాతం ప్రాక్టికల్స్: బోర్డు కార్యదర్శి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ చదువుతున్న ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులకు 100 శాతం సిలబస్‌కు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అయితే వీరికి నిర్వహించే మొదటి సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలను మాత్రం 70 శాతం సిలబస్‌కే నిర్వహించ నున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. మే, జూన్‌లో నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించి థియరీ పరీక్షలను మాత్రం 100 శాతం సిలబస్‌కే నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అయితే ఇంటర్ ఒకేషనల్ విద్యార్థులకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు నిర్వహించే సిలబస్‌పై మాత్రం స్పష్టత ఇవ్వలేదు.

## స్పౌజ్ బదలీలు కొందరికే

**ఎస్‌జిటి, పండిట్, పిఇటి స్పౌజ్‌లకూ ఇవ్వాలి**
**తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్**

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్పౌజ్ బదలీలు కొందరికి ఇచ్చి.. మిగిలిన వారిని ఆపడం బాధాకరమని తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ పేర్కొంది. ఎస్‌జీటీ, పీఈటీ, పండిట్ స్పౌజ్‌లకు అవకాశం ఇవ్వాలని స్పౌజ్ ఫోరమ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. తెలంగాణ స్టేట్ స్పౌజ్ ఫోరమ్ ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. నిలిచిపోయిన ఉపాధ్యాయ దంపతులకు బదలీల ఉత్తర్వులు ఇప్పించిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు ఫోరమ్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం తీసుకున్న ఈ నిర్ణయంతో స్పౌజ్ బదలీల కోసం ఎదురు చూసిన ఉపాధ్యాయ కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. 13 జిల్లాల్లో స్పౌజ్ బదలీ కోసం 2100 కుటుంబాలు సంవత్సర కాలంగా ఎదురు చూస్తున్నాయని.. ప్రభుత్వం కేవలం 615 మందికి మాత్రమే బదలీలకు అవకాశమిచ్చిందని.. అదీ కూడా స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లో మాత్రమే అనుమతించారని స్పౌజ్ ఫోరం సభ్యులు విమర్శించారు. ఎస్‌జీటీ కేడర్ ప్రతి జిల్లాలోనూ ఖాళీలు ఉన్నాయని.. ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్ ప్రక్రియ ద్వారా ఎస్‌జీటీ పోస్టులు పెద్దసంఖ్యలో ఖాళీలు ఏర్పడను న్నాయన్నారు. ఎస్‌జీటీ, భాషా పండితులు, పీఈటీ కేడర్‌లోని స్పౌజ్ బదలీలకు అనుమతించి న్యాయం చేయాలని సీఎం కేసీఆర్, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును ఫోరమ్ నేతలు అభ్యర్థించారు. 13 జిల్లాల్లో మిగిలిపోయిన ఎస్‌జీటీ, భాషా పండితులు, పీఈటీల స్పౌజ్ అప్పీళ్లు అన్నింటినీ వెంటనే క్లియర్ చేయాలని ఫోరమ్ నేతలు తెలిపారు.

## మాజీమంత్రి వట్టి వసంత్‌కుమార్ కన్నుమూత

● పలువురు ప్రముఖుల నివాళులు


వట్టి వసంత్‌కుమార్ (ఫైల్)

**తాడేపల్లిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ (70) శనివారం అర్ధరాత్రి విశాఖ పట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసారు. ఆదివారం ఉదయం ఆయన మృత దేహాన్ని స్వగ్రామమైన భీమ డోలు మండలం పూళ్ల సమీపంలోని పల్లపూరు గ్రామానికి తీసుకువచ్చారు. పలువురు ప్రముఖులు, అభిమానులు వసంత్ మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వసంత్ కుమార్ పశ్చిమగోదావరి జిల్లాలోని సుప్రసిద్ధమైన రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి. ఆయన తాత పసల సూర్యచంద్రరావు 1952 లో అలంపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా పని చేసారు. ఆంధ్రప్రదేశ్ సంగీత,నాటక అకాడమీ అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా సేవలు అందించారు. వసంత్ తండ్రి వట్టి వెంకటరంగ పార్ధసారధి డిసిసిబి ఛైర్మన్‌గా సేవలందించారు. అగ్రికల్చర్ బి.ఎస్.సి., ఎం.బి.ఏ. పూర్తి చేసిన వసంత్ కొంతకాలం అధ్యాపకునిగా పని చేసారు. రాజశేఖర్‌రెడ్డి సహచరునిగా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో కొనసాగారు.
2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాల పాటు ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి మంత్రివర్గాలలో అనేక కీలక శాఖలకు మంత్రిగా వట్టి వసంత్ కుమార్ పని చేసారు. గ్రామీణాభివృద్ధి శాఖ, పర్యాటక శాఖ, యువజన సర్వీసులు శాఖ మంత్రిగా పదవులు నిర్వర్తించారు.

**ఎపి డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ దిగ్భ్రాంతి**

మాజీ మంత్రి వసంత కుమార్ మృతి పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు వసంత్ ఎనలేని సేవలు అందించారని సంతాప సందేశంలో పేర్కొన్నారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఉంగుటూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక కీలక శాఖలకు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి జిల్లా అభివృద్ధికి విశేషమైన కృషి చేసారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా ఆయనతో కలిసి పనిచేసిన అనుభవం తనకుందన్నారు. వసంత్ మృతితో తాను వ్యక్తిగతంగా మంచి మిత్రుడిని కోల్పోయానని విచారం వ్యక్తం చేసారు. జిల్లా రాజకీయాలకు ఆయన మృతి తీరని లోటని నివాళులు అర్పించారు. వసంత్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.

## వినియోగదారులు కోరితే.. సోలార్ పవర్ సరఫరా బాధ్యత డిస్కంలదే

● కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టీకరణ

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** పూర్తిగాను లేక నిర్ణీత యూనిట్ల మేరకు సోలార్ విద్యుత్‌యే కావాలని వినియోగదారులు కోరితే ఆ మేరకు వాటిని సరఫరా చేసే బాధ్యత విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) దేనని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు వీటికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేసింది.
బహిరంగ మార్కెట్లో కర్బన ఉద్గారాలు లేని పర్యావరణానికి మేలు చేసే గ్రీన్ ఎన్జీని (సోలార్ విద్యుత్) కొనుగోలు చేస్తే ట్రాన్స్‌మిషన్, క్రాసన సబ్సిడీ సర్‌చార్జి, వీలింగ్, స్టాండ్ బై చార్జీలు, బ్యాంకింగ్ చార్జీలతో పాటుగా, లోడ్ డిస్పాచ్ సెంటర్ చార్జీలు వసూలు చేసుకోవచ్చని పేర్కొంది. అయితే మున్సిపాల్టీల్లోని వ్యర్థాలతో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను బహిరంగ మార్కెట్లో (ఓపెన్ యాక్సెస్) కొనుగోలు చేస్తే అదనపు సర్ చార్జీ, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జి వసూలు చేయకూడదని వెల్లడించింది. కాగా ఏదైనా సంస్థ తమ అవసరాల్లో కొంత శాతం మేరకు లేదా పూర్తిగా పునరుత్పాదక విద్యుత్‌ను కొనుగోలు చేసి వారుకునే వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు సోలర్ విద్యుత్‌ను సమీకరించి సరఫరా చేయాలని పంపిణీ సంస్థలకు విజ్ఞప్తి చేయవచ్చు. కాయప్టివ్ విద్యుత్ ప్లాంట్ లేదా ఓపెన్ యాక్సెస్ ద్వారా అందుబాటులో ఉన్న సోలార్ విద్యుత్‌ను రెవన్యూవబుల్ ఎనర్జీ సర్టిఫికెట్లను కొనుగోలు చేసుకోవచ్చు.
ఓపెన్ యాక్సెస్‌లో సోలార్ విద్యుత్ కొనుగోళ్లకు వచ్చే దరఖాస్తులన్నింటినీ 15 రోజుల్లోగా పరిష్కరించాల్సి ఉంటుంది. 100 కిలోవాట్స్, ఆపై కాంట్రాక్టెడ్ లోడ్, శాంక్షన్డ్ లోడ్ ఉన్న వినియోగదారులకు మాత్రమే ఓపెన్ యాక్సెస్ అనుమతి ఉంటుంది. మరోపక్క ఓపెన్ యాక్సెస్‌లో పునరుత్పాదక విద్యుత్ కొనుగోళ్లకు అనుమతులు నేరుగా కేంద్రం నుండి లభించేలా చర్యలు చేపట్టింది. కేంద్రం ఏర్పాటు చేసే నోడల్ ఏజెన్సీ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి సింగిల్ విండో విధానం ద్వారా సంబంధిత విద్యుత్ నియంత్రణా మండళ్లకు (ఈఆర్సీ) వాటిని పంపిస్తుంది. ఈఆర్సీ అనుమతులు ఇస్తుంది.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("మియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) మియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

ఆదిలాబాద్ (13-02-23): PV97GOL3634639, 3577954, 3644638, 3564625, 3535854 ఆర్మూర్ జిఎల్ (13-02-23): PB56GOL3521820, 3502114, 3541292, 3564462 భోధన్ (13-02-23): P90HGOL3551095, 3565317, 3500907, 3546543, 3501819, 3555068, 3551141, 3653630, 3632295, 3660218, 3533793, 3538749, 3618061, 3573223, 3539275, 3620517, 3618038, 3533023, 3533166, 3618248, 3558003 భోంగిర్ (13-02-23): P93HGOL3499595 భూపాలపల్లి (13-02-23): PZ34GOL3574174, 3595120, 3573566, 3573482, 3595712 చౌటుప్పల్ (13-02-23): P56MGOL3516262, 3523259, 3574124, 3518550, 3606953, 3529003 గద్వాల్ (14-02-23): P4J7GOL3500645 గజ్వేల్ (14-02-23): P99CGOL3621412, 3527669, 3634493 హాలియా (14-02-23): P96UGOL3518853, 3612883, 3586086, 3518287, 3651684 హుస్నాబాద్ (14-02-23): P59MGOL3521393, 3505911, 3517070 ఇబ్రహీంపట్నం (14-02-23): P19WGOL3500601, 3571293, 3625615 జగిత్యాల (14-02-23): PU61GOL3555041, 3552195, 3557902, 3574408, 3601818, 3619826 జమ్మికుంట (14-02-23): P6V1GOL3605827, 3619603 జనగాం (15-02-23): PZ29GOL3517611, 3521500 కాగజ్‌నగర్ (15-02-23): P71MGOL3640778, 3619829, 3651585, 3606563, 3632356 కామరెడ్డి జిఎల్ (15-02-23): P86QGOL3505988, 3506450, 3618885, 3633231, 3529283, 3638628, 3535720, 3528882, 3630333, 3535746, 3566572, 3505195, 3515801, 3521703, 3506961, 3585871, 3636202, 3521562, 3567071, 3599533, 3496828, 3584134, 3580987, 3572607, 3540953, 3648110, 3552581, 3612062, 3552900, 3644649, 3502010, 3502228, 3521421 కరీంనగర్ (15-02-23): P565GOL3608637 ఖమ్మం (15-02-23): P546GOL3614631, 3638867, 3501473, 3612739, 3566502, 3552066, 3565604, 3566283, 3564917, 3586441, 3500360, 3571617, 3557450, 3553688, 3612666, 3526867, 3522026, 3584803 ఖమ్మం జిఎల్ (15-02-23): PB54GOL3512165, 3541572, 3517728, 3594008 కోరుట్ల (15-02-23): PV44GOL3509648, 3660115, 3626355, 3652148, 3598929, 3578271 కొత్తగూడెం (15-02-23): P7B6GOL3502294 మధిర (16-02-23): P6K8GOL3572684 మహబూబ్‌నగర్ (16-02-23): P551GOL3613741, 3658359, 3611848, 3638993, 3499245, 3533043 మంచిర్యాల (16-02-23): P544GOL3592587, 3648041, 3620192, 3535382, 3594861, 3614789, 3612265, 3567149, 3502404 మణుగూరు (16-02-23): P21QGOL3535562 మెదక్ టిఎల్ (16-02-23): P92HGOL3564507, 3535571, 3633378, 3634268, 3593646 మిర్యాలగూడ (16-02-23): P7B7GOL3606038, 3632047 నాగర్‌కర్నూల్ (16-02-23): P21DGOL3518163, 3522765, 3499592, 3504356, 3561647, 3653761, 3619067, 3564319, 3647869, 3625949, 3545230, 3567873 నల్గొండ (16-02-23): P558GOL3572877, 3632077, 3609180, 3609115, 3571897, 3608096 నర్సంపేట (16-02-23): P23DGOL3572616, 3605573 నిర్మల్ (17-02-23): PU60GOL3647810, 3598797, 3538487 నిజామాబాద్ (17-02-23): P561GOL3601206, 3611936, 3527667, 3600354, 3659483, 3565128, 3632918, 3560828, 3640455, 3638450, 3632675, 3611925, 3626208, 3660418, 3564962, 3540896, 3534144, 3534924, 3613099, 3626782, 3554008, 3638699 నిజామాబాద్ జిఎల్ (17-02-23): PB94GOL3559652, 3524028, 3527373, 3517030, 3635135, 3640908, 3584348, 3552044, 3559155 పట్టన్‌చెరు (17-02-23): PY29GOL3645136 పెద్దపల్లె (17-02-23): PZ33GOL3592795, 3593048, 3501811 రామగుండం (18-02-23): P6W4GOL3533839, 3659373, 3634872, 3517731, 3607761, 3500454 సదాశివపేట (18-02-23): P91HGOL3500447, 3586467, 3560242, 3595444, 3647338 సహద్‌నగర్ (18-02-23): P22DGOL3505351, 3564573, 3505287, 3560342 సంగారెడ్డి (18-02-23): P4D3GOL3518114, 3612268, 3640839, 3558184, 3621028, 3511550, 3574578, 3571430, 3585075, 3546917, 3547193 సతుపల్లి (18-02-23): P94HGOL3524615, 3621385, 3506348, 3632386, 3634277, 3599674, 3595528, 3600452, 3651275 శంషాబాద్ (18-02-23): PY30GOL3532865, 3618387, 3578583 సిద్దిపేట్ (18-02-23): PU57GOL3515921, 3539725, 3606252 వనపర్తి (20-02-23): PU55GOL3627010, 3638505, 3633204, 3585819 వరంగల్ (20-02-23): P592GOL3529552, 3565053, 3600906, 3529800, 3618819 వరంగల్ జిఎల్ (20-02-23): P04IGOL3564897, 3593666, 3620165, 3584485, 3599827, 3579587 వరంగల్ జిఎల్ రెండు (20-02-23): PB55GOL3601240, 3566116 యెల్లందు (20-02-23): P20QGOL3534315, 3564995, 3585301

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వాణిజ్య పంటల్లో ప్రధానంగా పత్తి సాగు జూదంగా మారి రైతుల జీవితాలతో ఆటలాడుతోంది. ప్రకృతి వైపరీత్యాలకుతోడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల కారణంగా పత్తి రైతులు తీవ్రఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. ఈమారు వాణిజ్య పంటలు సాగుచేసిన రైతాంగం తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. ఒకవైపు తుఫానులు, భారీ వర్షాలు, వరదలు, మరోవైపు కల్తీ, నకిలీ విత్తనాలు, అంతుబట్టని తెగుళ్లు, తీరా పంటచేతికొచ్చే సమయానికిమార్కెట్‌లో ధరలు పతనం వెరసి వాణిజ్య పంటలు రైతుల కంటిపై కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తిదిగుబడి, వాటిధరలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు అంతంత మాత్రంగా దిగుబడి అయినపంట అమ్మబోయేసరికి ధరలు పతనం కావడం జీర్ణించుకోలేకపోతున్నారు. ఫలితంగా భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తోందని పత్తి రైతులు నిరాశతోఉన్నారు. వాణిజ్య పంటలను నమ్ముకుని అధికకౌలు చెల్లించి, భారీగా పెట్టుబడులు పెట్టిన కౌలురైతులు మరింత దయనీయంగా ఉన్నారు. మన దేశంలో ఆహార పంట అయిన వరితర్వాత పోటీగా పండిస్తున్న పంట పత్తి అని చెప్పుకోవచ్చు. పత్తి భారతదేశ ఆర్థిక వ్యవస్థలో అధిక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలో పత్తిపంట సాగుపై 60 లక్షల మంది రైతులు ప్రత్యక్షంగాను, వాణిజ్యం, ప్రాసెసింగ్ లాంటి పరోక్షపద్ధతుల్లో మరో 4.50కోట్లమంది ప్రజలు ఆధారపడి ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లెక్క చూసుకుంటే 854.34 లక్షల ఎకరాల్లో పత్తి సేద్యం జరుగుతోంది. ఇందులో భారతదేశంలో 226.65లక్షల ఎకరాలకు సగటు పత్తి సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలోఉన్నా, ఉత్పత్తిలో చాలాదిగువస్థాయిలో ఉంది. చైనా 60.75లక్షల టన్నులతో మొదటి స్థానంలో ఉండగా, అమెరికా రెండో స్థానంలో, భారత్ మూడోస్థానం, పాకిస్థాన్ నాల్గవ స్థానంలోఉన్నాయి. భారతదేశం ప్రపంచ సగటు కన్నా చాలా తక్కువగానేఉంది. ఈ పరిస్థితుల్లోఅంతర్జాతీయ ఏజెన్సీలు2022-23లో ప్రపంచవ్యాప్తంగా పత్తి ఉత్పత్తి తగ్గుతుందని తెలిపాయి.

# రైతుల జీవితాల్లో పత్తి కల్లోలం

**సిహెచ్ వి వి రఘుబాబు**

ఒకప్పుడు తెల్ల బంగారంగా విరాజిల్లిన పత్తిసాగు నేడు రైతుల జీవితాల్లో కల్లోలాన్ని సృష్టిస్తోంది. అతివృష్టి, అనావృష్టి, చీడపీడలతో దిగుబడులు తగ్గడం, ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరంగా లేకపోవడం, బహిరంగ మార్కెట్‌లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య నేడు మార్కెట్‌లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. దేశంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం 320 లక్షల ఎకరాల్లో పత్తి సాగుకాగా, 350 లక్షల బేళ్ల దూది ఉత్పత్తి అవుతుందని కాటన్ కార్పొరేషన్ అంచనా వేసింది. దేశంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పత్తి సాగు జరుగుతోంది. దేశవాళి విత్తనాల స్థానే అధిక దిగుబడుల కోసం అంటూ 1965లో పత్తి సాగులో హైబ్రీడ్ విత్తనాలు ప్రవేశించాయి. ఈ విత్తనాల వల్ల కొంతమేర దిగుబడి పెరిగినా, విత్తనాల ఖర్చు, ఎరువులు, పురుగుమందు వాడకం వల్ల పంట ఖర్చు పెరగడంతో రైతాంగానికి ఆశించిన మేర కలిసి రావడం లేదు. ఇక మార్కెట్ విషయానికి వస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరను బట్టి దేశం నుండి ఎగుమతులు ఆధారపడి ఉన్నాయి. ప్రపంచ మార్కెట్ కన్నా మన దేశ పత్తి ధర తక్కువగా ఉన్నప్పుడు ఎగుమతులు జరిగి ఎక్కువ ఉన్నప్పుడు ఎగుమతి స్తంభిస్తోంది. మరోపక్క ప్రపంచ మార్కెట్‌లో ఇతర దేశాలతో భారత పత్తిపోటీ పడలేకపోతోంది. అందుకు పత్తి రేటు ఎక్కువగా ఉండటమే కారణం. అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు పత్తి రైతులకు పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తున్నాయి. అమెరికా మొత్తం పత్తి ఉత్పత్తి విలువ 200కోట్ల డాలర్లు. ఇదే సమయంలో అంతకు మించిన సబ్సిడీ రైతులకు అందుతోంది. పెద్దఎత్తున అందుతున్న సబ్సిడీతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాల పత్తిని ప్రపంచ మార్కెట్లలో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. పత్తి ఎగుమతులు అక్టోబరు నుండి జనవరి కాలంలో దేశంనుండి ఎక్కువగా జరుగుతున్నాయి. 2022-23 సీజన్‌లో పత్తి ఎగుమతి 30 లక్షల బేళ్లుగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ఇండియా అంచనా వేసింది. గత సీజన్ కంటే ఇది30శాతం తక్కువ. అంతర్జాతీయ మార్కెట్‌లో భారత పత్తి ధరకన్నా 5 నుండి 7 శాతం వరకూ ధర తక్కువగా ఉండటంతో వియత్నాం, బంగ్లాదేశ్‌లు అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకుంటున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి ధరలకు ఒడిదుడుకులు తప్పడం



లేదు. ఈ పరిస్థితుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పత్తి సాగుకు గడ్డు కాలం ఏర్పడింది. మార్కెట్లలో పత్తి ధర గత కొంతకాలంగా 6 నుండి 8వేల రూపాయల వరకూ మాత్రమే కొనసాగుతోంది. ఈ పత్తి మార్కెటింగ్ సీజన్ ప్రారంభంలో 10 వేల రూపాయల వరకూ ధర పలికిన పత్తి ఇప్పుడు కొన్ని మార్కెట్లలో అయితే 6,100 రూపాయల నుండి గరిష్టంగా 7 వేల రూపాయల వరకూ ధర పలుకుతోంది. దీంతో భారీగా నష్టాలు వస్తున్నాయి. ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి లింట్, దూదికి, సీడ్ గింజలకు డిమాండ్ పడిపోవడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. గత ఏడాదికంటే పత్తి దిగుబడి తగ్గినా ధరమాత్రం పెరగడంలేదు. గత ఏడాది సీజన్ ప్రారంభమై నుండి నెమ్మదిగా పెరుగుతూ 14,700 రూపాయలకు చేరింది. అప్పటికే రైతుల వద్ద నుండి 10 నుండి 15 శాతం పత్తి మినహా మిగిలినదంతా దాదాపు వ్యాపారులు కొనుగోలు చేసిన తర్వాత ధరను పెంచారు. దీంతో వ్యాపారులు మాత్రం లాభపడగా, రైతులు నష్టాల పాలయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే పత్తి సాగే అగ్రస్థానంలో ఉండేది. అయితే గత మూడేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి కారణాలతో పత్తిచేలు దెబ్బతిని దిగుబడి భారీగా పడిపోయి రైతులకు నష్టాలు వస్తున్నాయి. మరో పక్క అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తికి మంచి ధరలు వస్తున్నా, తోటలు దెబ్బతిని అంతంత మాత్రంగా వస్తున్న దిగుబడితో రైతులకు అంతగా కలిసి రావడం లేదు. ప్రస్తుత ధరలను బట్టి ఎకరానికి 10 వేల రూపాయల నుండి 12వేల రూపాయలు మాత్రమేవస్తోంది కానీ పెట్టుబడిమాత్రం ఎకరానికి మెట్టభూమిలో 30వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. అదే మాగాణి భూముల్లో అయితే మరో 5వేల రూపాయలను ఎక్కువగా ఖర్చు చేశారు. కౌలు రైతులు అయితే నీటి పారకం ఉన్న భూములను ఎకరానికి 20వేల రూపాయలు, మెట్టకు 5వేల రూపాయలకు పైగా గుత్తకు తీసుకున్నారు. వానాకాలంలో తెలంగాణ మొత్తం మీద 70 నుండి 75 లక్షల ఎకరాల్లోనూ పత్తిని సాగు చేయించేలా వ్యవసాయ శాఖ పట్టుదలతో ఉన్నా అది నెరవేరలేదు. పైగా గత ఏడాది కంటే పత్తి సాగు మరింత తగ్గింది. ఈ వానాకాలం సీజనులో తెలంగాణలో కేవలం 48,95,905 ఎకరాల్లో పత్తిసాగైంది. అంతకు ముందు ఏడాది 50,67,151 ఎకరాల్లో సాగు కాగా, దానికంటే ఈసారి దాదాపు 2లక్షల ఎకరాలు తగ్గింది. వ్యవసాయ శాఖ లక్ష్యంతో బేరీజు వేసుకుంటే సుమారు 21 నుండి 26 లక్షల ఎకరాల వరకూ భారీగా తగ్గుదల నమోదైంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 16.62లక్షల ఎకరాల్లో సాగు చేయగా, ప్రధానంగా గుంటూరు, కృష్ణ, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా వేశారు. అయితే వానాకాలం సీజనులో జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు కురియడంతో పత్తి విత్తనాలు మొలకెత్తి వరద నీటితో మొదటిసారి పంటలు దెబ్బతిన్నాయి. అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. రాష్ట్రంలో గత నెలలో భారీగా కురిసిన వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. అదే సమయంలో పత్తి పైర్లు చిన్న మొక్కల దశలో ఉండటంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. మరికొన్ని చేలు ఇసుకు మేటలు వేసి సాగు చేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. ఈ విధంగా ప్రస్తుత వానాకాలం సీజనులో వేసిన తోటల్లో దాదాపు 5 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. అసలే తక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు కాగా దీనికి తోడు భారీ వర్షాలకు దెబ్బతినడంతో ఈసారి మరింత దిగుబడి తగ్గనుందని అంచనా. అంతేకాకుండా అధిక వర్షాలు, వాతావరణ పరిస్థితులు, నకిలీ విత్తనాలు, తెగుళ్ల తదితరకారణాలతో పత్తి దిగుబడి గణనీయంగా తగ్గింది. ఎకరానికి 15నుండి 18 క్వింటాళ్ల దిగుబడి ఆశించినా 7నుండి 8 క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. దీంతో ఈ సీజనులో రాష్ట్రంలో 30 లక్షల బేళ్ల వరకూ పత్తి దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ లెక్క కడుతోంది. మరోపక్క కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల వివరాల ప్రకారం మూడేళ్లుగా తెలంగాణలో పత్తిసాగు పరిస్థితి పరిశీలిస్తే అధిక వర్షాలు, వరద ముంపునకు గురికావడం, గులాబీరంగు పురుగు ప్రభావం తదితరకారణాల వల్ల దిగుబడి దారుణంగా పడిపోయింది. ఎకరానికి సాధారణంగా సగటున 10 క్వింటాళ్లు రావాల్సి ఉండగా, గత వానాకాలం సీజనులో 5క్వింటాళ్లు కూడా రాలేదని లెక్కతేల్చారు. 2021-22 వానాకాలం సీజనులో రాష్ట్రవ్యాప్తంగా 36 లక్షల బేళ్ల పత్తి దిగుబడి అయింది. ఒక బేలుకు 5.50క్వింటాళ్లు చొప్పున మొత్తం 1.98 కోట్ల క్వింటాళ్ల పత్తిఉత్పత్తి అయ్యింది. అదే 2020-21 వానాకాలంలో 45 లక్షల బేళ్లు, 2019-20 వానాకాలంలో 55 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి అయింది. ఈ విధంగా తెలంగాణలో గత మూడేళ్లుగా పత్తి దిగుబడి తగ్గుతుండడం విశేషం. ●

# 'గ్రేటర్' పరీక్ష!

**ఎ.వి.వి ప్రసాద్**

త్రిపుర

ఎన్నికల తేదీలు తెలియడంతో ఈశాన్యం రాజకీయంగా మరింత బరువెక్కింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్. ఈ మూడు చిన్న రాష్ట్రాలకు ఫిబ్రవరి 16,27న ఎన్నికలు జరుగుతాయి. చూడడానికి విస్తీర్ణంలో చిన్న రాష్ట్రాలే అయినా, రాజకీయంగా పెద్ద రాష్ట్రాలతో సమానంగానే తూగుతుంటాయి. మూడు రాష్ట్రాలలో కలిపి 180 అసెంబ్లీ సీట్లు ఉండడంతో అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, తర్వాత జరిగే లోక్‌సభ ఎన్నికల్లో దాని ప్రభావం ఎక్కువగానే కనిపిస్తుంది. ఈ మూడు రాష్ట్రాలలో ప్రస్తుతం త్రిపురలో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఐపిఎఫ్‌టి (ఇండైజీనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) అధ్యక్షుడు, రాష్ట్రమంత్రి అయిన ప్రేమ్‌కుమార్ రియాంగ్, తిప్రామోథా చీఫ్ ప్రద్యోత్‌మాణిక్యదేవ్‌వర్మ మధ్యగతవారం అసోంలో జరిగిన చర్చలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. గ్రేటర్ త్రిపుర ఏర్పాటు కోసం పోరాడే శక్తులన్నీ ఏకం కావాలంటూ రియాంగ్ ఇచ్చిన పిలుపునకు స్పందన అధికంగానే కనిపిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్న ఈ రాష్ట్రంలో వామపక్షాలు, ఐపిఎఫ్‌టికి కూడా గణనీయమైన ప్రాబల్యమే ఉంది. 2018లోజరిగిన ఎన్నికలలో43.6శాతం ఓట్లు, 33సీట్లతో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటికీ, చాలాకాలం నుంచి ఆధిక్యతలో ఉన్న వామపక్షాలు కూడా 44.4శాతం ఓట్లతో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నాయి. అయితే సీట్లుమాత్రం 16కంటె దక్కించుకోలేకపోయాయి. ఆ ఎన్నికల్లో 7.4 శాతం ఓట్లతో ఎనిమిది సీట్లు సాధించిన ఐపిఎఫ్‌టి బిజెపితో కలిసి పోటీచేసింది గాని, ఈఎన్నికల్లో రూటు మార్చుకొనేలా కనిపిస్తోంది. త్రిపురలోని గిరిజన ప్రాంతాలతో ఒక ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని రియాంగ్ చాలా కాలం నుంచే డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఐదేళ్లలో ఒక్కసారికూడా బిజెపి తనతో ఈడిమాండ్‌పై చర్చించలేదనీ, అందుకే ఈసారి బిజెపితో కలిసినడువరాదని నిర్ణయించామనీ ఆయన అంటున్నారు. గ్రేటర్ తిప్రాల్యాండ్ కోసం2009 నుంచి వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్‌తోనే రియాంగ్ బృందం గత ఎన్నికల్లో బిజెపితో ఒప్పందం చేసుకొని ఉమ్మడిగా పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో రియాంగ్ రూటు మార్చుకుంటే బిజెపి సీట్లు గణనీయంగా తగ్గే అవకాశాలుంటాయి. గ్రేటర్ త్రిపుర డిమాండ్ చేస్తున్న రాజకీయ పార్టీలో 20సీట్ల దాకా ఉంటాయని రియాంగ్ వాదం. అందువల్ల తమకు మద్దతిస్తేనే బిజెపితో చేయి కలుపుతామని ఆయన అంటున్నారు. నిజానికి, ఎన్నికలు జరగనున్న మూడురాష్ట్రా లలోను బిజెపి భాగంగా ఉన్న కూటములే అధికారంలో ఉన్నాయి.



కమలం

త్రిపురలో పూర్తి మెజారిటీతో గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి చతుర్ముఖ పోరును ఎదుర్కొనవలసిన పరిస్థితి కనిపిస్తోంది. ఐపిఎఫ్‌టితో ఈసారి పొత్తు కుదిరే అవకాశం లేకపోవడంతో, ప్రాంతీయ పార్టీలనుబిజెపి ప్రధానంగా ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడింది. 2018లో విప్లవ్‌దేవ్‌ను సిఎంగా ఎంపిక చేసిన బిజెపి ఆయన పనితీరు సంతృప్తికరంగా లేకపోవడంతో మాణిక్ సాహాను సిఎం పీఠంపై కూర్చోబెట్టింది. అయితే వర్గపోరును ఆయన కూడా ఎక్కువగానే ఎదుర్కొంటున్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే, సాహాకు సిఎం పదవి ఇవ్వరాదంటూ డిమాండ్లు వినిపిస్తుండడంతో, కొత్త అభ్యర్థికోసం పార్టీ వెదుకుతున్నట్లు సమాచారం. సిఎం అభ్యర్థిని ఇంకా ప్రకటించనప్పటికి, ఆ అంశంపై చర్చోపచర్చలు విస్తృతంగానే సాగుతున్నాయి. సుదీర్ఘకాలం త్రిపురలో అధికారం చెలాయించి గత ఎన్నికల్లో ఓడిన లెఫ్ట్‌ఫ్రంట్ ఈసారి కాంగ్రెస్‌తో చేతులుకలిపి బిజెపిని అధికారంలోకి రాకుండా చేయాలనే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే గతఎన్నికల్లో ఒక్క సీటు మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్ ఈసారి మాత్రం అంతకంటె ఎక్కువ ఫలితాలు ఎలా సాధించగలదనే ప్రశ్న వినిపిస్తోంది. ఇటీవల అమిత్‌షా రాష్ట్రంలో పర్యటించి 'జన విశ్వాస్ యాత్ర'కు శ్రీకారం చుట్టిన తర్వాత బిజెపి నేతలమధ్య సయోధ్య కుదిరినట్లు కనిపిస్తున్నా, సాహా వర్గం, విప్లవ్‌దేవ్ వర్గాలు పరస్పర విమర్శలు చేసుకుంటూ రోడ్డెక్కుతున్నాయి. ఐపిఎఫ్‌టితో కలిసి ఆయన పోటీచేస్తే బిజెపికి మళ్లీ మెజారిటీ రాకపోవచ్చనే భావిస్తున్నారు. బిజెపికి చెందిన ఓ ఎమ్మెల్యే, మరికొందరు నాయకులు ఇటీవలే తిప్రామోథాలోకి ఫిరాయించారు. మరికొందరు కూడా కొద్ది రోజుల్లోనే ఆపార్టీలోకి వెళ్తారనే వినిపిస్తోంది. అదే జరిగితే బిజెపి కూడా బలహీనపడుతుంది. పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోఉన్న తృణమూల్ కాంగ్రెస్ ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ప్రాబల్యం పెంచుకొనడానికి చేస్తున్నకృషిలో భాగంగా ఈసారి త్రిపురలో కూడా పోటీ చేయడానికి సిద్ధమవుతోంది. త్రిపురలో బెంగాలీ భాషమాట్లాడే వారు కూడా గణనీయంగానే ఉన్నందున అక్కడ తనఅదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తోంది. రెండు దశాబ్దాలుపైగా అధికారం చెలాయించిన కమ్యూనిస్టులను మట్టికరిపించిన ఉత్సాహంతో ఈసారి 50సీట్లు గెలవాలని బిజెపి భావిస్తున్నా, ప్రాంతీయ పార్టీలు బలపడడంతో బిజెపికి విజయావకాశాలు సన్నగిల్లాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌కు దాదాపురెండు శాతం ఓట్లు ఉండగా, ప్రాంతీయ పార్టీలకు దాదాపు 14 శాతం ఓట్లు ఉన్నాయి. ఐపిఎఫ్‌టి, తిప్రామోథా, మరికొన్ని చిన్న పార్టీలు కాంగ్రెస్ కలిస్తే దాదాపు 18శాతం ఓట్లు కనిపిస్తాయి. ఈలోగా మరికొంత బలం పెంచుకోగలిగితే కాంగ్రెస్‌తో కూడిన ప్రాంతీయ పార్టీలకూటమికి విజయావకాశాలు మెరుగుపడతాయి. అయితే ప్రాంతీయ పార్టీలను తనవైపు తిప్పుకోగలిగితే బిజెపి చాలాతేలికగానే 50సీట్లుసాధించగలుగుతుంది. అలా జరగాలంటే గ్రేటర్ త్రిపుర ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసి ఉంటుంది. ఏంచేస్తుందో చూడాలి. ●

# 'ఉరి'కొయ్యపై ఉద్యమకారులు!

**గన్ని మోహన్**

ఇరాన్

ప్రపంచదేశాల్లో సాధ్యమైనంతవరకూ ఉరి శిక్షను అమలుచేయడం నిలిపివేసినా కొన్ని దేశాల్లో మాత్రం ఇప్పటికీ అమలు చేస్తున్నారు. ప్రత్యేకించి మతఛాందసవాద దేశాల్లో వీటిని మరింతగా అమలు చేయడం చూస్తుంటే ప్రజాస్వామిక వ్యవస్థలో ఇంతటి క్రూరత్వం దాగిఉందా అన్న ప్రశ్న రాకమానదు. ఇటీవలి కాలంలో ఇరాన్ 50 మందికిపైగా ఉరిశిక్షను అమలు చేసిందన్న వార్తలు ప్రపంచాన్ని గగ్గుర్పాటుకు గురిచేసాయి. కొత్త సంవత్సరం ప్రారంభించి నెల రోజులు గడవకముందే 55 మందిని ఉరితీసిన ఇరాన్ పాలకపక్ష వైఖరిని ఇపుడు ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు కూడా మహిళలు బురఖాధారణపై జరుగుతున్న నిరసనల కారణంగా పిన్నవయసువారిని కూడా హింసించి వేధించి చంపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పైగా మోరల్ పోలీసింగ్‌పేరిట మహిళలపైనా ఇరాన్‌పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శిస్తుండటం ప్రపంచవ్యాప్తంగా విమర్శల పాలవుతోంది. నిరసనలకు దిగారన్న అభియోగాలపైనే నలుగురు పిన్నవయసులను ఉరితీసింది. ఎక్కువ మంది అంటే 37 మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసి మరణశిక్షను అమలుచేసిందన్న వాదనలు వస్తున్నాయి. ఈ సంఘటనలను అధికారికంగా ప్రభుత్వం ఎక్కడా ఖండించడంలేదు, అలాగని అంగీకరించడం కూడా లేదు. మత్తుమాదకద్రవ్యాలకు సంబంధించిన నేరాల్లో అరెస్టు చేసిన వారికి కూడా ఉరిశిక్ష అమలు చేస్తోంది. ఇరాన్‌లో పాలక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల కారణంగా రానున్న రోజుల్లో కనీసం 107 మందిపై ఈ ఉరిశిక్ష లేదా మరణశిక్షను అమలుచేసే ప్రమాదాలు లేకపోలేదని లేదా మరింత కఠిన శిక్షలు విధించే అంశం ఇరాన్ పరిశీలనలో ఉండి ఉండే ఉంటుందని వినవస్తోంది. వాస్తవానికి ఇటీవలికాలంలో ఇరాన్‌లో మరణశిక్షలు అమలుచేయడం మరింతగాపెరిగింది. ఇస్లామికి రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అమలుచేస్తున్న ప్రతి మరణశిక్ష కూడా రాజకీయకోణం నుంచి చూసి అమలు చేస్తున్నదేనని, సమాజంలో ప్రభుత్వం పట్ల భయం కలిగించే విధంగాను, అరాచకం జరుగుతుందన్న ఆందోళనను కలిగించేందుకే ఈ మరణశిక్షలు అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సమాజం నుంచి వీటిపై అంతగా స్పందన లేకపోవడం, చైతన్యం లేకపోవడం కూడా ఒక కారణంగా మానవహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. భారీ ఎత్తున విమర్శలు ఎదురవుతున్నా ఇరాన్ మాత్రం తన తీరును మార్చుకోవడంలేదు. నిరసనలనుంచి తప్పించేందుకు భయపెట్టి వారిని నిరసనలు మాన్పించేందుకు ఇరాన్ ఇలాంటి క్రూరత్వానికి పాల్పడుతున్నదని హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి.



ఇరాన్

మెహసా అమ్ని అనే 22 ఏళ్ల యువతి మృతి అనంతరం ఇప్పటివరకూ కూడా ఇరాన్‌లో భారీ ఎత్తున నిరసనలు పెరుగుతున్నాయి. దేశంలో మహిళల వస్త్రధారణకు విధించిన ఆంక్షలు, మార్గదర్శకాలను నిరసన తెలిపిన ఆమెను ఎథికల్ పోలీసులు అదుపులోకి తీసుకుని హింసించడం వల్లనే చనిపోయింది. ఇరాన్‌లో అమలు చేస్తున్న ఉరిశిక్షలు ప్రభుత్వ ప్రాయోజిత హత్యలేనని ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం కూడా భావిస్తున్నది. ఎక్కువ శాతం అదుపులోనికి తీసుకున్నవారిని పోలీసులు తల్లికిందులుగా వేలాడదీసి కొట్టడం, విద్యుత్‌షాక్‌లు ఇవ్వడం, తలకు తుపాకీని గురిపెట్టి మరీ కాలు స్త్రామని బెదిరించి మానసికంగా హింసించి వేధించి మరీ హత్యలు చేస్తున్నారని అమ్నెస్టీ వంటి హక్కుల సంస్థలు ఆందోళనతో ఉన్నాయి. ఇరాన్‌లో మరణశిక్ష లేకాదు ఎక్కడ నిరసనలకు పాల్పడినా శిక్షలు కూడా కఠినంగానే అమలవుతున్నాయి. వృషణాలపై ఐస్‌ను పెట్టి మరీ వేధించడం, చనిపోయేంతవరకూ వారిని కొట్టి హింసించడం, ఎలుకలు ఉన్న గదుల్లోకి పంపించి రోజుల తరబడి వేధించడం వంటి చర్యలు అక్కడ మామూలయిపోయింది. ఆసుపత్రులకు చేర్పించడం అనేది అక్కడి దర్యాప్తు అధికారులకు అసలు తెలియదు. ఇలాంటి విచక్షణారహిత, క్రూరమైన శిక్షలను అమలు చేయడం అనేది ఒక్క ఇరాన్‌కే చెల్లిందన్న వార్తలను కూడా కొట్టిపారేయలేం. ప్రజాస్వామిక దేశాల్లో అయినా ఇలాంటి ఘాతుకాలపట్ల చైతన్యం రావాలి. ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు ఇందుకు వేదిక కావాలి. ఎంత ఆదేశం అంతర్గత వ్యవహారం అయినా వందలాది మందిని చనిపోయేంతవరకూ వేలాడదీసే మరణశిక్షలను అమలు చేయడం హింసించి మరణానికి కారకులు కావడం అనేది సభ్యసమాజం అంగీకరించని అంశం. ఇతర దేశాలతో పోలిస్తే ఇరాన్‌లో ఇలాంటి శిక్షలు అమలు చేయడం కొత్తేమీ కాదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలకు పాల్పడినా, ఆందోళనలు చేపట్టినా, ఉద్యమాలు నడిపినా వారిని అదుపులోకి తీసుకుని వారిని కుటుంబ సభ్యులకుసైతం తెలియనీయకుండా చేయడం వంటి సంఘటనలు కోకొల్లలు. అంతేకాకుండా అదుపులోకి తీసుకున్నవారిచేత కెమేరా ముందు నిలుచోబెట్టి నిర్బంధంగా నేరం అంగీకరింపచేయడం వంటివి కూడా చేస్తుంటారు. మాటవినని, దర్యాప్తు అధికారుల ఆదేశాలు పెడచెవిన పెడితేచాలు ఎక్కడలేని హింసాత్మక కార్యాచరణ తక్షణమే అమలుకు వస్తుంది. ఉత్తరకొరియాలో ఇలాంటి సందర్భాలు మరింత ఎక్కువనే చెప్పాలి. నియంతపాలన, లేదా ఏకపక్ష పాలన విధానం అమలవుతున్న దేశాల్లో వీటిని ఎక్కువ అమలు చేస్తుంటారు. సంఘ విద్రోహులు, డ్రగ్స్ మాఫియాకు అమలు చేసే ఇలాంటి క్రూరమైన శిక్షలను ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై అమలుచేస్తున్న ఇరాన్ పాలకులు క్షమార్హులు కాదన్నది నిర్వివాదాంశం. ●

# మోటారు వాహనాల చట్టసవరణను రద్దు చేయాల్సిందే!



నీలం సంపత్

ప్రపంచ వాహనాల సంపదలో కేవలం ఒక శాతం వాహనాలను మాత్రమే కలిగివున్న మనదేశం ప్రపంచ రహదారి ప్రమాదాల్లో మాత్రం 11శాతం వాటాను మోస్తున్న అప్రతిష్టతో యేటా4.12 లక్షల రహదారి ప్రమాదాల్లో 1.53లక్షల మంది రోడ్డు యూజర్ల ప్రాణాలను కబళిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రహదారి ప్రమాదాలలో ఎవరు ప్రాణాలను కోల్పోయినా వారి న్యాయాత్మక వారసులు, బంధువులు ఆ గుండెకోతనుండి బయట పడటానికి ఎంత కాలం పడుతుందో ఇదమిత్థంగా చెప్పలేం. మరోవైపు గ్రామీణ భారతంలో సరైన వైద్యసదుపాయాలు లేక బీమాపై ఎలాంటి అవగాహన లేక అమెరికా లాంటి అగ్రరాజ్యంతో పోలిస్తే ప్రమాదాలలో మరణిస్తున్న వారిసంఖ్య చాలా ఎక్కువే. ఈనేపథ్యంలో ప్రమాదాలో మరణించిన వారి ప్రాణాల విలువను డబ్బుల రూపంలో వెలకట్టడం అసాధ్యమే అయినా ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాలకు జరిగిన నష్టానికిఆర్థికంగా ఎంతోకొంత సాంత్వన చేకూర్చడంతోపాటు ప్రమాదాల్లో విధ్వంసానికి గురై తుక్కుగా మారిన లక్షల రూపాయల విలువైన వాహనాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతనుండి బీమా సంస్థలువైదొలగకుండా చేయడానికి అవసరమైన సకలచర్యలను ప్రభుత్వాలు తీసుకోవాల్సిందే. నిజానికది వాటి రాజ్యాంగపరమైన బాధ్యతగా అభివర్ణించకతప్పదు. 1939లో బ్రిటిష్ పాలనలో జారీ చేయబడిన ఈ చట్టం రహదారి ప్రమాదాలలో మరణించిన వారి న్యాయాత్మక వారసులు కుటుంబ సభ్యులకు సముచిత పరిణామలో నష్టపరిహారాన్ని సమకూర్చాల్సిన బాధ్యతను వివిధ బీమా సంస్థలూ ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందేనని చెప్పే క్రమంలో సదరు పరిహారాన్ని ఏ గరిష్ట పరిమితి లేకుండా ఎప్పుడైనా క్లెయిమ్ చేసే వెసులుబాటును కల్పించింది. తద్వారా రహదారి ప్రమాదాలలో వ్యక్తులు మరణించినప్పుడు ఆ భయంకర మానసిక వేదన నుండి సదరు కుటుంబాలు బయటపడటానికి చాలా సమయం పడుతుందనీ, ఆ తర్వాతే నష్టపరిహారం కోసం బీమా సంస్థలను ఆశ్రయించాలనే ఆలోచన అనివార్యంగా వస్తుందనే కఠోర సత్యాన్ని గుర్తించిన నేపథ్యంలో ఎంతోమానవీయ కోణంలో, మరెంతో ప్రాక్టికల్‌గా రహదారుల ప్రమాదాలలో మరణించిన వారి కుటుంబాల సభ్యుల మానసిక వేదనను పరిగణనలోకి తీసుకున్న పరాయిపాలకులు చట్టంలో ఈ విధానాన్ని పొందుపరచడం అభినందనీయమే. ఆ తర్వాత ఓ యాభైఏళ్లపాటు ఎలాంటి మార్పులూ, చేర్పులు లేకుండా కొనసాగిన ఈ చట్టానికి సెక్షన్ 166(3)ని జోడించడం ద్వారా 1988వ సంవత్సరంలో రహదారుల ప్రమాదాలలో మరణించిన వారుసంబంధిత బీమాసంస్థల నుండి నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి ఓ ఆరు నెలల కాల పరిమితిని నిర్ణయించి ఆ గడువు ముగిసినతర్వాత ఎలాంటి పరిహారాన్ని క్లెయిమ్ చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. అసలే అనేక సాంకేతిక కారణాలు క్లెయిమ్ కోసం సమర్పించాల్సిన పత్రాలు, రకరకాల కొర్రీల సాకుతో ప్రమాదాలలో మరణించినవారి కుటుంబాల సభ్యులకు నష్టపరిహారాన్ని ఎగవేయడానికి ప్రయత్నించే మెజారిటీ బీమా సంస్థలకు ఈ సెక్షన్ వెన్నుదన్నుగా నిలిచిందని చెప్పకతప్పదు. తదనంతరం ఓఐదు సంవత్సరాల విశ్లేషణ, అంతర్మథనం తర్వాత1994లో ప్రభుత్వం తనతప్పును తానే సరిచేసుకునే క్రమంలో మోటార్ వెహికల్ చట్టంలోని సదరు గరిష్ట కాల పరిమితి నిబంధనను తొలగిస్తూ మానవీయ కోణాన్నిమళ్లీ ఆవిష్కరించిందని చెప్పకతప్పదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19,20లను గౌరవిస్తూ ప్రభుత్వాలు తమది సంక్షేమ రాజ్యమేనని రుజువు చేసుకోవాలంటే ప్రజాసంక్షేమానికి పెద్దపీటవేయాల్సిందే. అయితే దానికి భిన్నంగా ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకున్నా అవి రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో 2019లో ఇరవైఐదేళ్ల క్రితంరద్దు చేసిన మోటార్ వాహనాల చట్టం1988లోని సెక్షన్ 166(3) మళ్లీ పునరుద్ధరించడం ద్వారా ప్రజల సంక్షేమానికి భంగం కలిగించే బీమా క్లెయిమ్ కోసం గరిష్ట కాలపరిమితితో పాటు నష్టపరిహారం ఐదు లక్షలకు మించి ఉండకూడదనే నిబంధనను మళ్లీప్రవేశపెట్టింది. 1994లోనే చరమగీతం పాడిన సదరు అమానవీయ ఆరు నెలల గరిష్ట కాలపరిమితి నిబంధనను మళ్లీచేర్చడం ద్వారా రహదారి ప్రమా




దాలలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారాన్ని తిరస్కరించే వెసులుబాటును ఓ కానుకగా బీమా సంస్థలకు అందించడంతోపాటు, నష్టపరిహారం ఐదులక్షలకు మించరాదనే నిబంధనలు, ఈ దేశంలో ఎంతో బలమైనవైన బీమా సంస్థల లాబీయింగ్ లోబడి కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యలేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనితో రహదారి ప్రమాద కారణాల బాధిత కుటుంబాలు ఆరు నెలల్లోపు నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయని పక్షంలో వారికి శాశ్వతంగా నష్టపరిహారం దూరమై వారి కుటుంబాలు ఆర్థిక సమస్యల సుడిగుండంలో చిక్కుకుని విలవిల్లాడక తప్పదు. ఇకపోతే మొత్తం రోడ్డు ప్రమాదాలలో గుర్తు తెలియని వాహనాలు ఢీకొని మరణిస్తున్నవారు 30 శాతం కాగా వారి విషయంలో కేవలం 90రోజులలోనే నష్టపరిహారాన్ని క్లెయిమ్ చేయాలనే నిబంధన అత్యంత అమానవీయమైనదిగా అభివర్ణించక తప్పదు. గతేడాది తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలో జరిగిన ఓ రహదారి ప్రమాద మరణం నష్టపరిహారం కేసు విచారణ సందర్భంగా ఇటీవలే తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ గారి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ యమ్.వి. యాక్ట్‌లోని ఈ ఆరు నెలల కాలపరిమితి నిబంధన అమానవీయమైనదే కాదు, రాజ్యాంగ విరుద్ధమైనదని తేల్చి చెప్తూ ఈ నిబంధనను పునఃపరిశీలించాల్సినందిగా కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి, మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌కు ఆదేశాలనిస్తూ ఫిబ్రవరి రెండవ తేదీలోపు కేంద్ర ప్రభుత్వ స్పందనను తెలియచేయాలని అటార్నీజనరల్‌ను కోరడం గమనార్హం. సదరు కేసులో ప్రతివాదిగా ఉన్న ఐ.సి.ఐ.సి.ఐ లాంబార్డ్ కంపెనీకి సైతం నోటీసులు ఇస్తూ ఈ కేసును విచారించి పరిష్కరించడానికి సహకరించాల్సిందిగా సీనియర్ న్యాయవాదియైన పి.శ్రీరఘురాం అమికస్ క్యూరీగా నియమించడం ఈ అమానవీయ సెక్షన్ రద్దువైపు ఓ ముందడుగుగా భావించాల్సిందే. రోడ్డు ప్రమాదాలలో విగతజీవులవుతున్న వారిలో మెజారిటీ మృతులు మధ్యతరగతి, అల్పాదాయ వర్గాలకు చెందినయువకులే. వారి కుటుంబాల ఆకలి తీర్చే బాధ్యతను నెరవేరస్తున్న వారే కావడం బహిరంగ రహస్యమే. రోడ్డుప్రమాదాలలో వారి అకాల మరణం, వారి కుటుంబాలకు తీర్చలేని ఆర్థిక నష్టాన్ని చేకూరుస్తున్నందున సంక్షేమ రాజ్యం వారి కుటుంబాలకు సముచిత నష్టపరిహారాన్ని సమకూర్చే విధంగా నిర్ద్వంద్వంగా ఆరునెలల గరిష్టకాల పరిమితిని తొలగించాల్సిందే. దానితోపాటు ప్రమాదాలలో జరిగిన నష్టాలను శాస్త్రీయంగా లెక్కించకుండా నష్టమెంత జరిగినా పరిహారం మాత్రం ఐదు లక్షలకు మించరాదనే నిబంధనను సైతం రద్దు చేయాల్సిందే. ఈ దేశంలో రహదారి ప్రమాదాలు ఓ మహమ్మారి రూపాన్ని సంతరించుకుంటూ యేటా లక్షలసంఖ్యలో జనహననంతోపాటు వేల కోట్ల రూపాయల ఈ దేశ సంపదను విధ్వంసం చేస్తున్నాయి. ఓవైపు రోడ్డు ప్రమాదాలలో మరోవైపు సదరుప్రమాదాల మరణాలలో దేశంలోనే తెలంగాణరాష్ట్రం తొలి పదిస్థానాలలో కొనసాగుతున్న అప్రతిష్టకలిగివున్న నేపథ్యంలో సదరు ప్రమాదాల నివారణ కోసం ప్రమాదరహిత ప్రయాణయోగ్యమైన రోడ్ల నిర్మాణంతోపాటు సదరు రోడ్లపై ప్రాణాంతకాలుగా మారుతున్న బ్లాక్‌హోల్స్‌ని గుర్తించి తొలగించాలి. అదేవిధంగా వెహికల్ ఫిట్‌నెస్‌ని ఎప్పటికప్పుడు తనిఖీచేయాలి. సరైన డ్రైవింగ్ లైసెన్సులతోపాటు నైపుణ్యాలు గలవ్యక్తులే వాహన చోదకులుగా వ్యవహరించేలా తగుచర్యలు తీసుకోవడంతోపాటు కాలానుగుణంగా డ్రైవర్లకు పునశ్చరణ శిక్షణ అనివార్యంగా ఇప్పించాల్సిందే. మరోవైపు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఇంకా మెడికో లీగల్ కేసుల సమస్య ఎదురవుతుందేమోనని పౌరులు అపోహాలో ఉన్నారు. కాబట్టి గుడ్ సమరిటన్ లాప్రకారం గోల్డెన్ అవర్‌లో ప్రమాద బాధితులను సమీప ఆస్పత్రులకు చేర్చే సందర్భంలో సదరువ్యక్తులకు పోలీసులు ఏ రకమైన ఇబ్బందులకు గురిచేయరు. దానికి అదనంగా ప్రమాదబాధితుల ప్రాణాలను కాపాడిన తృప్తి, ప్రభుత్వ ప్రశంసతోపాటు ఐదువేల నుండి లక్ష రూపాయల వరకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందించబడతాయి. ఈ మార్గదర్శకాలపట్ల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత ప్రభుత్వాలతోపాటు యన్.జి.ఓలు నిర్వర్తించాల్సిందే. తద్వారా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. వీటన్నింటిని గాలికొదలి యేటా జనవరి మాసంలో ఓవారం రోజులు రోడ్డు భద్రతాఉత్సవాలతో, పెద్ద పెద్ద హోర్డింగ్‌లూ, ప్రకటనలకే ప్రభుత్వాలు పరిమితమై ఉంటే రహదారి ప్రమాదాల రక్కసి కబంధహస్తాల నుండి రోడ్ యూజర్లని కాపాడటానికి ఐరాస్టే, ఐరాడ్ లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత రహదారి ప్రమాదాల నివారణ పథకాలెన్ని ప్రవేశపెట్టినా ఆశించిన ఫలితాలను రాబట్టుకోవడం అసాధ్యమే. ●

# ప్రజల భాగస్వామ్యంతోనే 'గణతంత్ర'వ్యవస్థ శక్తిమంతం

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ ప్రజలు గణతంత్ర స్ఫూర్తిని మరింతపటిష్టంచేసేందుకు నిరంతరం కృషిచేయాలని, ప్రజల భాగస్వామ్యంతోనే మరింతగా శక్తివంతం అవుతుందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. నెలవారీ 97వ మన్‌కీబాత్‌లో మోడీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని, దేశం కోసం ప్రతి ఒక్కరూ పని చేసినప్పుడే మన గణతంత్రవ్యవస్థ శక్తివంతం కాగలదని అన్నారు. ఇటీవల పద్మా అవార్డులు సాధించిన విజేతల నుప్రశంసించారు. వారంతా కూడా 'మొదట దేశం' అన్న స్ఫూర్తితోనే ముందుకు నడిచారని గుర్తుచేసారు. పద్మా విజేతల్లో ఈసారి గిరిజన ప్రాంతంనుంచి ఎక్కువమంది సాధించుకున్నారని ఇది ఎంతో గర్వకారణమన్నారు. తోతో, హోక్ర్యయి, కువి, మండా తెగల గిరిజనులకు పద్మా అవార్డులు లభించడం దేశంలో వారుచేస్తున్న నిరంతర కృషికి నిదర్శనమన్నారు. దేశప్రజలందరికీ ఎంతో గర్వకారణం అన్నారు.వారి జీవితాలను మొత్తం 'మొదట దేశం' అన్న నినాదంతోనే అంకితంచేసారని అంకితభావంతో పనిచేసి ఎన్నడూ అవార్డులు రివార్డులజోలికి పోలేదని మోడీ అన్నారు. తాము చేపట్టిన పని పూర్తి అయిన తర్వాత లభించే సంతృప్తిని వారు పెద్ద అవార్డుగా పరిగణించారని గుర్తుచేసారు. ఇలాంటి గర్వకారణమైన ప్రముఖులను గౌరవించుకోవడం ద్వారానే దేశప్రతిష్ట కూడా మరింత ఇనుమడిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అదేవిధంగా 1200 ఏళ్లనాటి గ్రామంలో మినీ రాజ్యాంగ పీఠికను ఈసందర్భంగా ప్రస్తావించారు. తమిళనాడు లోని ఉతిర్మేరూర్ గ్రామంలో 1200 ఏళ్లనాటి మినీ రాజ్యాంగం ఉందని, గ్రామసభను ఎలా నిర్వహించాలి, సభ్యులను ఎలా ఎంపిక చేయాలి అన్నవి వీటిలో పూర్తిగా వివరించిన శిలాశాసనం అక్కడ ఇప్పటికీ దర్శన మిస్తుందన్నారు. అదే విధంగా 12వ శతాబ్దంనాటి బసవేశ్వరుని అనుభవ్‌మండపం కూడా చరిత్రాత్మకమని అన్నారు. స్వేచ్ఛగా చర్చలు జరిగేవని గుర్తుచేసారు. కాక తీయ రాజుల కాలంలోని వరంగల్‌రాజులు కూడా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పశ్చిమదేశంలో భక్తిమార్గాలు దేశ సం స్కృతిని మరింత ప్రతిబింబించేలా చేస్తాయన్నారు. యోగా, చిరుధాన్యాలకున్న ప్రాధాన్య తలను వివరించిన మోడీ మనం చేసిన విస్తృతప్రచారంవల్లనే నేడు అంతర్జాతీయంగాప్రజలు యోగాను అనుపరిస్తున్నారని, ఫిట్‌నెస్ అనేది వారి జీవితాల్లో భాగంగా మారిందన్నారు.

మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



అదేవిధంగా చిరు ధాన్యాలను కూడా భారీ ఎత్తున వినియోగిస్తున్నారన్నారు. వారి ఆహారంలో చిరుధాన్యాలు ఒక భాగం అయ్యాయన్నారు. వీటివల్ల ఇపుడు సన్న చిన్నకారు రైతులకు ఎంతో మేలుజరుగుతున్నదన్నారు. నూడిల్స్,తృణధాన్యాలు, చిరుదాన్యాలనుంచి తయారయిన ఆరోగ్య రసాలు ఇపుడు జి20 వేదికల్లో ప్రదర్శనకు ఉంచుతున్నట్లు మోడీ వివరించారు. రీసైకిల్ అండ్ రీయూజ్ వ్యవస్థలో ఇవేస్ట్ ఇపుడు కీలకంగా మారుతోందన్నారు. ఇ వ్యర్థాలద్వారా 17 రకాల విలువైన ఖనిజాలను వెలికి తీస్తున్నారని, వాటిని విభిన్న పద్ధతుల్లోశుద్ధిచేస్తున్నారన్నారు. వాటిలో బంగారం, వెండి, రాగి, నికెల్ వంటివికూడా ఉన్నాయని గుర్తుచేసారు. కచరేకో కంచన్‌గా నేడు ఇవేస్ట్ మారిందన్నారు. వచ్చేనెల రెండవ తేదీన ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఈ భూములుఇపుడు అంతర్జాతీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయ న్నారు. రానురాను వీటిప్రాధాన్యత పెరిగిందని, స్థానికప్రభుత్వాలు, స్థానిక ప్రజాబృందాలే వీటిని పరిరక్షించడంలో ముందున్నారని, విభిన్నవైవిధ్యాలతో కూడిన ఈ చిత్తడి నేలల పరిరక్షణ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నదన్నారు.



## పాకిస్థాన్‌లో లోయలో పడిన బస్సు, 42మంది మృతి

**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్థాన్ నైరుతిప్రాంతంలో ఓవంతెనపైనుంచి బస్సు లోయలో పడిన ఘటనలో 42మంది మృతి చెందారు. ప్రమాదం అనంతరం బస్సులో మంటలు లేవడంతో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని లస్బెల్లా జిల్లాలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం నుంచి ముగ్గురు సురక్షితంగా బయటపడినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 48మంది ప్రయాణీకులున్నారు. మృతదేహాలను గుర్తించేందుకు డిఎన్ఎ పరీక్షలు చేయిస్తామని లస్బెల్లా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ హమ్జా అంజుమ్ తెలిపారు. బస్సు క్వెట్టా నుంచి కరాచీకి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వంతెనపై ఓ స్తంభాన్ని ఢీకొట్టి లోయలో పడిందని చెబుతున్నారు. అతివేగం కూడా ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు.

# 62మందితో సమాజ్‌వాది జాతీయ కార్యవర్గం

## అధ్యక్షుడుగా అఖిలేష్, ప్రధానకార్యదర్శిగా శివ్‌పాల్ యాదవ్




**లక్నో, జనవరి 29:** సమాజవాది పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. 62మందిసభ్యులున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్‌ను జాతీయ అధ్యక్షుడుగాను, ఆయన మేనమామ శివపాల్ యాదవ్‌ను ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకుంది. ఆదివారం మొత్తం జాతీయ కార్యవర్గాన్ని ప్రకటించారు. 14 మంది ప్రధాన కార్యదర్శుల్లో స్వామిప్రసాద్ మౌర్య, సీనియర్‌నాయకుడు అజామ్‌ఖాన్‌లు కూడా ఉన్నారు. శివపాల్, అఖిలేష్ యాదవ్‌లు 2016లోనే వేరుకుంపట్లు పెట్టుకున్నారు. తర్వాత మైయిన్‌పురి లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా మళ్లీ ఒక్కటి అయ్యారు. పార్టీ వ్యవస్థాపకులు ములాయంసింగ్‌యాదవ్ మరణం తర్వాత జరిగిన ఉప ఎన్నిక సందర్భంగానే ఆయనమళ్లీ అఖిలేష్‌యాదవ్‌ను కలిసారు. 62 మంది సభ్యుల జాతీయ కార్యవర్గాన్ని పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై ప్రకటించింది. 2016లో శివపాల్‌యాదవ్ పార్టీ యుపి యూనిట్ అధ్యక్షుగా పనిచేసారు. ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్‌పై బహిరంగంగానేయుద్ధంప్రకటించారు. దీనితో యుపి కేబినెట్‌నుంచి ఉద్వాసనకు గురయ్యారు. ఆ తర్వాత శివ్‌పాల్‌యాదవ్ ప్రగతిశీల్‌సమాజ్‌వాదిపార్టీ (లోహియా)ను 2018లో స్థాపించారు. ఫిరోజాబాద్ నుంచి తన మేనల్లుడు అక్షయ్‌యాదవ్‌పై పోటీచేసారు. మోయిన్‌పురిలో ఐక్యతా రాగం వినిపించారు. మళ్లీ ఆయనకు పార్టీలో ప్రవేశం కల్పిస్తారని అప్పుడే వినిపించింది. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగాపనిచేసిన మౌర్య బిజెపినుంచి ఎస్‌పిలోకి 2022 యుపి ఎన్నికల సందర్భంగానే వచ్చారు. అంతేకాకుండా ఫాజిల్‌నగర్‌స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఇతర ప్రధాన కార్యదర్శులపరంగా రవిప్రకాష్ వర్మ, మల్‌రామ్‌యాదవ్, విశ్వంబర్‌ప్రసాద్ నిషాద్, అవధేష్‌ప్రసాద్; ఇంద్రజీత్‌సరోజ్, రాంజీలాల్ సుమాన్, లాల్జీవర్మ, రామ్ అచల్ రాజ్‌బర్; జె ఆంథోని, హరేంద్రమాలిక్, నీరజ్‌చౌదరిలున్నారు. అఖిలేష్ జాతీయ అధ్యక్షుడుగానే కొనసాగుతారు. కిరణ్మయినందా జాతీయ ఉపాధ్యక్షులుగాను, రామ్‌గోపాల్‌యాదవ్ జాతీయ ప్రధాన ప్రత్యేకకార్యదర్శిగాను కొనసాగుతారు. సుదీప్ రంజన్‌సేన్ పార్టీ కోశాధికారిగా ఉంటారు. అలాగే 19 మంది జాతీయ కార్యదర్శులుంటారు. వారిలో మధు గుప్తా, కమల్ అఖ్తర్, రాజేంద్రచౌదరి, రాజీవ్‌రాయ్, అభిషేక్‌మిశ్రాలుంటారు. జయాబచ్చన్, అబూసిమ్ అజ్మి, రామ్‌గోవింద్‌చౌదరి, పవన్‌పాండే, లీలావతి కుష్వాహ్, ఉజ్వల్‌రమణ్‌సింగ్, అక్షయ్‌యాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, రాజ్‌కుమార్‌మిశ్రాలు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

## ఆస్పత్రిపై ఉక్రెయిన్ రాకెట్ దాడి, 14మంది మృతి



**మాస్కో, జనవరి 29:**ఉక్రెయిన్ జరిపిన రాకెట్‌దాడిలో 14మంది చనిపో యారని రష్యా రక్షణశాఖ వెల్లడించింది. లుగాన్స్క్ పీపుల్స్ రిపబ్లిక్‌లోని ఓ ఆస్పత్రిపై ఈదాడి జరిగిందని తెలిపింది. అమెరికాలో తయారైన హిమార్స్ రాకెట్ లాంఛర్లతో ఈ దాడి జరిపినట్లు పేర్కొంది. భారీగా పేలుడు పదార్థా లున్న రాకెట్లను ఉపయోగించడంతో ఆస్పత్రిలోని రోగులు, వైద్య సిబ్బందిలో మరో 24మంది గాయపడ్డారని రష్యా తెలిపింది.

**మూడో ప్రపంచ యుద్ధం వస్తే మిగిలేది బూడిదే : మరోసారి హెచ్చరించిన రష్యా**

మూడో ప్రపంచమనేది వస్తే అది యుద్ధ ట్యాంకులతోనో, విమానాలతోనో మొదలు కాదని, అదే జరిగితే ప్రపంచంలోని ప్రతిదీ బూడిదవుతుందని రష్యా భద్రతామండలి డిప్యూటీ చైర్మన్ మెద్వెదేవ్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తున్న దేశాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన టెలిగ్రాం అకౌంట్‌లో మెద్వెదేవ్ ఈ హెచ్చరికల్ని పోస్ట్ చేశారు. ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో చేసిన ప్రకటనను ఉటంకిస్తూ మెద్వెదేవ్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. రష్యా యుద్ధ ట్యాంకులు కీవ్‌నుగానీ, యూరప్ సరిహద్దుల్నిగానీ చేరుకుంటే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందని అంతకుముందు గైడో వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలకు కౌంటర్‌గానే మెద్వెదేవ్ తాజా వ్యాఖ్యలు చేశారన్నది గమనార్హం.

# హురియత్ కేంద్రకార్యాలయానికి ఎన్ఐఎ సీల్!



**శ్రీనగర్, జనవరి 29:** జాతీయ చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద శ్రీనగర్‌లో ఉన్న హురియత్ కేంద్ర కార్యాలయాన్ని ఎన్ఐఎ అధికారులు ఆదివారం సీల్‌వేసారు. ఢిల్లీకోర్టు యుఎపిఎ పరిధిలో ఈ కార్యాలయం జప్తునకు ఆదేశించడంతో ఎన్ఐఎ అధికారుల బృందం వెనువెంటనే శ్రీనగర్‌చేరుకుని సీల్ వేసింది. అంతేకాకుండా రాజ్‌బాగ్‌లోని బహుళ అంతస్తుల భవనంలో ఉన్న కేంద్రకార్యాలయం ముందుభాగంలో ఎన్ఐఎ బృందం ఒక నోటీసును అంటించింది. ఉగ్రనిధుల సమీకరణ, సాయం అభియోగాలపై ఎన్ఐఎ అధికారులు నమోదుచేసినకేసుల్లో అన్ని వేర్పాటువాద సంస్థల కూటమి హురియత్ కాన్ఫరెన్స్ కేంద్ర కార్యాలయాన్ని ముందు సీల్‌చేయాలని ఎన్ఐఎ అధికారులు భావించారు. ఇందులోభాగంగానే ఢిల్లీ కోర్టును సంప్రదించి కేసు విచారణలోభాగంగా ఈ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. శ్రీనగర్ ప్రధాన కార్యాలయంలోని గేటుకు ఒక జప్తు నోటీసును అంటించారు. 2017 జులై 24వ తేదీ అరెస్టు చేసిన నయీమ్‌ఖాన్ దేశీయంగాను, విదేశాలనుంచి వివిధ మార్గాల్లో నిధులు సమీకరించారని, విరాళాలు వసూలు చేసారని హవాలా మార్గంలోకూడా వేర్పాటువాదుల కోసం ఆందోళనకోసం ఉగ్రవాద కార్యకలాపాలకోసం నిధులు సమీకరించినట్లు ఎన్ఐఎ అభియోగాలు నమోదుచేసింది. మహ్మద్ హాఫీజ్‌సయీద్ ఇతరులకేసులకు సంబంధించి కూడా ఇలాంటికేసులే నమోదయ్యాయి. అయితే నయీమ్‌ఖాన్‌కు సంబధించి పూర్తి ఆధారాలున్నాయని తేల్చింది. ఎన్ఐఎ హురియత్ ఇతర మిలిటెంట్ సంస్థల నిధుల సమీకరణ కార్యకలాపాలను దర్యాప్తుచేస్తోంది. 1993లో స్థాపించిన హురియత్ కాన్ఫరెన్స్ 26 వేర్పాటు వాద సంస్థలకూటమిగా ఏర్పడింది. 2019 ఆగస్టునుంచి ఈ హురియత్ కార్య కలాపాలు నిలిచిపోయాయి. అంతేకాకుండా కార్యాల యాన్ని కూడా మూసివేసారు. హురియత్‌కాన్ఫరెన్స్ వ్యూహాత్మక నిరసనలకు దిగుతూనే సెక్యూరిటీ దళాలపై రాళ్లు రువ్వడం, నిరుద్యోగ యువ తను రిక్రూట్‌చేసుకుని వారిని చట్టవ్యతిరేక కార్యకలాపాలవైపు ప్రోత్సహించడం,ఉగ్ర కార్యక లాపాలవైపు ప్రోత్సహించడం, భారత ప్రభుత్వంపై పాత జమ్ము కాశ్మీర్‌వైపు నుంచి యుద్ధం ప్రకటించడం వంటిచర్యలు చేపట్టిందని వీటికి హురియత్ ఆజ్యం పోసిందని కేంద్ర స్థావరంగా నిలిచిందని ఎన్ఐఎ వాదించింది. ఐపిసి, యుఎపిఎ చట్టాలకింద పాకిస్థాన్ కేంద్రంగా ఉన్న హాఫీజ్, ఎపిహెచ్‌సి సభ్యులు, నిషేధిత మిలిటెంట్‌సంస్థలు హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తాయిబా వంటి సంస్థలనుంచి నిధులు సమీకరణ, నిధుల అందచేత కూడా చేపట్టినట్లు కేసులు నమోదుచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వీరు ఉగ్రకార్యకలాపాలకు ఊతం ఇచ్చారని చెపుతూనే యుఎపిఎ చట్టంలో సెక్షన్ 33 (1)కింద హురియత్ ఆస్తుల జప్తునకు కూడా చర్యలు తీసుకుంది.

## ఢిల్లీకి ఖలిస్థాన్ సంస్థల నుంచి ముప్పు

### ఇంటెలిజెన్స్‌వర్గాల నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 29:** దేశ రాజధాని ఢిల్లీకి ఖలిస్థాన్ ఉగ్రవాద సంస్థల నుంచి ముప్పు ఉన్నదని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఉగ్ర సంస్థలకు చెందిన స్లీపర్ సెల్స్ చురుగ్గా పని చేస్తున్నాయని ఇంటెలిజెన్స్ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఢిల్లీలోని చాలా చోట్ల ఖలిస్థాన్ అనుకూల పెయింటింగ్‌లు, గోడలపై రాతలు కనిపిస్తున్నాయి. వికాస్‌పురి, జనక్‌పురి,పశ్చిమ్ విహార్, పీరాగర్హి, పశ్చిమ ఢిల్లీలోని ఇతర ప్రాంతాల్లో ఇలాంటి రాతలు కనిపించగా పోలీసులు తొలగించారు. రిపబ్లిక్ డే రోజున ఢిల్లీలోని చాలాచోట్ల ఖలిస్థాన్ పోస్టర్లు వెలిశాయి. సిక్ ఫర్ జస్టిస్, ఖలిస్థానీ జిందాబాద్, రెఫరెండం 2020 నినాదాలతో ఇవి ఉన్నాయి. వీటిని అంటించినవారిని ఇప్పటివరకు గుర్తించలేదు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఆ మార్గాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచి, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముందు సిక్ ఫర్ జస్టిస్(ఎస్ఎఫ్‌జె)కు చెందిన గురుపత్వంత్‌సింగ్ విడుదల చేసిన వీడియో కలకలం సృష్టించింది. రిపబ్లిక్ డే రోజున ఉగ్రదాడులకు పాల్పడ్తామని ఆ వీడియోలో హెచ్చరించారు. జనవరి 26న ఇళ్లల్లోనే ఉండండి. లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఢిల్లీనే మా లక్ష్యం. అదే రోజున ఖలిస్థాన్ జెండాను ఆవిష్కరిస్తాం అని గురుపత్వంత్‌సింగ్ ఆ వీడియోలో హెచ్చరించాడు.


## ఒక్కరోజులో కరోనా కేసులు 109, మృతి ఒకరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,82,639

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 109 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు, ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,639కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50, 057మంది కోలుకోగా 1842 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,120కి చేరగా, 79,88,619 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,632కి చేరింది. అందులో 67,56,874మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,861 చేరింది.అందులో 40,32,371మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,647కి చేరింది. అందులో 35, 56,549 మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

## పాకిస్థాన్‌లో ఘాటెక్కిన ఉల్లి

### కరాచీలో కిలో ధర రూ.250



**కరాచీ, జనవరి 29:** పాకిస్థాన్‌లో ఉల్లిధర ఘాటెక్కింది. కరాచీలో ఉల్లిగడ్డలు కిలో ధర రూ.250కి చేరింది. దేశంలోని మిగతా ప్రాంతాల్లో ఉల్లి కిలో ధర రూ. 200 నుంచి రూ.320 వరకూ ఉన్నదని ఆ దేశ మీడియా కథనంలో పేర్కొన్నారు. సింధు, బలూచిస్తాన్ నుంచి సరఫరాలు తగ్గిపోవడం, దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై పన్నుల భారం అధికంకావడం వల్లే ఉల్లిధర అనూహ్యంగా పెరిగిందని మార్కెట్ వర్గాలు తెలిపాయి. అక్కడి సెన్సిటివ్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం జనవర్ 26తో ముగిసిన వారంలో ఉల్లి కిలో ధర జాతీయసగటు రూ.200 నుంచి 320. జనవరి 5తో ముగిసిన వారంలో సగటు ధర రూ.180 నుంచి రూ.280గా నమోదైంది. ఇస్లామాబాద్‌లో ఈ ధర రూ.260 నుంచి రూ.320గా నమోదైంది.దిగుమతి చేసుకునే ఉల్లిగడ్డలపై గతేడాది డిసెంబర్ 31 వరకూ ఎలాంటి పన్నులూ లేవని, ఇప్పుడు కిలోకు రూ.18 నుంచి రూ.20 వరకు పన్ను రూపంలోనే చెల్లించాల్సి వస్తోందని పాకిస్థాన్ ఎక్స్‌పోర్టర్స్, ఇంపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్ అహ్మద్ తెలిపారు.పంట దిగుబడి తగినంత లేకపోవడంతో అఫ్ఘానిస్థాన్, ఇరాన్‌ల నుంచి ఉల్లి సరఫరాలు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈజిప్టు, టర్కీ,చైనా, దుబాయ్ నుంచి వచ్చే ఉల్లి దిగుమతులపై ఆధారప డుతున్నామని ఆయన తెలిపారు. జాతీయ డిమాండ్ నెలకు 150,000 టన్నులు కాగా, బలూచిస్థాన్, సింధు రాష్ట్రాల నుంచి 25,000 నుంచి 30,000 టన్నులమేరకే ఉల్లి దిగుమతి అవుతోందని ఆయన తెలిపారు. ధర తగ్గాలంటే కనీసం నెలకు లక్ష టన్నుల ఉల్లి సరఫరా జరగాలని ఆయన పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా పూర్ణా-తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 29 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే పూర్ణా-తిరుపతి-పూర్ణాల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07607 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఫిబ్రవరి 06, 13, 20, 27 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12:40 గంటలకు పూర్ణానుంచి బయల్దేరి, నాందేడ్ 1:10/15, ముద్ఖేడ్ 01:58/2:00, ధర్మాబాద్ 02:50/51, బాసర్ 3:00/01, నిజామాబాద్ 3:20/22, కామారెడ్డి 04:10/12, మేడ్చల్ 05:30/31, సికింద్రాబాద్ సాయంత్రం 6:35/50, నల్గొండ రాత్రి 8:39/50, మిర్యాలగూడ 08:58/59, నడికూడి 9:29/30, సత్తెనపల్లి 10:09/10, గుంటూరు 11:00/05, తెనాలి 11:55/57, బోపట్ల అర్ధరాత్రి 12:38/40, ఒంగోలు 1:38/40, నెల్లూరు 03:25/27, గూడూరు 04:20/22, శ్రీకాళహస్తి 06:19/20, రేణిగుంట 6:58/7:00, తిరుపతికి మంగళవారం ఉదయం 7:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఫిబ్రవరి 07, 14, 21, 28 తేదీల్లో ప్రతి మంగళవారం రాత్రి 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుంట 8:28/30, శ్రీకాళహస్తి 8:54/55, గూడూరు 9:48/50, నెల్లూరు 10:40/42, ఒంగోలు అర్ధరాత్రి 12:10/12, బాపట్ల 01:18/20, తెనాలి 02:00/02, గుంటూరు 02:30/35, సత్తెనపల్లి 3:05/06, నడికూడి 4:00/01, మిర్యాలగూడ 04:50/51, నల్గొండ 05:25/27, సికింద్రాబాద్ ఉదయం 07:30/50, మేడ్చల్ 08:30/31, కామారెడ్డి 10:00/02, నిజామాబాద్ 11:00/02, బాసర 12:00/02, ధర్మాబాద్ 12:00/02, ధర్మాబాద్ 12:20/21, నాందేడ్ 02:00/10, పూర్ణాకు బుధవారం మధ్యాహ్నం 03:10 గటలకు చేరుకుంటుంది.

## ఎల్ఎసి సమీపంలో వ్యూహాత్మక రహదారి నిర్మాణం ప్రారంభం

### రెండేళ్లలో పూర్తి కానున్న ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ, జనవరి 29:** చైనాతో సరిహద్దుగా భావించే వాస్తవాధీన రేఖ(ఎల్ఎసి) సమీపంలోని తూర్పు లద్దాఖ్ ప్రాంతంలో భారత్ సరికొత్త రహదారి నిర్మాణం చేపట్టింది. ఈ రహదారి నిర్మాణంతో పాంగాంగ్ సరస్సు దక్షిణ ప్రాంతంలోని చుషుల్‌కు, తూర్పు లద్దాఖ్‌లోని దెమ్‌చోక్‌కూ మధ్య అనుసంధానం ఏర్పడుతుంది. ఈ ప్రాంతాల్ని కలిపే 135 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. ఇది టిబెట్ నుంచి వచ్చే శరణార్థులు మన దేశానికి చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. ఇటీవల ప్రారంభమైన ఈ రహదారి నిర్మాణ పనులు రెండేళ్లలో పూర్తి కానున్నాయి. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ దీని నిర్మాణ పనులను చేపట్టింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా లోమా ప్రాంతంలోని సింధూ నదిపై ఉన్న ఇనుప వంతెనను తొలగించి కాంక్రీట్ వంతెన నిర్మించనున్నారు. చైనాతో సరిహద్దు వివాదం జరిగిన ప్రాంతానికి భారీ ట్యాంకులను ఈ రహదారి ద్వారా తరలించే అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం చుషూల్ నుంచి ఉన్న రోడ్డు లోమా వంతెన మీదుగా వెళ్తుంది. అయితే, ఈ మార్గం తరచూ మట్టి లేదా ఇసుకలో కూరుకుపోతుంది. దాంతో,దాదాపు మట్టిరోడ్డుపైనే ప్రయాణించాల్సి ఉంటుంది. ఇప్పుడు చేపట్టిన రహదారి పనులు పూర్తయితే చుషూల్..దెమ్‌చోక్ మార్గంలో ఎల్ఎసి వెంట మౌలిక వసతులు మెరుగవుతాయని లద్దాఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ తాషీ గ్యాల్సన్ తెలిపారు.

## 2025లో అమెరికా..చైనా మధ్య యుద్ధం?

### అమెరికా సీనియర్ సైనికాధికారి జనరల్ మైక్‌మినిహాన్

**వాషింగ్టన్, జనవరి 29:** అమెరికా, చైనా మధ్య 2025లో యుద్ధం తలెత్తే అవకాశమున్నదని యుఎస్ ఎయిర్ మొబిలిటీ కమాండ్(ఎఎంసి) చీఫ్ జనరల్ మైక్ మినిహాన్ అంచనా వేశారు. ఎఎంసిలో 50,000మంది సిబ్బంది పని చేస్తున్నారు. 500 విమానాలున్నాయి. సైనిక దళాలకు సంబంధించిన రవాణా, ఇంధన సరఫరాను ఈ కమాండ్ పర్యవేక్షిస్తుంది. ఇండో..పసిఫిక్ ప్రాంతంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఈ రెండు దేశాలు ఇటీవల ఒకరికొకరు హెచ్చరికలు జారీ చేసుకున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో తరచూ ఈ రెండు దేశాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల పరిస్థితిని చూశాం. తైవాన్‌ను తమ దేశంలో ఒక భాగంగా చైనా చెబుతోంది. తైవాన్‌ను తమ నుంచి ఎవరూ వేరు చేయలేరంటూ పరోక్షంగా అమెరికాను హెచ్చరిస్తూ వస్తోంది. తైవాన్‌లో 2024లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే 2025లో అమెరికా, చైనా మధ్య యుద్ధం జరిగే అవకాశమున్నదని జనరల్ మైక్ మినిహాన్ అంచనా వేసి ఉంటారు. తైవాన్ విషయంలో ముందుకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఇప్పటికే తమ సైన్యాన్ని ఆదేశించారు. ఆ దిశగా తీసుకుంటున్న చర్యల్ని తనకు ఫిబ్రవరి 28 వరకెల్లా నివేదించాలని జిన్‌పింగ్ ఆదేశించారు. చైనా సన్నద్ధతపై అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ గత నెల స్పందించారు. తైవాన్ జలసంధి వద్ద చైనా తమ సైనిక కార్యకలాపాలను ముమ్మరం చేస్తోందని తాము అనుమానిస్తున్నామన్నారు. తైవాన్ ఆక్రమణకు చైనా సిద్ధమవుతోందనడానికి దానిని ఓ సంకేతంగా భావిస్తామన్నారు. అయితే, అమెరికా, చైనాల మధ్య యుద్ధం విషయంలో తన అంచనాలు తప్పయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని జనరల్ మైక్ మినిహాన్ అన్నారు. మరోవైపు మినిహాన్ వ్యాఖ్యల్ని అమెరికా రక్షణశాఖ అభిప్రాయంగా తీసుకోవద్దని ఆ దేశ ఉన్నతాధికారి ఒకరు స్పష్టం చేశారు.


## ప్రపంచదేశాల్లో 67.48 కోట్లకు చేరిన కరోనా కేసులు

### 67.59 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జనవరి 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి ఇప్పటికీ ఎక్కడా తగ్గలేదు. చిన్నచిన్న దేశాల్లో వెలుగులోకి వస్తున్న ఉపవేరియంట్లు మరింత భయపెడుతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.59 లక్షలమంది చనిపోయారు. మరో 42,237 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.61కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.11కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.47 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.04 లక్షలమంది చనిపోయారు. మరో 6556 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.03కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.89 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.32 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.95 లక్షలమందిచనిపోయారు. మరో 8796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.81 కోట్లకుపైగా నమోదుకాగామరో 34.87లక్షలమందిఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.25 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదు కాగా వారిలో 15.27 లక్షలమందిచనిపోయారు. మరో 16,022 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.47 లక్షలమందిచనిపోయారు. మరో 10,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తంకరోనా కేసులు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,487 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,55,808 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 25,205 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,47,485 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు పంపించాయి.

## పాకిస్థాన్‌లో భారీ భూకంపం

### 6.3 తీవ్రత, పలు ప్రాంతాల్లో ప్రకంపనలు



**ఇస్లామాబాద్, జనవరి 29:** పాకిస్థాన్‌ను భారీ భూకంపం కుదిపేసింది. దేశ రాజధాని ఇస్లామాబాద్‌తోపాటు పంజాబ్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రాంతాలు భూకంపం ధాటికి కదిలిపోయాయి. భూకంపలేఖినిపై దీని తీవ్రత 6.3గా నమోదైంది. తజకిస్థాన్ సమీపంలో 150 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ తెలిపింది. ఆదివారం మధ్యాహ్నం 12.54 నిమిషాలకు భూప్రకంపనలు మొదలయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఈ భూకంపం ప్రభావం రావల్పిండి, ముర్రీ, ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా, పెషావర్‌లలో కనిపించిందని పాక్ మీడియా పేర్కొంది. ఈ భూకంపం ప్రభావం ఇరాన్, భారత్‌లోని సరిహద్దు ప్రాంతాల్లోనూ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రాణ, ఆస్తి నష్టం గురించి సమాచారం తెలియా ల్సి ఉంది. 2005లో పాక్‌ను భారీ భూకంపం కుదిపేయగా దాదాపు 74వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

## థర్మల్ పవర్ కార్పొరేషన్‌కు రూ.4,854 కోట్ల లాభం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,854.36 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని సంపాదించింది. ఈ డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ఈ నికర లాభం ఆర్జించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. క్రితం సంవత్సరంతో పోలిస్తే ఇది దాదాపు 5 శాతం ఎక్కువ. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 4,626.11 కోట్ల రూపాయలుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో ఎన్టీపీసీకి వచ్చిన మొత్తం ఆదాయం 33,783.62 కోట్ల రూపాయల నుండి 44,989.21 కోట్ల రూపాయలకు పెరిగింది. కాగా 2022 సంవత్సరం ఏప్రిల్ నుండి డిసెంబరు నెల వరకు కంపెనీ సగటు విద్యుత్ టారిఫ్ ఏది క్రితం యూనిట్‌కు 3.95 రూపాయలతో పోలిస్తే 4.96 రూపాయలుగా ఉంది.



## శ్రీనగర్‌లో భారత్ జోడోయాత్ర.. పాల్గొన్న పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి శ్రీనగర్ వెళ్లారు. భారత్ జోడో పాదయాత్ర ముగింపు సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్ వద్ద భారత్ జూడో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రేవంత్‌రెడ్డితోపాటు సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే సీతక్క, టిపిసిసి నాయకులు చామల కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు. దీంతోపాటు సోమవారం ఉదయం గాంధీభవన్‌లో సైతం పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. గాంధీభవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణతోపాటు మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీకి నివాళులు అర్పించనున్నారు.


### ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మార్కుల అంశంపై
## ప్రభుత్వ సానుకూల నిర్ణయం.. బిజెవైఎం పోరాట విజయం
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో మల్టిపుల్ జవాబులున్న ప్రశ్నలకు మార్కులు కలపాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బిజెవైఎం కార్యకర్తలు, ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల పోరాట విజయం అన్నారు. హైకోర్టు ఆదేశాల అమలు కోసం పోరాడితే తప్ప స్పందించని నియంత ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగడం దురదృష్టకరం అన్నారు. 317 జిఓను సైతం సవరించి స్థానికత ఆధారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టింగ్ ఇవ్వా లన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లున్న స్కూల్ అసిస్టెంట్‌లకు మాత్రమే స్పౌజ్ బదలీలను వర్తింపచేయడం అన్యాయం అన్నారు. స్కూల్ అసిస్టెంట్‌లతో పాటు ఎస్‌జిటి టీచర్లకు సైతం స్పౌజ్ బదిలీల్లో అవకాశం కల్పించాలన్నారు.

## తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు ఎల్లవేళలా అండదండలు
### ఎన్ఎయుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూరి

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో అవక తవకలపై అభ్యర్థులు పోరాటానికి ఎన్ఎస్‌యుఐ అండగా నిలిచిందని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూరి అన్నారు. తమ పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిన టిఎస్‌ఎల్ పిఆర్‌బి మార్కులు కలిపిం దన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై అభ్యర్థుల న్యాయపోరాటానికి దిగివచ్చిన టిఎస్‌ఎల్‌పిఆర్‌బి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. తమ పోరాటం ఆగేది లేదన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షల్లో జరిగిన అవకతవ కలపై ముఖ్యంగా లాంగ్‌జంప్ విషయంలో అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఆటోను ఢీకొన్న కారు.. ఒకరు మృతి



ప్రమాదం జరిగిన స్థలంలో బోల్తాపడిన ఆటో

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నేరడిగొండ మండలంలోని బోరిగాం రోడ్డువద్ద గల జాతీయ రహదారిపై ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు. మరో ఇద్దరు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరడిగొండ నుంచి వాంకిడి గ్రామానికి వెళ్తున్న ఆటోను వెనక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. ఆటోలో ఉన్న షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఉన్నారు. ఆటోలో ఉన్న మరో ఇద్దరు ప్రయాణీకులు రాజ్‌కుమార్, ఈశ్వర్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానిక ఎస్సై సాయన్న సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం నిర్మల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి అనీల్ జాదవ్ అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## విద్యుత్ కోతలతో రైతుల మెరుపు ధర్నా

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌ను కోతలు పెడుతుండడంతో సాగు నీరు అందక పంటలు ఎండి పోతున్నాయని వివిధ జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం వరంగల్ జిల్లాలోని రైతులు మెరుపు ధర్నాకు దిగారు. జిల్లాలోని నెక్కొండ మండలం అలంఖాని పేట గ్రామంలో వ్యవసాయానికి సరఫరా చేస్తున్న కరెంటును ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని ఆగ్రహించిన రైతులు విద్యుత్ కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వం 24 గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నామని చెబుతున్నా, అధికారులు వాటిని అమలు చేయడం లేదని మండిపడ్డారు. గ్రామంలో కనీసం 10 నిముషాలకు ఒకసారి కరెంట్ పోతోందని, ఇందువల్ల పంటల పొలాలకు తడులు అందక ఎండిపోతుండగా, మరోపక్క మోటార్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ధర్నాతో కేసముద్రం-నెక్కొండ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

# జాతీయస్థాయి నేతలొస్తున్నారు.. సౌకర్యాలపై శ్రద్ధ పెట్టండి

● నాందేడ్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పనులను అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, బోధన్ ఎమ్మెల్యే షకీల్, టీఎస్ఐడిసి చైర్మన్ గ్యాదరి బాలమల్లు, పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సభాస్థలితోపాటు పార్కింగ్ ప్రదేశాలు, బారికేడ్లు, ఇతర పనుల ప్రగతిని పర్యవేక్షించారు. సిఎం కెసిఆర్‌తోపాటు జాతీయస్థాయి నేతలు వస్తున్నందున ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సభా ప్రాంగణానికి చేరుకునే మార్గాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంద్రకరణ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలా మంది బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతు న్నారన్నారు. ఫిబ్రవరి 5న నిర్వహించనున్న సభలో సిఎం కెసిఆర్ సమక్షంలో మహారాష్ట్రకు చెందిన రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాలకు చెందిన వారు బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు సూచనప్రాయంగా వెల్లడించారు. అదేవిధంగా మహారాష్ట్ర ప్రజలు సైతం తెలంగాణ మోడల్ తరహా పాలన కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జాతీయ స్థాయిలో రానున్న రోజుల్లో జరగబోయే ఎన్నికలకు తమ పార్టీ సమాయత్తం అవుతుందన్నారు. భావసారూప్యత కలిగిన వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు, సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు.

### ప్రతిపౌరుడు దేశభక్తితోపాటు
# సనాతన ధర్మాన్ని ఆచరించాలి

● నమో మిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రతి పౌరుడు దేశభక్తితోపాటు సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని నమోమిషన్ వందే గోమాతరం నేషనల్ ప్రెసిడెంట్ పెరిక సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైతిక విలువలు అలవరుచుకుని సర్వేజనా సుఖినోభవంతు అనే ఉపనిషత్తు వ్యాఖ్యలను ఆచరణలో పెట్టాలని అఖిల భారత హిందూ మహాసభ పిలుపునిచ్చిందని తెలిపారు. అఖిల భారత హిందూ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన పీఠాధిపతుల సమావేశంలో నిర్ణయించిన తీర్మానా లను సురేష్ వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో విదేశీ, పాశ్యాత్య వ్యామోహంతో హిందు వులలో ఏర్పడిన నిర్లక్ష్యవైఖరితో హిందూ ధర్మానికి విఘాతం కలుగుతోందని మహాసభ అభిప్రాయం వ్యక్తం చేసిందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, గుడిగోపురాలను, నాగరికతను కాపాడుకోవడంతో రోజురోజుకు వెనుకబడుతున్నామని ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపారు. ధర్మాని రక్షించండి ధర్మం మిమ్మల్ని రక్షిస్తుం దన్నది విస్తృతంగా ప్రచారం చేయాల న్నారు. మన సంస్కృతికి మూలాధారమైన గుడిగోపురాలు ధర్మరక్షణ కోసం అనేక కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ మహాసభ ధర్మచార్య సంస్థాన్ ప్రధాన కార్యదర్శి శ్రీయోగి పీఠం యోగి అతిద్వేశ్వరానంద పర్వత స్వామీజి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రిదండి శ్రీనివాసవ్రతధార జీయర్, రామాయణం దాసస్వామిజీ, త్రిదండి కరపత్రి మహారాజ్‌తోపాటు దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల పీఠాధిపతులు పాల్గొన్నారు.

## జనవనరుల దోపిడీపై ఢిల్లీలో నేడు టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం దీక్ష

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** విభజన హామీలు, కృష్ణానదీ జలాల సమస్యలపై ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం మౌనదీక్ష చేపడుతున్నారు. సోమవారం ఢిల్లీలో జంతర్ మంతర్‌వద్ద దీక్ష చేపడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న జలవనరుల దోపిడిపై ఈ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈనెల 31న కాన్సిట్యూషన్ క్లబ్‌లో కెసిఆర్ పాలనపై సెమినార్ ఉంటుందన్నారు. యోగేంద్ర యాదవ్ వంటి వక్తలు కెసిఆర్ పాలనపై మిగిల్చిన నష్టంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారన్నారు. పబ్లిక్ రంగ సంస్థలు, రాష్ట్ర స్థాయి సంస్థల విభజన ఇంకా జరగలేదని, విభజన చట్టంలోని 10వ షెడ్యూల్‌లో కీలక అంశాలు ఉన్నాయన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా వాటిపై దృష్టి పెట్టలేదన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు, పారిశ్రామిక రాయితీలను రాష్ట్ర ప్రభుత్వం అడగకపోవడంతో కేంద్రం పట్టించుకోలేదన్నారు. రెండు రాష్ట్రాల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఏ అంశం కూడా అమలు కాలేదని కోదండరాం అన్నారు. కృష్ణానదీ జలాల్లో 170 టిఎంసిల నీరు మాత్రమే తెలంగాణకు దక్కిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటి వాటాతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం అసాధ్యం అన్నారు.

## సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి
### పార్టీని బలోపేతం చేయాలి
### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి

గురువారెడ్డి భవన్‌లో అదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మేధావులపైన కుట్ర కేసులు పెడుతుందన్నారు. బిజెపి హయాంలో ప్రాథమిక హక్కులు కూడా దక్కకుండా పోతున్నాయన్నారు. దేశ సంపదను కొంత మంది గుప్పెట్లో ప్రధాని మోడీ దాచిపెడుతుండడంతో కార్పొరేట్ రంగం నిర్వీర్యమై 20 కోట్ల మంది వలస కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దేశంలో కోట్లా మంది ప్రజలు ఉపాధి కరువై ,విద్య వైద్యం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కెసిఅర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాన్నారు. పాలక ప్రభుత్వాలపై ఎప్పటికప్పుడు పోరాటలు చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే సీపీఐ ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్య వర్గ సభ్యులు వెల్పుల బాలమల్లు, యెడల వనేష్, కనుకంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు ప్రాధాన్యత ఇవ్వని బ్యాంకులు

> అన్ని రుణాలు రూ.6,43,750 కోట్లు
> యాసంగిలో ఇచ్చింది రూ.13 వేల కోట్లే
> రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదిక

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయానికి బ్యాంకులు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అభివృద్ధి పనులకే ఎక్కువ రుణాలు ఇస్తుండగా, వ్యవసాయానికి తక్కువగా ఉంది. జిల్లాలన్నింటిలో వివిధ రంగాలకు అన్ని బ్యాంకులు ఇచ్చిన రుణాల మొత్తం 6,43,750 కోట్ల రూపాయలుగా లెక్క తేలింది. అయితే యాసంగి సీజనులో 21 వేల కోట్ల రూపాయల మేర పంట రుణాలు ఇవ్వాలనే లక్ష్యానికి గాను దాదాపు 90 శాతంకు పైగా ఈ సీజనులో సాగు కాగా, రైతులకు బ్యాంకులు ఇచ్చింది మాత్రం 13 వేల కోట్ల రూపాయలుగానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో పరిశ్రమలు, స్వయం ఉపాధి యూనిట్లు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు రుణాల పంపిణీ ఎక్కువగా ఉంది. ఈ మేరకు ప్రస్తుత యాసంగి సీజనుతో పాటు, 2022-23 ఆర్థిక సంవత్సరంలోని తొలి త్రైమాసికానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ నివేదికను తాజాగా ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం రుణాలు డిపాజిట్ల నిష్పత్తి రాష్ట్ర సగటు తెలంగాణలో 100 శాతంగా నమోదైంది. జాతీయ సగటుకు ఇది 74 శాతంగా ఉంది. కానీ జాతీయ సగటు కన్నా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తక్కువగా రుణాలు పంపిణీ చేశాయి. రంగారెడ్డి జిల్లాలో 68 శాతం, మేడ్చల్‌లో 70 శాతం తక్కువగా రుణాలు పంపిణీ చేసినట్లు నివేదికలో వెల్లడైంది. రాష్ట్రంలో కెల్లా అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలో డిపాజిట్లతో రుణాలు పోల్చితే 222 శాతం, మహబూబాబాద్ జిల్లాలో 194 శాతం, నల్లగొండ జిల్లాలో 189 శాతం మేర అధికంగా రుణాలు ఇచ్చాయి. ఇదే సమయంలో రాష్ట్రంలోనే అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 35,496 కోట్ల రూపాయల మేర జిల్లాలోని అన్ని బ్యాంకుల్లో డిపాజిట్లు ఉండగా, రుణాలు మాత్రం 68 శాతం చొప్పున 23,984 కోట్ల రూపాయలుగా ఉంది. అదేవిధంగా సొమ్ము ఎంత ఉందనే లెక్కలను పరిశీలిస్తే అత్యల్పంగా ములుగు జిల్లాలో 27 బ్యాంకుల్లో 861 కోట్ల రూపాయల డిపాజిట్లుగా ఉండగా, 1,025 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చారు. అత్యధికంగా హైదరాబాద్‌లోని 1,210 బ్యాంకుల్లో 3,70,356 కోట్ల రూపాయల మేర డిపాజిట్లు ఉండగా, అంతకన్నా ఎక్కువగా 3,79,026 కోట్ల రూపాయలను రుణా లుగా పంపిణీ చేశాయి. ఇక రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న డిపాజిట్లలో 63 శాతం కేవలం 3 జిల్లాల్లోనే ఉండటం విశేషం. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లోని బ్యాంకుల్లో భారీగా డిపాజిట్లు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,582 వివిధ బ్యాంకు శాఖలు ఉండగా, వీటిల్లో డిపాజిట్లుగా 6,40,566 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఈ డిపాజిట్లలో కేవలం ఈ మూడు జిల్లాల్లోనే 63.7 శాతం డిపాజిట్ల సొమ్ము ఉండటం గమనార్హం.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 29:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటివ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,41,494పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 2504 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,92,747మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,363మంది కోలుకోగా (99.51 శాతం) ఆదివారం ఇద్దరు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 20కు చేరింది. ఆదివారం జిహెచ్‌ఎంసి పరిధిలో ఒక్క పాజిటీవ్ కేసు నమోదు అయ్యింది.


# వైద్యం అందని రోగుల అవస్థలు మీకు కనిపించడం లేదా?

> వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుపై
> వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజం

**హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైద్య అందక రోగులు పడుతున్న అవస్థలు, ఆర్తనాదాలు మీకు కనిపించడం లేదా? అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండి పడ్డారు. ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అన్నట్లు ఉందని ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు విడుదల చేసిన హెల్త్ రిపోర్టు అన్నారు. అబద్దాలు అతికినట్లు చెప్పినా అవి నిజాలు అయిపోవు మంత్రి అన్నారు. పరికరాలు సమకూర్చినం, భవనాలు కట్టినం అన్ని గొప్పలు చెప్తే సరిపోతుందా అన్నారు. పిహెచ్‌సి నుంచి జిల్లా ఆసుపత్రి వరకు వస్తున్న రోగుల సంఖ్య ఎంత? వారికి వైద్య అందిస్తున్న సిబ్బంది ఎంత అన్నారు. వైద్యం అందక రోగుల అర్థనాదాలు మీకు కనిపించవు అన్నారు. సర్కారు దవాఖానాలో వైద్యం అందక చచ్చే చావులు కనిపించవు అన్నారు. మెటర్నిటీ మరణాలను ఆపలేని మీ ప్రభుత్వం, మెరుగైన వైద్యంలో తెలంగాణ నెంబర్ వన్ చెప్పడం సిగ్గు చేటు అనిపించడం లేదా అన్నారు. ఆసుపత్రుల్లో నర్సులు ఉంటే డాక్టర్ ఉండరు, డాక్టర్ ఉంటే ఇతర సిబ్బంది ఉండరన్నారు. ఎక్స్ రే, సిటీ స్కాన్, టీఫా స్కాన్ లాంటి యంత్రాలకు టెక్నిషియన్‌లు లేక ఎన్నో ఆసుపత్రులు మూలకుపడ్డాయన్నారు. జిల్లా ఆసుపత్రిలో 300 మంది సిబ్బంది ఉండాల్సిన చోట 30 మందితో వైద్య అందించడం అభివృద్ధి అంటారా అటూ ప్రశ్నించారు. మహానేత హయాంలో అద్భుతంగా అమలయిన ఆరోగ్యశ్రీని పథకాన్ని డెత్‌బెడ్ ఎక్కించా రన్నారు. రూ.800కోట్ల బకాయిలు పెట్టారు. మీరు బిల్లులు ఇవ్వడంలో కార్పోరేట్ దవాఖానాలు కేసులు తీసుకోవడం మానేసినట్లు తెలిపారు. 108ని కోమాలో, 104ను మాయం చేశారన్నారు. మొత్తం మీదరు చెప్పిన ఆరోగ్యశ్రీ ప్రగతిని మసిపూసి మారేడు కాయ చేసినట్లుగానే ఉందన్నారు.

# వీరశైవ లింగాయత్‌లను ఒబిసి జాబితాలో చేర్చాలి
### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతవార్త:** వీరశైవ లింగాయత్, లింగ బలిజలను వెంటనే ఓబీసీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప ఆధ్వర్యంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా డైరీని ఆవిష్క రించిన అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లకు రూ.500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు నిధులను కూడా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరశైవ లింగాయత్‌లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి, పంచాయత్, అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని అన్నారు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ జాబితాలో తామున్నామని, ఉన్నామని, ఈ పార్లమెంట్‌లోనే తమను ఎంబీసీ జాబితాలో చేర్చే విధంగా తీసుకోవాలన్నారు. సంఘాన్ని మరింత బలోపేతం దిశగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లతో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా ఈ వర్గాల కోసం 85శాతం మార్జిన్‌మనీతో రుణాలు మంజూరు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక భవనాలను నిర్మించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది జనాభా ఉన్న తామ సంక్షేమం విషయంలో విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాము బీసీ జాబితాలో ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.



సంఘీభావం తెలుపుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో తెలంగాణ వీరశైవ లింగాయత్ లింగ, బలిజ సంఘం అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదెకరాల స్థలాన్ని కేటాయించి సంక్షేమ భవనాన్ని నిర్మించి రుణాలు మంజూరు చేయాలన్నారు. గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల సంఘమేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి శివకుమార్, కోశాధికారి జి.దినేష్ పాటిల్, సంఘం జిహెచ్‌ఎంసి విభాగం అధ్య క్షుడు పి.శివశరణ్, యువజన అధ్యక్షుడు కె.రాజప్ప, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు లక్ష్మీ సోమశేఖర్, అధ్యక్షురాలు శెట్టి మంజుల, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పి.భరత్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి
### పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ అధ్యక్షుడు సత్యబాబుబోస్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 29, ప్రభాతార్త:** వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని అఖిలభారత కిసాన్‌సభ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ జాతీయ కన్వీనర్ బిడిఎ సత్యబాబుబోస్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో తెలంగాణ అగ్రి నెట్వర్క్, సిబిజిఎ సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో హాజరై ప్రసంగించారు. తెలంగాణ అగ్రి నెట్‌వర్క్, సీబీజీఏ రాష్ట్ర సమన్వయకర్త సురుపంగ శివలింగం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 10శాతంకుపైగా కేటాయించాలని, కనీస మద్దతు ధర అమలుకోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పూర్తి సబ్సిడీతో విత్తనాలు అందించాలని, తదనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, కెవిపిఎస్ రాష్ట్రకార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సీబీజీఏ ప్రతినిధి సోమశేఖర్, పిఎంసి నేతలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఈ యేడాది ఆఖరు నాటికి వరంగల్ హెల్త్‌సిటీ భవనం పూర్తి

● నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** వరంగల్ హెల్త్ సిటీ నిర్మాణ పనులను ఆర్థిక, వైద్యరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హెల్త్ సిటీ నిర్మాణం పరిశీలించాము. వరంగల్‌తో పాటు ఇతర తెలంగాణ ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్యం అందిచేందుకు సీఎం కేసిఆర్ రెండువేల పడకల ఆసుపత్రికి శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారు. 2023 చివరి నాటికి భవనం నిర్మాణం అవుతుందన్నారు. దసరా నాటికి పూర్తయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బి, ఏజెన్సీ, వైద్యారోగ్యశాఖాధికారులను ఆదేశించారు. రాత్రి పగలు కష్టపడాలన్నారు. మొత్తం 16.50లక్షల ఎస్ఎఫ్‌టిలో 24 అంతస్తుల నిర్మాణం జరుగుతుందన్నారు. వరంగల్ హెల్త్‌సిటి చారిత్రాత్మక భవనం రాష్ట్రానికే కాదు దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలు ఇక్కడ అవదబోతున్నాయన్నారు. 216 ఎకరాల్లో ఈ హెల్త్ సిటి రూపు దిద్దుకుంటుందన్నారు. అవయవ మార్పిడి ఆరేషన్లు కూడా వరంగల్‌లో అందుబాటులోకి రాబోతున్నాయన్నారు. హైదరాబాదన తర్వాత వరంగల్‌ను అంతగా అభివృద్ధి చేయాలని సీఎం భావిస్తున్నారన్నారు. రాజకీయాల కోసం కొందరు విమర్శలు చేస్తారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా విమర్శలు చేశారు విమర్శలు చేసినోళ్లే ఇవాల నోరెళ్ల బెడుతున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు.. అనే వారు ఇప్పుడు నేను పోత బిడ్డో సర్కారు దావఖానకు అంటున్నారు. ఎంబిబిఎస్ సీట్లలో తెలంగాణ నెంబర్ వన్ పొజీషన్‌లో ఉంది. పీజీ సీట్లలో రెండో స్థానంలో ఉంది. మెడికల్ చదువుల కోసం మన పిల్లలు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కృషి చేస్తున్నాం. సమాఖ్య రాష్ట్రంలో మెడికల్ విద్యలో వెనుకబడ్డాం. తెలంగాణలో మంచి పథకాలు అమలు చేస్తున్నారని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నేతలు చెబుతున్నారు. డిల్లీలో పంజాబ్‌లో కంటి వెలుగు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, వరంగల్ తూర్పు శాసన సభ్యులు నన్నపనేని నరేందర్, నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, కలెక్టర్లు గోపి, కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నిర్మాణం సంస్థ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్తంగా తెలంగాణ పథకాలు కావాలంటే బిఆర్ఎస్‌తోటే సాధ్యం

నాందేడ్‌లో సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సిఎం కెసిఆర్ బిఆర్ఎస్‌ను స్థాపించారని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర నాందేడ్ సభ సన్నాహకాల్లో భాగంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం నాందేడ్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అప్పారావు పేట్, పివిని, ఇస్లాపూర్,హిమాయత్‌నగర్ గ్రామాలలో కలియతిరిగారు. మంత్రికి స్థానిక ప్రజలు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు కాలనీల్లోకి వెళ్లి వృద్దులతో మంత్రి ముచ్చటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవడం లేదని, ఫెన్షన్లు రావడం లేదని, గూడుకు నోచుకోవడం లేదన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను తమకు సైతం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తెలంగాణ తరహాలో సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ జాతీయ పార్టీని స్థాపించామన్నారు. నాందేడ్ సభకు భారీగా తరలి వచ్చి విజయవంతంచేయాలన్నారు. తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రజలు తెలంగాణ మోడల్ అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. తెలంగాణాలో అమలవుతున్న పథకాలు మాకు సైతం కావాలని కోరుతున్నారని తెలిపారు.

## గిరిజన గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సంబంధించిన పరీక్షకై దరఖాస్తులను అహ్వానించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఒక ప్రకటనలో 14 టీటీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంగ్లీషు మీడియంలో ఎంపీసీలో 575 సీట్లు, బైపీసీలో 565 సీట్లు ఉన్నాయి వీటిలో అడ్మిషన్లకు మొత్తం 1,140 మంది గిరిజన విద్యార్థులను ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేయనున్నారు. ఈ మొత్తం సీట్లలో బాలులకు 660, బాలికలకు 480 సీట్లు ఉన్నాయని ఆ ప్రకటనలో తెలిపింది.

## బాల్య వివాహాలు చేసుకున్నవారికి యావజ్జీవ శిక్ష

● అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ



**గువహాటి, జనవరి 28:** బాల్య వివాహాలు చేసుకున్నవారికి యావజ్జీవ శిక్ష తప్పదని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ హెచ్చరించారు. రానున్న ఐదారు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ బాలికల్ని వివాహం చేసుకున్నవారిని గుర్తించి అరెస్ట్ చేస్తామని తెలిపారు. 14 యేళ్లలోపు బాలికల్ని వివాహం చేసుకున్నవారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తామన్నారు. శనివారం గువహాటిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడ్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు. బాల్య వివాహాల వల్లే రాష్ట్రంలో మాతాశిశు మరణాల రేట్ అధికంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. నిర్ణీత వయసు కన్నా ముందు లేదా ఆలస్యంగా పిల్లలు జన్మించడం వల్ల రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆయన గుర్తు చేశారు. 22 నుంచి 30 యేళ్ల మధ్య పిల్లల్ని కనడం అన్నివిధాలా శ్రేయస్కర మన్నారు. చిన్న వయసులో పిల్లల్ని కనడాన్ని వ్యతిరేకిస్తున్నాం.. అదేవిధంగా ఆలస్యంగా పిల్లల్నికన్నా నష్టాలేనని ఆయన తెలిపారు. ఉద్యోగాల్లో పడి పిల్లల్ని కనడం వాయిదా వేసుకోవద్దన్నారు. సంప్రదాయికంగా వివాహం చేసుకున్నాసరే..14 యేళ్లలోపు బాలికలపై లైంగిక చర్యలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తామని అస్సాం ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. అలాంటి పురుషులపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేయాలని నిర్ణయించింది. వివాహానికి చట్టపరంగా కనీస వయసు 18 యేళ్లని హిమంత బిశ్వశర్మ స్పష్టం చేశారు. అంతకంటే తక్కువ వయసున్న బాలికల్ని వివాహం చేసుకుంటే కేసులు నమోదు చేసి, జీవిత ఖైదు పడేలా చూస్తామన్నారు. దీనిపై ఇప్పటికే ఆ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 14 నుంచి 18 యేళ్లలోపు బాలికలను వివాహం చేసుకున్నవారిపై బాల్య వివాహాల నిరోధక చట్టం కింద శిక్షించనున్నట్లు హెచ్చరించింది. అస్సాంలో దాదాపు 31 శాతం వివాహాలు తక్కువ వయసులోనే జరుగుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.

## గొర్రెలైనా ఇవ్వండి.. మా డబ్బులైనా ఇవ్వండి

రోడ్డెక్కిన యాదవ, గొల్ల కురుమల సంఘాలు

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** సర్కార్ గొర్రెల కోసం డబ్బులు కట్టించుకుని నెలల తరబడి అవుతున్నా వాటిని పంపిణీ చేయడం లేదని పలువురు యాదవులు, గొల్ల కురుమలకు చెందిన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గొర్రెలైనా ఇవ్వండి లేదంటే మేము కట్టిన డబ్బులనై తిరిగి ఇవ్వాలని ఆయా సంఘాల సభ్యులు పలువురు రోడెక్కారు. పెద్దపల్లి జిల్లాలో కాల్వ శ్రీరాంపూర్ రహదారిపై శనివారం యాదవ, కురుమ సంఘాలు రాస్తారోకో నిర్వహించాయి. దీంతో కాల్వ శ్రీరాంపూర్ నుండి పెద్దపల్లి, సుల్తానాబాద్ వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. 2వ విడతగా సర్కార్ సబ్సిడీ గొర్రెల కోసం మండలంలోని 24 గ్రామ పంచాయితీల పరిధిలోని 835 మంది గొల్ల, కురుమలలో 299 మంది సభ్యులు డీడీలు తీసి పశు సంవర్ధక శాఖ అధికారులకు సమర్పించినట్లు తెలిపారు.

## అదానీ గ్రూప్ షేర్ల పతనంపై కేంద్రం సమాధానం చెప్పాలి

హిండెన్‌బర్గ్ నివేదికపై కేంద్రానికి మంత్రి కెటిఆర్, కవిత ప్రశ్న

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు, అదానీ గ్రూప్ షేర్ల పతనంపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధన సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై తెలంగాణ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. కేంద్ర ప్రభుత్వానికి ట్విట్టర్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. అదానీ గ్రూప్ స్టాక్‌ల్లో ఎల్ఐసీ, ఎస్‌బిఐ సంస్థలు రూ.77 వేల కోట్లు, రూ.80వేల కోట్లు ఎందుకు పెట్టాయి? ఎల్ఐసి,ఎస్‌బిఐ సంస్థలను ఆలా నెట్టిందెవరు? ఈ మొత్తం వ్యవహారంలో వారికి ఎవరు సహాయం చేశారు? అంటూ పలు ప్రశ్నలు సంధించారు. సమాధానం చెప్పాల్సిన తీవ్రమైన ప్రశ్నలు ఇవి అంటూ కెటిఆర్ పేర్కొన్నారు. హిండెన్ బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలు అదానీ గ్రూపు షేర్లను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు,షేర్ల పతనం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్టాక్ మార్కెట్ ఒడుదొడుకులపై ఆమె ట్విట్టర్ ద్వారా స్పందించారు. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని... ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ నివేదిక వెల్లడించిన విషయ తెలిసిందే. ఈ నివేదిక వెల్లడైన తర్వాతే ఎల్ఐసి, ఎస్‌బిఐ, ఇతర కంపెనీల షేర్లలో తగ్గుదల, ఒడుదొడుకులు తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నాయని కవిత పేర్కొన్నారు. ఈ పరిణామాలపై ప్రతీ ఒక్క భారతీయుడికి సమాధానం చెప్పాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. దీనిపై నెలకొన్న అన్ని సందేహాలను నివృత్తి చేయాలన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్,సెబీ చీఫ్ మాధవి పూరీ బుచ్ దిద్దుబాటు చర్యలు ప్రారంభించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన మిలియన్ల మంది పెట్టుబడిదారులు,వారిపై ఆధారపడిన కుటుంబాలతో ప్రభుత్వం తరఫున మాట్లాడాలని కవిత విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసి బస్సుల్లో రేడియోల ఏర్పాటు!

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** ప్రయాణికులకు మరింతగా చేరువయ్యేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసి) ముందుకు వెళుతోంది. అందులో భాగంగానే ప్రయాణికుల ప్రయాణం వినోదాత్మకంగా, సంతోషంగా కొనసాగేందుకు బస్సులో టిఎస్ ఆర్టీసి రేడియో'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దానిపై పూర్తి స్థాయిలో కసరత్తు చేసిన ఆర్టీసి పైలట్ ప్రాజెక్టుగా నగరంలోని 9 ఆర్డినరీ,మెట్రో బస్సుల్లో ఈ రేడియోను అందుబాటులోకి తీసుకువచ్చింది. బస్ భవన్‌లో,కూకట్‌పల్లి డిపో బస్సులో ఈ రేడియోను ఆర్టీసి ఎండీ విసి సజ్జనార్ శనివారం ప్రారంభించారు. అనంతరం రేడియో పనితీరును పరిశీలించారు. రేడియో ఏర్పాటు,అది పనిచేస్తున్న విధానం, సౌండ్, తదితర విషయాల గురించి ఆర్టీసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్(ఆపరేషన్స్) పివి మునిశేఖర్, కూకట్‌పల్లి డిపో మేనేజర్ ఇషాక్ బిన్ మహ్మద్,మెకానికల్ సూపరింటెండెంట్ జయరాం, ఎలక్ట్రీషియన్ కేవీఎస్ రెడ్డిలను ఎండి సజ్జనార్ అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా 9 సిటీ బస్సుల్లో ఏర్పాటు చేసిన టిఎస్ ఆర్టీసి రేడియో ప్రయాణికులను అలరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయా బస్సుల్లో శనివారం నుంచే రేడియో సేవలు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ రేడియోలో మంచి పాటలతో పాటు ప్రజా రవాణా వ్యవస్థ ప్రాముఖ్యతను, ఆర్టీసి అందిస్తోన్న సేవలను ప్రయాణికులకు వివరిస్తున్నామని ఎండీ పేర్కొన్నారు. మహిళ,పిల్లల భద్రత,సైబర్,ఆర్థిక నేరాలపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తామని, నీతి కథలను అందుబాటులో ఉంచామని తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్

# కంపెనీల సమాచారం గోప్యంగా ఉంచాలి

సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌పై 2న కోర్టు నిర్ణయం

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్న సమీర్ మహేంద్రు కోర్టును ఆశ్రయించాడు. సోదాల్లో భాగంగా ఈడీ,సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్న ఫైళ్లు,ఇతర వివరాలు బయటపెట్టొద్దని ఆదేశించాలంటూ రౌస్ ఎవెన్యూ కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. చార్జ్‌షీట్‌లోని సమాచారం బయటకు వెళ్తే తన వ్యాపారాలకు ప్రమాదమని 1,97,000 మెయిల్స్‌ను ప్రత్యర్థులు ఉపయోగించుకునే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తెచ్చారు. రహస్య ఒప్పందాలు లీకైతే న్యాయపరమైన ఇబ్బందులు వస్తాయని సమీర్ మహేంద్రు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. అందుకే కంపెనీల వ్యక్తిగత సమాచారం బయటపెట్టకుండా చూడాలని ఆదేశించాలని కోరారు. పిటీషనర్ వాదనలు విన్న న్యాయమూర్తి సమీర్ మహేంద్రు విజ్ఞప్తికి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకోవడంపై ఫిబ్రవరి 2న నిర్ణయం తీసుకుంటామని రౌస్ ఎవెన్యూ కోర్టు ప్రకటించింది. అదే రోజున ఆర్డర్ ఇవ్వనున్నట్లు చెప్పింది. లిక్కర్ స్కాంకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డిసెంబర్ 6న 13,657 పేజీల సప్లిమెంటరీ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. తొలి చార్జ్‌షీట్‌లో ఎ1గా సమీర్ మహేంద్రు, ఏ2,ఏ3,ఏ4,ఏ5లుగా ఆయనకు సంబంధించిన కంపెనీలపేర్లు చేర్చింది.

సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో ఈడీ ఐదుగురు వ్యక్తులు,7 కంపెనీల పేర్లతో పాటు సౌత్ గ్రూప్,రూ.100 కోట్ల మనీ లాండరింగ్ అంశాలను ప్రస్తావించింది. ఈడీ ఇప్పటి వరకు సమీర్ మహేంద్రుతో పాటు శరత్ చంద్రారెడ్డి,బినయ్ బాబు,అభిషేక్ బోయినపల్లి,విజయ్ నాయర్,అమిత్ ఆరోరాలకు లిక్కర్ స్కామ్‌తో సంబంధం ఉన్నట్లు తేల్చింది.

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి

టిపిసిసి గల్ఫ్ ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్‌కుమార్, కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రూ.500కోట్ల బడ్జెట్ కేటాయించాలని టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ చైర్మన్ వినోద్‌కుమార్, కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

2014లో టిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గత ఎనిమిదిన్నర సంవత్సరాలలో 1700 మంది తెలంగాణ వలస కూలీలు గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలలో మృతి చెందారన్నారు. ఇందుకు శంషాబాద్ విమానాశ్రయం పోలీసు స్టేషన్‌లో శవపేటికల రిజిస్టర్ సాక్ష్యం అన్నారు. కెసిఆర్ ఇచ్చిన హామి ప్రకారం గల్ఫ్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు.

ప్రస్తుతం గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15లక్షల మంది తెలంగాణ వలస కార్మికులు ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున రూ.1500కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తున్నారని, యేడాది రూ.18వేల కోట్ల చొప్పున గడిచిన ఎనిమిదిన్నర సంవత్సరాలలో 1.53లక్షల కోట్ల రూపాయలు పంపించారన్నారు. తమ చమ చుక్కల ద్వారా సంపాదించిన సొమ్మును స్వదేశానికి పంపిన వలస కూలీల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వాలు విస్మరించాయని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గోపిడి ధనుంజయ్‌రెడ్డి అన్నారు.

## రైతుల ఆత్మహత్యలపై సిఎం కెసిఆర్‌వి పచ్చి అబద్ధాలు

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు లేవని ముఖ్యమంత్రి కెసిఆర్ పచిచ అబద్దాలు మాట్లాడటం సిగ్గుచేటు అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తీవ్ర స్థాయిలో విమర్శించారు. బంజారా హిల్స్‌లో ఇచ్చే నీరు, తండాలో కూడా ఇస్తున్నా మని డంబాచారాలు కొడుతున్న ముఖ్యమంత్రి ప్రగతి భవన్‌లో కూడా మిషన్ భగీరథ నీరే తాగుతున్నారో లేదో ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాడ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న నీరు తాగి జోగులంబ గద్వాల్ జిల్లాలో నలుగురు మృతిచెంది, వందలాది మంది ఆసుపత్రి పాలైన విషయం ముఖ్యమంత్రి మరిచిపోయినట్లు ఉందని డికె అరుణ ఎద్దేవా చేశారు.

## డిజిపి ఆఫీస్ ముట్టడి.. బిజెవైఎం నాయకులపై కేసు నమోదు

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28:** డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెవైఎం నాయకులపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్ సహా 20 మందిపై క్రిమినల్ ట్రెస్‌పాస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ విషయంలో హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాశ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు.ఒక్కసారిగా వచ్చిన నాయకులు ప్రధాన కార్యాలయ గేటును తోసుకొని లోపలికి వెళ్లారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఆందోళనకారులకు పోలీసులకు తీవ్ర వాగ్వివాదం,తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

## జలమండలి సేవలు అద్భుతం

తమిళనాడు అదనపు సిఎస్ మురుగానందం

నగరంలో పర్యటించిన తమిళనాడు బృందం

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర వాసులకు జలమండలి అందిస్తున్న సేవలు అద్భుతమని చెన్నై వాటర్ బోర్డు అధికారులు కొనియాడారు. తమిళనాడు నుంచి ముగ్గురు అధికారులతో కూడిన బృందం జలమండలి అందిస్తున్న సేవలు, మంచినీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో అవలంబిస్తున్న పద్ధతులు, సాంకేతిక వినియోగం, రెవెన్యూ అంశాల గురించి అధ్యయనం చేసేందుకు శనివారం నగరానికి వచ్చారు. అదనపు చీఫ్ సెక్రటరీ మురుగానందం, చెన్నై వాటర్ బోర్డు ఎండి కిర్లోష్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ రామస్వామిలు ఉన్నారు. జలమండలి కార్యాలయానికి వచ్చిన వారికి జలమండలి ఎండి దానకిషోర్ తాగునీటికి, మురుగునీటికి సంబందించి సేవలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వారికి వివరించారు. మురుగునీటి శుద్ధిప్రక్రియ, ఎస్‌టిపిల నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, జెట్టింగ్ మిషన్‌లు, కార్మికుల భద్రత, డిజిటల్ మానిటరింగ్ తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా ముందుగా వారు జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ 6లోపర్యటించారు. సెవన్ క్రాక్ టెక్నాలజీ గురించి వివరించారు. రోబోటిక్‌యంత్రాలను, యుజిడి పైప్‌లైన్ తదితర అంశాలను వివరించారు.



హీరో రాజశేఖర్‌కు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్‌ను బహూకరిస్తున్న దామోదర్‌గుప్తా, బండారు సుబ్బారావు, రామకృష్ణ, పద్మారావు, శాస్త్రి, ఆమని, అశోక్ తదితరులు

## తెలుగునాట అందాలనటుడు శోభన్‌బాబు

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌గుప్తా

87వ జయంతి కార్యక్రమంలో నటులు రాజశేఖర్, జీవిత దంపతులకు సిల్వర్‌క్రౌన్ బహూకరణ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 28, ప్రభాతవార్త:** ఎన్టీఆర్, ఎన్ఆర్‌లకు సమకాలీనుడైన శోభన్‌బాబు యావత్ తెలుగునాట అందాల నటుడు, క్రమ శిక్షణకు మారుపేరు. తాను పోషించిన అన్ని పాత్రలకు జీవంపోసి ప్రేక్షకుల హృదయాల్లో కలకాలం చిరస్థాయిగా నిలిచిపోయే మహారాజు అని కొని యాడుతూ, నగరంలో విగ్రహంతోపాటు మంచి కూడలిలో శోభన్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తనవంతు పూర్తి కృషిచేస్తానని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా హామీనిచ్చారు. ప్రముఖ సినీనటులు హీరో రాజశేఖర్, జీవిత దంపతులను అభినందించారు. సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి బండారు సుబ్బారావు అధ్యక్షోపన్యాసంలో శోభన్‌బాబు అందానికి, నటనకు మరెవ్వరూ సాటిలేరన్నారు. ఆయన పేరున సిల్వర్‌క్రౌన్ స్వీకరిస్తున్న రాజశేఖర్, జీవిత దంపతులను అభినందించారు. శోభన్‌బాబు 87వ జయంతి వేడుకలను పురస్కరించుకొని హీరో రాజశేఖర్, జీవిత దంపతులకు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్-2023 బహూకరణ కార్యక్రమం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా, హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, శోభన్‌రెడ్డి తదితరులతో కలిసి రాజశేఖర్, జీవిత దంపతులను ఘనంగా సత్కరించి శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ బహూకరించి ఎంతగానో అభినందించారు.

# వైభవంగా రామలింగేశ్వరుని బ్రహ్మోత్సవాలు

జనంతో కిక్కిరిసిపోతున్న చెర్వుగట్టు

కల్యాణానికి కదలివస్తున్న అశేష భక్తజన సందోహం

**నార్కట్‌పల్లి , జనవరి 28, ప్రభాతవార్త:** ప్రసిద్ధ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న పార్వతీ జడల రామలింగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నేటి నుండి ఫిబ్రవరి 2 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఉత్సవ ప్రారంభ పూజలలో పాల్గొన్నారు. నేడు తలంబ్రాలు, నేటిరాత్రి (తెల్లవారితే ఆదివారం 4గంటలకు) స్వామిఅమ్మవార్ల కల్యాణ వైభోగం జరుగుతున్నందున జిల్లా నలు మూలలనుండే కాకుండా రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి అశేష భక్త కోటి తరలివస్తూ గట్టుపై ఎంతో కోలాహల వాతావరణం నెలకొన్నది. అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని, పి.నీలకంఠశివా చార్య, ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ శైవాగమశాస్త్ర ప్రకారం ఉత్సవాలను ప్రారంభించి మంత్రి, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌లతో ఆలయ మహామండపంలో మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి మహామండపంలో స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందించి వేదాశీర్వచనాలను అందజేశారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలలో కలియతిరిగి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యేకు సూచించారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రథసప్తమి రోజున పరమేశ్వరుని కళ్యాణోత్సవం జరిగే ఏకైక శైవ క్షేత్రం చెర్వుగట్టు అన్ని ఆయన అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి కూడా వచ్చే భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం భద్రత, త్రాగు నీటి సౌకర్యం, పార్కింగ్, సానిటేషన్,క్యూలైన్లు వంటి అన్ని



సదుపాయాలను కల్పించారన్నారు

### గట్టుపై ఉత్సవ శోభ

ఉత్సవాలను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం గట్టుపై ఉన్న స్వామివారి ప్రధాన ఆలయంతో పాటు ఇతర దర్శనీయ స్థలాలను, గట్టు కింద అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. నంది విగ్రహం, ప్రధాన ఆలయ గాలిగోపురం, మహామండపం, పార్వతీ అమ్మవారి ఆలయ గోపురం, మెట్ల దారిలో ఉన్న రాజగోపురాలకు రంగులద్ది విద్యుత్ దీపాలతో అలంకరించడంతో బ్రహ్మోత్సవ వైభవాన్ని చాటుతున్నాయి.కళ్యాణ వేదిక ఎదురుగానే యాగశాలను నిర్మించి హోమములను జరుపుతున్నారు.

### బ్రహ్మోత్సవాల్లో నేటి కార్యక్రమాలు

ఉదయం గవ్యాంత పూజలు, మార్జనలు, గర్తన్యాసం, యంత్రస్థాపన,శిఖర స్థాపనలు, పూర్ణా హుతి, విశిష్ట అతిథుల సమక్షంలో మంగళవాయిద్యాలతో, వేదపఠనంతో,ఆలయ ప్రదక్షిణ, విఘ్నేశ్వర పూజ,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, ఆశీర్వచనము,మహానివేదన, నీరాజన మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగము, సాయంత్రం అంకురార్పణ,మదనాగ్నిచే అగ్ని ప్రతిష్ఠాపన, దీక్షాహోమము,ధ్వజారోహణ. రథసప్తమి (సూర్య జయంతి) సందర్భంగా సూర్యభగవానుని ఆరాధన, ప్రత్యేక పూజలు, ఆదిత్యహృదయం పారాయణం, సూర్యనమస్కారాలను ఆచరించారు.

## రైతు ఆత్మహత్యలపై రాజకీయాలు.. పచ్చి అబద్ధాలు

24 గంటల నాణ్యమైన కరెంటు ఎక్కడ?

వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** దేశ రాజకీయాల కోసం దొర రైతు ఆత్మహత్యలపైన అబద్దాలు పలకడం సిగ్గుచేటు అని, నోరు తెరిస్తే అబద్ధాలేనని మరోసారి కెసిఆర్ సారు నిరూపించారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. తెలంగాణాను అప్పుల తెలంగాణాగా, ఆత్మహత్యల తెలంగాణాగా మార్చిన కెసిఆర్ రైతుల గురించి మాట్లాడే అర్హత కోల్పోయారన్నారు. పార్లమెంటు సాక్షిగా కేంద్ర మంత్రులు రైతుల ఆత్మహత్యలను వెల్లడించినా, ఆ లెక్కలు దొర కంటికి కన్పించడం లేదన్నారు. యేటా ఎన్‌సిఆర్‌బి ఆత్మహత్యలు గణాంకాలు విడుదల చేస్తున్న, దొరగారికి నెత్తికి ఎక్కడలేదన్నారు. ముఖ్యమంత్రికి కంటి పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుంచి 2022 వరకు రైతుల ఆత్మహత్యల వివరాలను షర్మిల వెల్లడించారు. మొత్తం 5987 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, రికార్డుకు ఎక్కని వారు మరో మూడు వేల మంది ఉన్నారన్నారు. ఎరువులు ఫ్రీ అన్నాడు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఇక కరెంట్ షాక్‌కొట్టిందన్నారు.

# వినరో భాగ్యము విష్ణుకథ లిరికల్ సాంగ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరోభాగ్యము విష్ణు కథ.. బన్నీవాసు నిర్మాత.. తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈచిత్రంతో మురళీ కిషోర్ అబ్బురు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్నారు.. ఈసినిమాలో కిరణ్ సరసన కశీర్మ పర్దేశీ నటిస్తోంది. ఇదివరకే



విడుదల చేసిన పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి దర్శన సాంగ్ లిరికల్ వీడియోను విడుదల చేశారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతగా బాబు వ్యవహరిస్తున్నారు.. సత్యగమిడి, శరత్ చంద్రనాయుడు ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. ఫిబ్రవరి 17న విడుదల కానుంది.

# గుండెల మీద చెయ్యేసుకుని వచ్చేయచ్చు ఈసినిమాకు: విశ్వక్‌సేన్


vaartha.com

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఓవైపు భారీ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూనే మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ చిన్న సినిమాలతో పెద్దవిజయాలను అందుకుంటుంది.. దానికి ఉత్తమ ఉదాహరణ డీజే టిల్లు.. గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన ఈచిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే.. ఈ ఏడాది కూడ ఆ స్థాయిలో అలరించటాఇకి సితార సంస్థ రెడీ అవుతోంది.. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ రూరల్ డ్రామా 'బుట్టబొమ్మ'.. సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య నిర్మాతలు.. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ట, అర్జున్‌దాస్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన వినోదంలో కథేముందో పాటకు ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది.. యువత ఈసిఇమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది.. ఈనేపథ్యంలో ఇప్పటికే ప్రచార కార్యక్రమాల్లో బిజీగా ఉన్న యూనిట్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది.. హైదరాబాద్‌లోని ఎంబి మాల్‌లో జరిగిన ట్రైలర్ లాంచ్ వేడకకు యువసంచలనం విశ్వక్‌సేన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆయన చేతులమీదుగా విడుదలైన ట్రైలర్, టైటిల్‌కు తగ్గట్టే అందంగా ప్రేక్షకులను మెప్పించేలా ఉంది. బుట్టబొమ్మ కథ ఆరకు ప్రాంతంలో జరుగుతుంది.. అరకులోని అందమైన లొకేషన్స్‌ను చూపిసూఇ ట్రైలర్ ఆహ్లాదకరంగా ప్రారంభమైంది.. ఇందులో అనిఖా సురేంద్రన్ ఒక సాధారణ మధ్యతరగతి యువతిగా కన్పిస్తోంది.. చిన్నచిన్న కోరికలు , కొన్ని బాధ్యతలు, వయసొచ్చిన ఆడపిల్ల ఉన్న తండ్రి పడే ఆందోళన మధ్య ఆమె పాత్ర పరిచయమైంది.. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, నిజానికి ఈ చిత్రంలో తాను నటించాల్సి ఉందన్నారు. కానీ డేట్స్ కుదరకపోవటంతో చేయలేకపోయానని అన్నారు. ఇది నాకు



చాలా ఇష్టమైన కథ అన్నారు. గుండెల మీద చేయివేసుకుని వచ్చేయొచ్చు ఈసినిమాకు అంత బాగుంటుందని అన్నారు. అనిఖా, సూర్యలకు మొదటి సినిమాకే సితార బ్యానర్‌లో వంశీగారి నిర్మాణంలో నటించే అవకాశం రావటం అదృష్టమని అన్నారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, ఇది ఒక మంచి పల్లెటూరి కథ అన్నారు. అయిదేళ్ల క్రితం ఉయ్యాల జంపాల అనే సినిమా చూశామని, అలాంటి సినిమాలో సస్పెన్స్‌లు, ట్విస్టులు ఉంటే ఎలా ఉంటుందో అలా ఉంటుందన్నారు. ఈ సినిమా ఈ మధ్య చిరంజీవి గారి వాల్తేరు వీరయ్య, బాలకృష్ణగారి వీరసింహారెడ్డి ఇలా ఎక్కువగా మాస్ చిత్రాలు చూశామని, ఇపుడు క్లాస్ సినిమా చూస్తారన్నారు. సస్పెన్స్‌తో కూడిన ఒక విలేజ్ లవ్‌స్టోరీ అన్నారు. కార్యక్రమంలో అనిఖా సురేంద్రన్, , సూర్య వశిష్ట, నటి నవ్యస్వామి మాట్లాడారు.

# మాస్ మహారాజా రవితేజ 'రావణాసుర' స్పెషల్ సాంగ్ రిలీజ్ డేట్



మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ హై ఇంటెన్స్ యాక్షర్ థ్రిల్లర్ రావణాసుర.. షూటింగ్ శరవేగం గా జరుగుతోంది.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నాయి.. అభిషేక్ నామా, రవితేజ నిర్మాతలు. ఫస్ట్, స్పెషల్ ట్రాక్ గురించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ కలిసి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని మొదటి పాటను భీమ్స కలిసి సంగీతం అందిస్తున్న ఈచిత్రంలోని మొదటి పాటను పాపులర్ మ్యూజిక్ వేదిక్ బ్యాండ్ శాంతి పీపుల్ చేతుల మీదుగా ఫిబ్రవరి 5న హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. సుధీర్ వర్మ ఈసినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హై యాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలక పాత్ర పోషిస్తున్న ఈచిత్రం లో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కార్, పూజిత పొన్నాడ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవికి రావణాసుర ను థియేటర్లలో విడుదల చేయనున్నారు.




# వైరల్ అవుతున్న 'మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ' కవర్‌సాంగ్

పెళ్లిసందడి సినిమాలోని మా పెరటి జాంచెట్టు పళ్లన్నీ... అనే పాట ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. వేటూరి రచన, కీరవాణి సంగీతంలో చిత్ర ఆలపించగా, అప్పట్లో కె.రాఘవేంద్రరావు అద్భుతంగా తెరకెక్కించారు. అప్పటి హీరోయిన్ రవళి అందంతోపాటు తన అభినయాన్ని కూడ



అద్భుతంగా ప్రదర్శించి ఆకట్టుకున్నారు.. దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఇదే పాటను మళ్లీ వర్ధమాన నటి రేఖా భోజ్ రీక్రియేట్ చేశారు.. అంతేకాకుండా ఈ కవర్ సాంగ్‌ను రాఘవేంద్రరావు చేతులమీదుగానే లాంచ్ చేయగా, యూట్యూబ్‌లో విడుదలైంది.. ఆ పాట పాట ఫ్లేవర్ ఎక్కడా పోకుండా చాలా అందంగా చిత్రీకరించిన ఈ పాటలో నటి రేఖా భోజ్ అభినయం , అందం హైలెట్‌గా నిలిచాయని నెటిజన్లు అంటున్నారు. స్వల్ప వ్యవధిలోనే ఈ పాట సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది..

# హీరో అరవింద్ కొత్త చిత్రం ఎస్.ఐ.టి ఫస్ట్‌లుక్

అరవింద్ కృష్ణ రతజ్ రామన్ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటించిన చిత్రం ఎస్ఐటి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఎస్ఎన్ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ వైజాగ్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై అరవింద్ కృష్ణరజత్ రాఘవ హీరోలుగా నటాషా దోషి ప్రధానపాత్రలో నటిస్తున్నారు..



వివిఆర్ దర్శకత్వం వహిస్తున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందనుంది.. స్క్రీన్‌ప్లే హైలెట్‌గా నిర్మితం అవుతోంది.. కౌశిక్ మేకల అనిల్ రాథోడ్,రుచిత సాదినేని ముఖ్యపాత్రలు పోషించారు.. ఇప్పటికే విడుదలైన ఈ సిసిమా టైటిల్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ బంపర్ ఆఫర్

ఓపెన్ ఫీల్డ్ మీడియా నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న దహనం అనే సినిమా మార్చి రెండో వారంలో విడుదలకు సిద్ధమైంది.. ఒక నాలుగు దశాబ్దాల క్రితం జరిగిన కొన్ని యదార్థ సంఘటనలు ఆధారంగా నిర్మించబడిన ఈచిత్రం ఇప్పటికే ఆరు అంతర్జాతీయ ఫిల్మ్‌ఫేర్ అవార్డులను అందకుంది.. ఈచిత్రంలోని గరళం తాగినోడు గంగమ్మ మొగుడు అనే పాట పాట మంచి సాహిత్య విలువలతో ఆలోచింపజేసేలా ఉంది.. ఈ పాటను రిలీజ్ చేస్తూ పాడితే లక్ష, ఆడితే లక్ష మరియు తదుపరి



చిత్రంలో అవకాశం అనే పోటీని నిర్వహిస్తున్నట్టు నిర్మాత డాక్టర్ సతీష్ తెలిపారు. ఈ పాట ఒఎఫ్ఎం యూట్యూబ్ ఛానల్‌లో ఉంచటం జరిగింది.. ఈపాటను డౌన్‌లోడ్‌చేసుకుని తమదైన బాణీలో పాడి లేదామంచి డ్యాన్స్ కంపోజ్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు.. ఎవరి పోస్ట్‌కు ఎక్కువ వ్యూస్ వస్తే వారిని విజేతలుగా ప్రకటిస్తామన్నారు.. హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు.. ఫిబ్రవరి 28 వరకు పోటీ దారులు వారి పాటను పంపొచ్చని అన్నారు. కార్యక్రమంలో హీరో ఆదిత్యఓం. డైరెక్టర్ మూర్తిసాయి పాల్గొన్నారు.

# చెడ్డీగ్యాంగ్ తమాషా.. సంగతులు



అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి, శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం చెడ్డీ గ్యాంగ్ తమాషా. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ కానుంది.. ఈసినిమా టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ విడుదల చేశారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మా మూవీ టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు అనిల్ రావిపూడి, టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడు సునీల్ , టీజర్‌ను దర్శకుడు నాగ్‌అశ్విన్ , ట్రైలర్‌ను హాస్యబ్రహ్మ బ్రహ్మానందం రిలీజ్ చేశారని తెలిపారు. టీజర్ ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. బిజినెస్ పరంగా కూడ చాలా హ్యాపీగా ఉన్నామన్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకన్న ఈసినిమాను ఫిబ్రవరి రెండో వారంలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# వీళ్లు.. ఫోన్ మానేదెలా ?



ఎక్కువ సేపు ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికారాలు వాడటం అన్నది పిల్లలు అమ్మానాన్నల నుంచే నేర్చుకుంటారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల శారీరక, మానసిక అనారోగ్యాలు వస్తాయంటున్నారు. దాన్నుంచి వారిని ఎలా తప్పించాలో సూచిస్తున్నారు.

అనారోగ్య సమస్యలు... మొబైల్స్, కంప్యూటర్లు, టివిలతో ఇంటిల్లపాదీ ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. తెరని నిరంతరాయంగా, ఏకాగ్రతతో చూడ్డం వల్ల తలనొప్పి, కళ్లు అలసిపోవడం, పొడారి పోవడం, ఎర్రబడి నీరు కారడం వంటివి మొదలవుతాయి. అవే నేత్ర సమస్యలుగా పరిణమిస్తున్నాయి. వీటి వెలుతురు వల్ల నిద్రలేమికి గురవుతున్నారు. వాటి ధ్యాసలో పడి వేళకు తినకపోవడం, లేదా పిజ్జా, బర్గర్ వంటి చిరుతిళ్లకు అలవడటంతో జీవక్రియలు అదుపు తప్పుతున్నాయి. తద్వారా వయోభేదం లేకుండా అధిక బరువు, మధుమేహం వంటి అనారోగ్యాలు వస్తున్నాయి. పెద్ద వారిని అనుసరిస్తూ పిల్లలు కూడా వీటి బారిన పడుతున్నారు.

జాగ్రత్తలు .. ఎక్కువ సేపు ఫోన్లు, కంప్యూటర్లు వాడే అమ్మానాన్నను చూసి పిల్లలూ అదే నేర్చుకుంటారు. పిల్లలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మీకుంటే మీరూ వారికి స్ఫూర్తినిచ్చేలా ప్రవర్తించాలి. పెద్దవాళ్లు వీలైనంత తక్కువ సమయాన్ని ఫోన్లు/గాడ్జెట్లకు కేటాయిస్తే చిన్నారులు కూడా అలాగే నడుచుకుంటారు. మారిన వృత్తి ఉద్యోగాల పరిస్థితుల వల్ల పరికరాల వినియోగం పెరిగింది. కానీ అది కాలక్షేపం కాదని పిల్లలకు అర్థం అయ్యేలా చెప్పాలి. మిగిలిన పనులకు నియమిత సమయమంటూ నిర్దేశించుకుంటే పిల్లలనూ అదే మార్గంలో నడిపించొచ్చు. మీతోపాటు నడకకో వ్యాయామాలకో తీసుకెళ్లడం, కథలు చెప్పడం, మంచి మంచి పుస్తకాలను చదివి వినిపిస్తూ, ఆడించడం చేయాలి. పిల్లలతో సమయం గడపాలి. అలా వారి దృష్టి మళ్లించగలిగితే అలవాట్లూ మారతాయి. ❑

# మురికివాడల మహిళలకు ఆరోగ్య పాఠాలు..



**చిన్న వయసులోనే పెళ్లి.. ఆ వెంటనే పిల్లలు..అయినా జీవితం హాయిగానే సాగుతున్నా.. ఏళ్లు గడిచేకొద్దీ ఏదో కోల్పోతున్నాననే భావన ఆమెను తొలిచేసేది. అందుకే మూడు పదుల వయసులో మళ్లీ చదువు మొదలు పెట్టారామె.ప్రయోగానీ ఔపోసన పట్టారు అయినా సంతృప్తి కలుగలేదు. తన విద్య నలుగురికీ ఉపయోగపడాలనుకున్నారు. మురికివాడల మహిళలకు ఆరోగ్య పాఠాలు చెబుతూ, పోషక ఆహారాన్ని అందిస్తున్నారు. ఆమే హనుమకొండకు చెందిన కంచేటి శోభారాణి.**

ఆస్తులు పోతే తిరిగి సంపాదించుకోవచ్చు. ఆరోగ్యం పోతే తిరిగి రాదు. డబ్బున్న వాళ్లైతే చికిత్సలు చేయించుకుంటారు. మరి పేదలు? దీనికి పరిష్కారం.. వారిలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం. ఈ ఆలోచనలే నన్ను యోగా గురువుగా మార్చాయి. సేవా మార్గం పట్టించాయి. మాది వరంగల్ జిల్లా సంగెం మండలం గాంధీనగర్. 17 ఏళ్లకే పెళ్లిచేశారు. పదేళ్లు ఊళ్లోనే వ్యవసాయం చేశాం. ఇద్దరమ్మాయిలు. వాళ్ల చదువుల కోసం హనుమకొండకు వచ్చేశాం. మా వారు వెంకటేశ్వరరావు, వ్యాపారి, పిల్లలు కాస్త పెద్ద చదువులకు వచ్చే వరకూ తీరిక లేకుండా గడిచిపోయింది. తర్వాత జీవితం అంటే ఇంతేనా? పెళ్లి, పిల్లలు, ఇల్లు, నా పాత్ర ఇంత వరకే పరిమితమా? అని అనిపించేది. ఇంకా ఏదో చేయాలని ఆరాటపడేదాన్ని. అందుకే 30 ఏళ్ల వయసులో ఓపెన్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ, తర్వాత ఎమ్మే చేశా. అప్పుడు నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. తర్వాత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా నేర్చుకున్నా.

**మార్పు కోసం..** ఎప్పుడూ మన గురించి మనం ఆలోచించుకోవడమే కాదు.. చుట్టూ ఉన్న వారినీ పట్టించుకోవాలనే తత్వం నాది. అందుకే 'ఏకం', 'లోక' వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. అందులో భాగంగా ఓ మురికివాడకు వెళ్తే అక్కడి మహిళలు శారీరంగా, మానసికంగా ఎంత బలహీనంగా ఉన్నారో అర్థమయ్యింది. ఇలాంటి వారికోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనుకున్నా. 'ప్రేరణ' సంస్థతో కలిసి వారికి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించా. నేరుగా ఉపన్యాసం ఇచ్చినట్లు చెబితే వినరు. అందుకే కొన్ని మీడియోలు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్స్ తయారు చేశాం. వాటి సాయంతో ఎడ్యూ అండ్ ఎంటర్‌టైన్ పేరుతో శారీరక, మానసిక ఆరోగ్యంపై తరగతులు నిర్వహిస్తున్నాం. వారికి యోగా, ధ్యానం కూడా నేర్పిస్తున్నా. ఇలా ఓరుగల్లు నగరంలోని అంబేడ్కర్‌నగర్, సూర్జిత్‌నగర్, శాయంపేట.. ఇలా ఇప్పటికి 50 మురికి వాడల్లోని వేల మంది మహిళలకు యోగా నేర్పించడంతో పాటు తినడానికి కొన్నాళ్లు పౌష్టికాహారాన్ని అందిస్తున్నా. ఇలా ప్రతి మురికివాడలోనూ ప్రతి నెలా మూడేసి రోజులు చేస్తున్నాం. వీళ్లకి కుటుంబ పోషణే పెద్ద సమస్య. మరి యోగా, ధాన్యం చేస్తారా అంటే.. ఒకేసారి అలవాటు కాదు. ముందు ఆరోగ్యం, ఆహారంపై అవగాహన కలుగుతుంది. మెల్లగా చేయడం ప్రారంభిస్తారు. ఇప్పుడిప్పుడే మార్పు కనిపిస్తోంది. శుభ్రంగా ఉంటున్నారు. పోషక విలువల పట్ల కాస్తో కూస్తో అవగాహన కలగడంతో ఉన్నంతలో మంచి ఆహారం తింటున్నారు. పిల్లలనూ క్రమం తప్పకుండా బడికి పంపిస్తున్నారు. నా కార్యక్రమాల గురించి వెళ్లలేను కాబట్టి ఓ ఏడాది పబ్లిక్‌గార్డెన్స్‌లో మహిళలకు ఉచితంగా యోగా, ధాన్యం నేర్పాను. కాలేజీ విద్యార్థులకూ, జువైనల్ హోంలోని బాలలకూ కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తున్నా. మా పెద్దమ్మాయి రవళి అమెరికాలో ఎం.ఎస్ చదివి అక్కడే ఉద్యోగం చేస్తోంది. చిన్నమ్మాయి రష్మిత ఉస్మానియాలో హౌస్‌సర్జన్. నేను సంతోషంగా ఉంటే చాలదు.. నలుగురూ బాగుండాలన్న తపనతో చేస్తోన్న ఈ పనులకు మించిన సంతృప్తి ఏముంటుంది. అందుకే నా సేవల్ని మరింత విస్తరించాలని అనుకుంటున్నా. ❑

# బ్యూటీ ప్రయోగాలతో..



**ఏ రంగు చర్మం ఉన్న వారైనా కొన్ని చిట్కాలు పాటిస్తే అందం రెట్టింపవుతుంది. వంటింట్లో చేసే చిన్న చిన్న బ్యూటీ ప్రయోగాలే చర్మాన్ని నిగనిగలాడేలా చేస్తాయి. పైగా రసాయనాల బాధ కూడా ఉండదు. ఎలాగో చూద్దాం..**

- మేడిపండు, కొబ్బరినూనె మిశ్రమాన్ని పెదవులపై రాసుకుంటే బాగా మెరుస్తాయి. అంతేకాదు ఏ కాలమైనా పెదవులు పగలవు.
- పొడి చర్మం ఉన్నవాళ్లు ఉదయం లేచిన వెంటనే కొబ్బరినీళ్లు తాగితే పుచ్చకాయ, కమలాఫలం, ఆవకాడో వంటి పండ్లు తింటే చర్మానికి కావలసినంత నీరు అందుతుంది.
- బొప్పాయి మాస్క్ చర్మం మీది మృతకణాలను పోగొట్టి చర్మాన్ని రింత మెరిపిస్తుంది. పావు కప్పు బొప్పాయి గుజ్జు లేదా బొప్పాయి ముక్కలకు టేబుల్ స్పూన్ తాజా ఫైనాపిల్ గుజ్జు కలిపి మెత్తగా చేసి ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీళ్లతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేస్తే చర్మం మృదువుగా తయారవుతుంది.
- చక్కెర వినియెగాన్ని తగ్గిస్తే చర్మం పట్టులా మృదువుగా ఉంటుంది
- చక్కెర వినియెగాన్ని తగ్గిస్తే చర్మం మృదువుగా తయారవుతుంది. డైట్ నుంచి పది రోజులపాటు చక్కెరను దూరం పెడితే చర్మ సౌందర్యం రెట్టింపవుతుంది.
- చర్మానికి బాదం నూనె రాస్తే ఎంతో పరిశుభ్రంగా ఉంటుంది.
- సూక్ష్మ పోషకపదార్థాలు, తృణధాన్యాలను నిత్యం తీసుకుంటే చర్మం సహాజసిద్ధమైన మెరుపులు చిందిస్తుంది.
- గ్రీన్ టిని టోనర్‌గా వాడడం వల్ల కాంతి విహీనంగా ఉన్న చర్మం మెరుపులీనుతుంది.
- పాలిపోయినట్టుగా ఉన్న చర్మంపై ఛమోమిలి టీ ఐస్ క్యూబ్స్‌తో రాస్తే తాజాగా మారుతుంది. ❑

# ఈ దువ్వెనతో పేలు మాయం



బడికి వెళ్లే పిల్లలను ఆదివారం. సెలవు రోజుల్లో ముందు కూర్చోబెట్టుకుని పేలు చూడటం, పేల దువ్వెనతో దూయటం చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ కనిపించే దృశ్యమే. సాధారణంగా కొంతమంది చిన్నారులు, మహిళలు తల్లో పేలతో ఇబ్బందులు పడుతుంటారు. ఇవి ఒక పట్టాన వదలవు. పేల దువ్వెనతో దువ్వినప్పుడు కాస్త తగ్గుతాయి కానీ, వాటి గుడ్ల మళ్లీ కొన్ని రోజులకే పేలుగా మారతాయి. వీటిని పూర్తిగా నిర్మూలించడానికి మార్కెటర్‌లో షాంపూలు లభ్యమవుతున్నా వాటి వల్ల దుష్ప్రభావాలూ ఉంటాయి. వీటన్నింటినీ పూర్తి తొలగిస్తుందీ పరికరం. వి-కోంబ్ పిలుస్తారు. సాంకేతికంగా అభివృద్ధి చేసిన ఈ కొత్తరకం పేన్ల దువ్వెన పేలు, వాటి గుడ్లు.. అన్నింటిని తీసేస్తుంది. దీన్ని పిల్లలు, మహిళలు.. అందరూ సులవుగా వాడుకోవచ్చు. రీయూజబుల్ కూడా. దువ్వెనలా ఉండే దీనిని స్టెయిన్‌లెస్ స్టీల్ పళ్లుంటాయి. వీటి సాయంతో పేలు, వాటి గుడ్లను పూర్తి తీసేయెుచ్చు. చూడటానికి ట్రిమ్మర్‌లా ఉంటుంది. ఈ దువ్వెన దూసిన పేలన్నీ ఫిల్టర్‌లోకి వెళ్లిపోతాయి. ఆ తర్వాత వీటిని తీసేసి కిట్‌ను శుభ్రం చేసి పెట్టుకుంటే సరి. కాస్త ధర ఎక్కువనిపించి నా పేల ఇబ్బందితో పోల్చుకుంటే అధికంగా అనిపించదు. మీరూ ఈ ఇబ్బందితో బాధపడు తుంటే ఓ సారి చూసేయండి మరి.. ❑

# బరువు తగ్గేందుకు చిట్కాలు



ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయం వెళ్తే సాయంత్రం వరకు ఆఫీసులో కుస్తీ పడుతూ పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ తీరిక లేని జీవితంలో సమయానికి తినక పోవడం, జింక్ ఫుడ్ తినడం లాంటివి చేస్తున్నారు. ఫలితంగా నేటి యువతలో చాలా మంది స్థూలకాయులుగా మారుతున్నారు. మళ్లీ ఆ చెడు కొవ్వును కరిగించేందుకుజిమ్‌లో ఆప సోపాలు పడుతున్నారు. అవును ఇది నిజమే.. తగ్గేందుకు కొన్ని చిట్కాలు..

**రోజూ వ్యాయామం చేయాలి :** వ్యాయామానికి ఒక్కరోజు కూడా విరామం ఇవ్వ కూడదు. ఎందుకంటే చెమట చిందిస్తేనే మీరనుకున్నది సాధించగలరు. క్రమశిక్షణగా జిమ్‌కు వెళ్తూ కసరత్తులు చేయడం ద్వారా క్రమంగా బరువు తగ్గుతారు. మీ మనసులో ఫిట్‌నెస్ అనేది ముందు వరుసలో ఉండాలి.

**వారానికి సరిపడా డైట్ ఛార్ట్ పెట్టుకోండి :** సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాలుండే ఆహారమేంటో పక్కాగా వారానికిసరిపడా ఛార్ట్‌ను తయారు చేసుకోవాలి. అందుకు సరిపడా ముడి సురుకులను వారానికి సరిపడా తెచ్చుకుంటే మంచిది.

**కోరికలను నియంత్రించు కోండి :** ఆకలిని పూర్తిగా నియంత్రించుకో మనిచెప్పం.మీ కిష్టమైన జంక్ ఫుడ్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినే సమయంలో కొంచెం కోరికలు కంట్రోల్ చేసుకోండి. అన్నిసార్లూ అవే తినే బదులు కొన్నిసార్లు తింటే చాలు అని అనుకొని మిమ్మల్ని మీరు స్థిమిత పరచుకోండి.

**మీకు మీరు బహుమతి ఇచ్చుకోండి :** మీరు ఏదైనా కోరుకుంటే దాన్ని మీకు మీరు బహుమతిగా ఇచ్చుకోండి. మీకు నచ్చిన దుస్తులు లేదా ఎక్స్ బాక్స్ మిషన్నుకొనుక్కోండి. అయితే ఈ విధంగా ఎప్పుడు చేయాలంటే మీ శరీరంలో బరువు తగ్గినట్లు మీకు అనిపిం చినపుడు మాత్రమే చేయండి. అప్పుడే మీకు ప్రేరణ కలుగుతుంది.

**రాత్రి త్వరగా తినండి:** ఎంతో మంది నిపుణులు మొదటగా చెప్పేది రాత్రుళ్లు త్వరగా తినమని. అంతేకాకుండా త్వరగా నిద్రించాలని కూడా చెబుతారు. అవును డిన్నర్‌ను త్వరగా పూర్తిచేస్తే జీర్ణం త్వరగా అవుతుంది. అంతేకాకుండా రాత్రుళ్లు మంచి నిద్ర కూడా పడుతుంది.

**ఉదయాన్నే ఇలా చేయండి :** దయాన్నే చేయాల్సిన మొదటి పని వేడి నీటిలో నిమ్మరసం కలిపి ఆ ద్రావణాన్ని తాగడం అలవర్చుకోండి ఇది జీవక్రియ ను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే కాఫీకి దూరంగా ఉంటే మంచిది. ❑

# అందంగా..సౌఖ్యంగా..



నాలుగు జీన్సులుండే చాలు

బిందాస్‌గా బతికేయెుచ్చు.. అవి గనుక స్కిన్నీ జీన్స్ అయితే ఇక చరెప్పాల్సిందేముంది. ఓహో గ్లామర్ క్వీన్స్‌మే. అంటున్నారు ఈ తరం అమ్మాయిలు. ఇంతకీ స్కిన్నీ జీన్స్ ప్రత్యేకత ఏంటంటే వదులుగా ఉండవు. ముడతలు పడవు. కాళ్లకు అతికినట్టుగా ఉండి సొగసును పెంచుతాయి. స్కిన్నీ జీన్స్‌కు చాలానే పేర్లున్నాయండోయ్! స్లిమ్ ఫిట్ ప్యాంట్లు, డ్రెయిన్‌పైప్స్, స్టవ్‌పైప్స్, సిగరెట్ ప్యాంట్స్, పెన్సిల్ ప్యాంట్స్, టైట్ ప్యాంట్స్, టైట్ ప్యాంట్స్, స్కిన్నీస్.. ఇలా ఎవరికి నచ్చినట్టు వాళ్లు పిల్చుకుంటు న్నారు. వీటికి కింద వైపు వెడల్పు తక్కువ. అందు వల్ల వేసుకునేటప్పుడు ఇబ్బంది లేకుండా పాదాల దగ్గర జిప్పర్స్ పెడుతున్నారు. స్ట్రెచ్ డెనిమ్ క్లాత్ కనుక సాగే గుణంతో ధరించినప్పుడు సౌకర్యంగా ఉంటుంది. స్కిన్నీస్ మీద స్టైలిష్ వెస్ట్రన్ టాప్స్, ట్రెడిషనల్ కుర్తీలు ఏది వేసినా అదుర్సే. అందుకే పిల్లలూ పెద్దలూ కూడా వీటి పట్ల మక్కువ చూపిస్తున్నారు. ఆఫీస్‌వేర్ గానూ, పార్టీవేర్ గానూ కూడా మన్ననలు అందుకుంటు న్నాయి. సింపుల్‌గా ఉంటూ నే సూపర్ అనిపిచడం, అందుబాటు ధరలో దొరుకుతూ ఆకర్షణీయం గా కనిపించడం వీటి ప్రత్యేకత. ఒక మాటలో చెప్పాలంటే కంఫర్ట్‌కి ఇంకో పేరు స్కిన్నీ జీన్స్ ❑

# అయ్యప్ప జననం

చైత్రమాసము, ఉత్తరా నక్షత్రం, చతుర్దశి- సోమవారంనాడు జన్మించారు. జ్యోతి రూపంగా అంర్థానమయిన రోజు-మకరసంక్రాంతి క్షీరసాగరమదనం అనంతరం దేవతలకు, రాక్షసుకలు అమృతం పంచేందుకు విష్ణువు మోహినిగా అవతారం ధరించి కార్యం నిర్వహిస్తాడు. తరువాత అదేరూపంలో విహరిస్తున్న మోహిని చూసి శివుడు ఆమె పట్ల ఆకర్షింపబడతాడు. వారి కలయికతో శివకేశవుల తేజస్సుతో ధనుర్మాసము, 30వ రోజు శనివారం , పంచమి తిథి, ఉత్తారా నక్షత్రం వృశ్చికా లగ్నమందు అయ్యప్ప జన్మించాడు. ఇతడు శైవులకు, వైష్ణవులకు ఆరాధ్య దైవం. తండ్రియాజ జగత్పత్రి అజ్ఞ ప్రకారము పంపా సరోవర తీరప్రాంతంలో మెడలో మణిమాలతో శిశురూపంలో అవతరించాడు. ధర్మశాస్త్ర, అయ్యప్పస్వామి ధర్మప్రవర్తన, దర్మనిష్ఠ లోకానికి ఆశ్చర్యాన్ని కలిగించింది. తన భక్తులు ఏయే ధర్మాలని పాటించాలో, ఏ నియమనిష్ఠలతో వుండాలో కిన్ని మార్గదర్శక సూత్రాలను ప్రతిపాదించారు. అప్పటి నుండి ఆయన 'ధర్మశాస్త్ర'గా ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. అందకే ఆయనకి 'ధర్మశాస్త్ర' అనే పేరు కూడా ఉంది. అదే సమయంలో దైవ ప్రేరణవలన వేట నిమిత్తం అటుగా వస్తాడు. పందళ దేశాదేశుడు. గొప్ప శివభక్తుడు అయిన రాజశేఖరరుడు. సంతానం లేక అల్లాడిపోతున్న తనను కరుణించి ఈశ్వరుడే ఆ శిశువును ప్రసాదించాడని తలంచిన రాజశేఖరుడు ఆనందంతో ఆ బిడ్డను అంతఃపురమునకు తీసుకువెళ్తాడు. ఆ శిశువును చూసి అతని రాణి కూడా ఎంతగానో ఆనందిస్తుంది. అయ్యప్ప అంతఃపురంలో అడుగుపెట్టిన వేళా విశేషము వలన ఏడాది తిరిగే సరికి రాజశేఖరుని భార్య మగబిడ్డను ప్రసవిస్తుంది. మణికంఠుని సాత్విక గుణాలవల్ల కొందరు 'అయ్యా అని మరికొందరు' అప్పా అని మరికొందరు రెండు పేర్లూ కలిపి 'అయ్యప్ప' అని పిలిచేవారు. తగిన వయసురాగానే మహారాజు కొడుకుల్దిర్నీ గురుకులానికి పంపిస్తాడు. రాజ గురువు అయ్యప్పను అవతారపురుషునిగా గుర్తిస్తాడు. అయినా అయ్యప్ప కోరిక మేరకు కాదనలేక అరణ్య ప్రయాణానికి కావలసిన సామాగ్రిని సిద్ధం చేయిస్తాడు. గురుకులంలో విద్యనభ్యసించి వెనుకకు వచ్చిన అయ్యప్పకు రాజ్యపట్టాభిషేకం జరపాలని అను కుంటాడు తండ్రి, తల్లికి అది ఇష్టం లేక తలనొప్పి అని నాటకమాడి వైద్యులతో వ్యాధి తగ్గుటకు పులిపాలు కావాలని చెప్పి స్తుంది. నేవెళ్ళీ తీసుకు వస్తానని చెప్పి బయలుదేరు తాడు అయ్యప్ప. ❑



ఆధ్యాత్మికం

# పోషకాల రాజ్మాతో వెరైటీలు

## రాజ్మా సూప్



**కావలసిన పదార్థాలు:** రాజ్మా గింజలు -ఒక కప్పు, సన్నగా తరిగిన ఉల్లిముక్కలు -పావుకప్పు,పచ్చిమిర్చి తరుగు-ఒక టేబుల్ స్పూన్,వెల్లుల్లి పేస్ట్-ఒక టీ స్పూన్, టమాటా పేస్ట్- పావు కప్పు,నూనె- రెండు టీ స్పూన్లు,ఉప్పు- తగినంత

**తయారు చేసే విధానం:** రాజ్మా గింజలను 6 గంటల పాటు నానబెట్టండి. తర్వాత తగినన్ని నీళ్లు జతచేసి ప్రెషర్ కుక్కర్లో మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించండి. ఉడికిన రాజా ్మను మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయండి. ఒక గిన్నెలో నూనె వేడిచేసి ఉల్లిముక్కలు, పచ్చిమిచ్చి తరుగు, వెల్లుల్లి పేస్ట్ వేసి వేగించండి. రెండు నిమిషాల తర్వాత టమాటా పేస్ట్ కలపండి. టమాటా పచ్చివాసన పోయాక రాజ్మాపేస్ట్, ఉప్పు కలిపి మరో ఐదు నిమిషాలు ఉడికించండి. సూప్ వడ్డించినప్పుడు పైన కొద్దిగా తరిగిన చీజ్ లేదా క్రీమ్ వేసి సర్వ్ చేయవచ్చు.

## రాజ్మా టిక్కీ

**కావలసిన పదార్థాలు:** ఉడికించిన రాజ్మా-ఒక కప్పు, ఉడికించిన బంగాళాదుంప-చిన్నది,కార్న్ ఫ్లోర్- రెండు టీ స్పూన్లు, పచ్చిమిర్చి తరుగు- ఒక టేబుల్ స్పూన్, చాట్ మసాలా- 1/2టీ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్ట్- ఒక టీ స్పూన్, ఉప్పు- రుచికి సరిపడా, నూనె- తగినంత.



**తయారుచేసే విధానం:** ఉడికించిన రాజ్మా, బంగాళదుంప మెదిపి ముద్దగా చేసి రెండూ కలపండి. ఈ మిశ్రమానికి పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, చాట్ మసాలా, కార్న్‌ఫ్లోర్ కలిపి చిన్నచిన్న టిక్కీలుగా చేయండి. పెనంలో కొద్దిగా నూనె వేసి టిక్కీలు ఒకదాని పక్కనొకటి ఉంచి రెండు వైపులా కాల్చండి. వీటిని వేడివేడిగా ఉన్నప్పుడే టమాటా సాస్‌తో గానీ స్వీట్ చట్నీతో గానీ తీసుకుంటే బాగుంటుంది. టిక్కీలు పెనంపై కాకుండా డీప్‌ఫ్రై కూడా చేసుకోవచ్చు. లేదా, ఒవెన్లో కూడా బేక్ చేసుకోవచ్చు. ❑

# పులిగోరు లాకెట్ నగలు

**పులిగోరు** మెడలో వేసుకోవడం అనేది కొత్త విషయమేం కాదు. బంగారంలో పులిగోరును పొదిగి లాకెట్ రూపంలో మెళ్లో వేసుకోవడం తరాల నుంచీ చూస్తున్నదీ. మొద ట్లో జమీందార్ల లాంటివాళ్లు వీటిని ధరించినా తర్వాత తర్వాత అబ్బాయిలందరి గొలుసు



లకూ సొంపుగా వేలాడాయి. అయితే, వజ్రరత్న వైఢూర్యాల జిలుగులన్నీ ఉన్నాయి కానీ మెడకు హుందా తనాన్ని తెచ్చిపెట్టే పులి గోరు మాత్రం మన నగల్లోకి ఎందుకు చేరకూడదు, ఆ అందాన్ని కూడా మా సౌందర్యానికి ఎందుకు జోడించకూడదు. అన్న అతివల ఆలోచనే అంకురంలా సరికొత్త నగల ట్రెండ్‌కి తెరతీశారు నగల డిజైనర్లు. అందుకే, ఇప్పుడు 'పులిగోరు మోడల్ నగలున్నాయా' అని జ్యూవెలరీ షాపుల్లో ఆడవాళ్లు ఆరా తీసేంత అందంగా సరికొత్త రకాలు వస్తున్నాయి. అప్పట్లో పులిగోలి వేసుకుంటే హుందాతనానికీ, అంతస్తుకీ గుర్తుగా భావించేవారు.



ఇప్పుడు మాత్రం అలాంటి నగలు వేసుకున్న అమ్మాయిలు కనిపిస్తే ట్రెండ్ ఫాలోవర్ అని గుర్తుపట్టాలి. ఎప్పటికప్పుడు మారిపోయే ఫ్యాషన్లు ఆడవాళ్లను ఆకట్టుకున్నంతగా ఎవరినీ ఆకట్టుకో లేవు. అంతేకాదు వాటిని అమ్మాయిలు ఫాలో అయినంతగా ఇంకెవరూ ఫాలో అవలేరు కూడా. అప్పట్లో పులిగోరు లాకెట్ అనగానే రెండు గోళ్లు అటూఇటూ తిరిగి ఉండి మధ్యలో బంగారంతో కనిపించేది. అవేగోళ్లు, అడవాళ్ల నగల్లోకి చేరి పోయేసరికి వాటి చుట్టూ కూడా తీగలూ పూలు పచ్చలూ, కెంపులూ, వజ్రాలూ, సీజెడ్‌లూ ఇలా రంగు రంగుల సౌత్‌సీ ముత్యాలూ జోడవుతున్నాయి. మొత్తానికి పులిగోరు అచ్చంగా అమ్మాయి ల ఆభరణమే అనేంత అర చేయంత ఉండే వాటిదాకా రకరకాల లాకెట్లు వీటితో చెయిన్ల లోనూ ఈ తరహావి



వాడుతున్నారు. ఇక అచ్చంగా తయారవుతు న్నాయి. హారాల్లోనూ, లాంగ్ చెయిన్లలోనూ ఈ తరహావి వాడుతున్నారు.ఇక అచ్చంగా తయారవు తున్నాయి. హారాల్లోనూ ఇవి దర్శనమిస్తున్నాయి. మొత్తాని కి అతివ అలంకారం లోకి పులిగోరు రూపంలో కొంగొత్త సొగసులు అమరాయి. ఇక నుంచీ ఒక కెంపుల నెక్లెస్సూ, ఒక పచ్చల దండా, ఒక పులిగోరు హారం..అం టూ మగువలు తమ ఆభరణాల చిట్టాలో దీన్ని చేర్చేసుకో బోతున్నారన్నమాట. ❑

# భారత్ స్పిన్నర్ల ధాటికి కివీస్‌కు వణుకు




## 99 పరుగులకే ఆలౌట్ అయిన న్యూజిలాండ్‌జట్టు

### ఆరు వికెట్ల తేడాతో భారత్ విక్టరీ

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్

**లక్నో:** న్యూజిలాండ్‌తోజరిగిన కీలక రెండో టి20 మ్యాచ్‌లో ఆదివారం భారత బౌలర్లు ఈసారి సత్తాచూపించారు. న్యూజిలాండ్ బ్యాటర్లు మొత్తంచేతులెత్తేసారు. భారత్ స్పిన్ ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడారు. దాంతోముందుగా బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 99 పరుగులు మాత్రమేచేసి చెత్తరికార్డు తమపేరిట రాసుకుంది. టి20 ఫార్మాట్‌లో న్యూజిలాండ్‌కు ఇది అతితక్కువ స్కోరు. న్యూజిలాండ్ బ్యాటర్లలో కెప్టెన్ మిచెల్‌శాంట్నర్ 19 నాటౌట్‌గా నిలిచాడు. ఒక్కడే టాప్‌స్కోరరుగా నిలిచాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్‌సింగ్ రెండు వికెట్లు తీయగా హార్థిక్ పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, యుజ్వేంద్రచాహల్, దీపక్‌హుడా, కుల్దీప్‌యాదవ్ తలోవికెట్‌తీసారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టిషాక్ తగిలింది. పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉండటంతో రెండో ఓవర్‌లోనే స్పిన్నర్‌ను రంగంలోకి దింపిన హార్థిక్ పాండ్యా ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో డేంజరస్‌ఫిన్ అలెన్‌ను యుజ్వేంద్రచాహల్ క్లీన్‌బౌల్డ్‌చేయగా మరుసటిఓవర్‌లో సుందర్‌సూపర్‌ఫామ్‌లో ఉన్న డెవాన్‌కాన్వే 11 పరుగులకే క్యాచౌట్‌గా క్రీజును వీడేలాచేసాడు. దాంతో పవర్‌ప్లేలో న్యూజిలాండ్ 2 వికెట్లనష్టానికి 33 పరుగులేచేసింది. పవర్‌ప్లే తర్వాత దీప్‌హుడా స్టన్నింగ్ డెలివరీతో గ్లేన్‌ఫిలిప్స్ ఐదు పరుగులకే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. బౌండరీతో జోరుచూపించిన డారిల్ మిచెల్‌ను కుల్దీప్‌యాదవ్ సూపర్‌స్పిన్‌తో విడదీసాడు డారిల్‌మిచెల్‌ను ఎనిమిదిపరుగులవద్దనే ఔట్‌చేసాడు. ఈ వికెట్ ఈమ్యాచ్‌కే హైలైట్ అని చెప్పాలి. ఈక్రమంలో ఆత్మరక్షణగా ఆడిన చాప్‌మాన్ 14ను కుల్దీప్ సూపర్‌ఫీల్డింగ్‌తో రనౌట్‌చేసాడు. ఈక్రమంలో నిదానంగా ఆడుతున్న బ్రేస్‌వెల్ 14ను పాండ్యా పెవిలియన్‌చేర్చగా అర్ష్‌దీప్‌సింగ్ తన 18వ ఓవర్‌లో సోది ఒకటి, ఫెర్గూసన్ లను పరుగులులేకుండానే పెవిలియన్‌కు పంపించాడు. 19వ ఓవర్‌లో జకోబ్ బౌండరీబాదడంతో 11పరుగులురాగా చివరి ఓవర్‌ను కట్టడిగా వేసిన అర్ష్‌దీప్‌సింగ్ ఐదు పరుగులు మాత్రమే ఇచ్చి కివీస్‌ను స్వల్పస్కోరుకు పరిమితంచేసారు. ఈమ్యాచ్‌లో 13 ఓవర్లు వేసిన భారత స్పిన్నర్లు 55 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లుతీసారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా సూర్యకుమార్‌యాదవ్ నిలిచాడు. రెండోమ్యాచ్ భారత్ విజయంతో టి20 సిరీస్ సమం అయింది. మూడో నిర్ణయాత్మక టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్ వేదికగాజరుగుతుంది. 100 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగినభారత్ 17 పరుగు లవద్ద గిల్ వికెట్‌ను కోల్పోయింది. రాహుల్ త్రిపాఠితోకలిసి మరో ఓపెనర్ ఇషాన్‌కిషన్ 32 బంతుల్లో 19 పరుగులుచేసి మెరుగుపరిచాడు. కానీ జట్టు స్కోరు 46 పరుగులవద్ద ఇషాన్ రనౌట్ అయ్యాడు. కాసేపటికే ఇష్‌సోదీ బౌలింగ్‌లో రాహుల్‌త్రిపాటి స్వీప్‌షాట్‌కు యత్నించి బౌండరీలైన్‌దగ్గరున్న గ్లెన్‌ఫిలిప్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 10.4ఓవర్లలో 50 పరుగులవద్ద మూడో వికెట్ నష్టపోయింది. బ్రాస్‌వెల్‌వేసిన 13వ ఓవర్ చివరిబంతికి సూర్యకుమార్‌యాదవ్ ఇచ్చిన క్యాచ్‌ను ఫీల్డర్ అందుకోవడంలో విఫలం అయ్యాడు. గ్లెన్‌ఫిలిప్స్‌వేసిన మరుసటి ఓవర్‌లోడ్రామా చోటుచేసుకుంది. సూర్య రివర్స్ స్వీప్‌షాట్‌ఆడేందుకు యత్నించి విఫలం కాగా న్యూజిలాండ్ పీల్డర్లు అప్పీలుచేసారు. కానీ సూర్య సింగిల్‌కోసం పరుగెత్తి నాన్‌స్ట్రయికర్ ఎండ్‌లో ఉన్న వాషింగ్టన్‌సుందర్ వారించాడు. కానీ సూర్యపరిగెత్తుకుంట రావడంతో సుందర్ తన వికెట్ వదిలేసుకున్నాడు. దీనంతో భారత్ 70 పరుగులవద్ద నాలుగోవికెట్‌నష్టపోయింది. తర్వాత సూర్య 31 బంతుల్లో 26 నాటౌట్, హార్థిక్20 బంతుల్లో 15 నాటౌట్‌గా నిలిచారు. ఎలాంటి రిస్క్‌లేకుండా ఇద్దరూ ఐదో వికెట్‌కు 31పరుగులు జోడించారు. ఇక చివరి రెండు ఓవర్లలో టీమిండియా విజయానికి 13 పరుగులు అవసరం అయ్యాయి. ఫెర్గుసన్ వేసిన 19వ ఓవర్‌లో హార్థిక్ బౌండరీ బాదాడు. 47 బంతులతర్వాత ఫోర్‌రావడం ఇదే తొలిసారి. చివరిలో టీమిండియా విజయానికి ఆరుపరుగులు కావాల్సి వచ్చింది. 193.వ ఓవర్‌లోసూర్య ఇచ్చిన రిటర్న్‌క్యాచ్‌ను బౌలర్ టిక్నర్ అందుకోలేకపోవడంతో సింగిల్‌వచ్చింది. దీనితో భారత్ విజయానికి 3 బంతుల్లో నాలుగుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాత బంతికి సింగిల్‌రావడంతో రెండు బంతుల్లో మూడు పరుగులుగా మారింది. మిడాఫ్‌మీదుగా ఫోర్‌కొట్టిన సూర్య జట్టును గెలిపించాడు. ఈ మ్యాచ్‌లో సూర్య బాదిన ఏకైక బౌండరీ ఇదేకావడం గమనార్హం.



## అండర్19 మహిళల టి-20

# ప్రపంచకప్ విజేతగా భారత్

### 68 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్

### భారత్ ఉమన్ బౌలర్ల సంచలన ప్రదర్శన

**పోచెఫ్‌స్రూమ్:** అండర్19 మహిళల టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సంచలన ప్రదర్శనలతో టైటిల్‌దిశగా అడుగులు వేసింది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో భారత బౌలర్లు విజృంభించడంతో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 17.4 ఓవర్లలో కేవలం 68 పరుగులకే కుప్పకూలింది. మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌ను ముద్దాడారు. 14.1 ఓవర్లలోనే ఛేదించి విజయం సాధించారు. దీనితో మొట్టమొదటి అండర్19 టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా టీమిండియా చరిత్ర సృష్టించింది. టిటాస్ సాధు, అర్చనాదేవి, పర్శవిచోప్రా తలో రెండు వికెట్లుతీసి ఇంగ్లండ్ వెన్ను విరిచేసారు. మన్నత్ కశ్యప్, షెపాలివర్మ, సోనమ్ యాదవ్ చెరోవికెట్‌తీసి తమ పాత్రలకు న్యాయంచేసారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో నియామ్ హోలాండ్ 10, ర్యానా మెక్‌డొనాల్డ్‌గే 19, అలెక్సా స్టోన్‌హౌస్ 11, సోఫీ స్మేల్ 11 మాత్రమే రెండంకెల స్కోరుచేసారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా కూడా ఆరంభంలోనే తడబడుతోంది. 3.4 ఓవర్లలోనే భారత జట్టు ఫామ్‌లో ఉన్న ఓపెనర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఐదు ఓవర్ల తర్వాత టీమిండియా స్కోరు 27/2గా ఉంది. షెపాలి వర్మ శ్వేత్‌సెహ్రావత్ ఐదు తక్కువస్కోర్లకే పవిలియన్‌చేరారు. తెలుగు అమ్మాయి గొంగడి త్రిషతో కలిసి మూడో నంబర్ బ్యాటర్ సైమ్యతివారి స్కోరుబోర్డును ముందుకుతీసుకెళ్లారు. పదిఓవర్లు ముగిసేసరికి రెండు వికెట్లనష్టానికి 48 పరుగులుచేసిన భారత్ విజయానికి చేరువయింది. ఆరంభంలో అప్రమత్తంగా బ్యాటింగ్‌చేసిన త్రిష జట్టును సురక్షిత స్థితిలో నిలిపాక బ్యాట్‌ఝుళిపించింది. 29 బంతుల్లో 24 పరుగులుచేసిన త్రిష విజయానికి మూడు పరుగుల దూరంలో ఔట్ అయింది. ప్రశిత బసుతోకలిసి సౌమ్య తివారి 37 బంతుల్లో 24 నాటౌట్‌గా నిలిచి మ్యాచ్‌ను గెలిపించారు. ఇంగ్లండ్ జట్టులో హన్నా బేకర్, కెప్టెన్‌గ్రేస్ స్కీవెన్స్ తలోవికెట్‌తీసారు.

# ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా నొవాక్ జకోవిచ్

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్ విజేతగా సెర్బియన్ టెన్నిస్‌స్టార్ నొవాక్ జకోవిచ్ నిలిచాడు. గ్రీస్‌కు చెందినమూడో సీడ్ సిట్సిపాస్‌తో ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో 6:3, 7:6, 7:6తేడాతో జకోవిచ్ వరుస సెట్లలో గెలుపొందాడు. దీనితో రికార్డుస్థాయిలో పదోసారి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించిన ఆటగాడిగా రఫెల్ నాదల్(22) రికార్డును జకోవిచ్ సమం చేసాడు. ఆస్ట్రేలియాఓపెన్ గెలవడంద్వారా జోకర్‌మరోసారి టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకోనున్నాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన ఫైనల్‌లో 35 ఏళ్ల జకోవిచ్ తన అనుభవాన్ని రంగరించి ఆడాడు. మూడోసెట్‌లోను ప్రత్యర్థిపై ఆధిక్యాన్ని కనబరిచాడు. 2021 ఫ్రెంచ్‌ఓపెన్‌ఫైనల్‌లో సిట్సిపాస్‌ను ఓడించిన జకోవిచ్ ఆస్ట్రేలియా ఓపెన్‌లోనూ అదేఫలితాన్ని పునరావృతంచేసాడు. దీనితో సిట్సిపాక్‌పై తన విజయాల రికార్డును జకోవిచ్ 11:2కు మార్చుకోగలిగాడు. ఆసీస్ ఓపెన్ ఫైనల్‌లో గెలవగానే జకోవిచ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌లోజకోవిచ్‌వరుసగా 28 మ్యాచ్‌లు గెలుపొందాడు. అత్యధికగ్రాండ్‌స్లామ్స్ గెలిచిన ఆటగాళ్లపరంగాచూస్తే 22 టైటిళ్లతో నాదల్ తొలిస్థానంలో ఉన్నాడు. జకోవిచ్ ఇపుడు ఆతడినిసమం చేసాడు. రోజర్ ఫెదరర్ 20 గ్రాండ్‌స్లామ్ విజయాలతో మూడోస్థానంలో ఉన్నాడు. కరోనా వ్యాక్సిన్ వేయించుకోలేదన్న కారణంతోయుఎస్ ఓపెన్‌కు దూరం అయ్యాడు. కొవిడ్ వ్యాక్సిన్ వేయించుకుని జకోవిచ్‌ను అమెరికా దేశంలోకి అనుమతించలేదు. దాంతో తాను యుఎస్ ఓపెన్‌లో ఆడలేకపోతున్నట్లు జకోవిచ్ తెలిపాడు. జకోవిచ్ యుఎస్ ఓపెన్‌టైటిల్‌ను మూడుసార్లు గెలిచాడు. ఆరుసార్లు రన్నరప్‌గా నిలిచాడు.



# వన్డే ప్రపంచకప్ ఈ సారి భారత్‌దే

### బిసిసిఐ మాజీ ఛీఫ్ గంగూలీ ధీమా

**న్యూఢిల్లీ, జనవరి 29:** స్వదేశంలో ఈ ఏడాది జరగనున్న వన్డేప్రపంచకప్‌ను భారత్‌కచ్చితంగా గెలుచుకుంటుందని టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయ పడ్డారు. భారత జట్టుకు అన్ని విభాగాల్లో సమంగా ఉందని ప్రపంచకప్‌లోకూడా అదరగొడుతుందని గంగూలీ జోస్యం చెప్పాడు. కాగా 2013లోఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటినుంచి ఒక్క ఐసిసి టైటిల్‌ను కూడా టీమిం డియా సొంతంచేసుకోలేకపోయింది. ఈ క్రమంలో వన్డేప్ర పంచకప్‌ను గెలిచి పదేళ్లనిరీక్షణకు తెరదించాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ప్రపంచ క్రికెట్‌లో భారతజట్టు ఎప్పటికీ బలమైన జట్టుగానే ఉంటుంది. భారత్‌వద్ద ఎంతోమందిప్రతిభ ఉన్న ఆటగాళ్లు ఉన్నారు. ఎప్పటికీ టీమిండియా బలమైన జట్టుగారాదు. ప్రస్తుతం చాలామందిఆటగాళ్లకు ఆడేఅవకాశంకూడా రావడంలేదు.



రాహుల్‌ద్రవిడ్, రోహిత్‌శర్మ, సెలక్టర్లకు నేను ఒకే సలహా ఇవ్వాల నిభావస్తున్నట్లు గంగూలీ చెప్పాడు. ప్రపంచ కప్‌వ రకూ అదే జట్టును కొనసాగించాలని, ప్రపంచకప్‌లాంటి మార్క్వ ఇవెంట్‌లో ధైర్యంగా ఆడాలని, ట్రోఫీని గెలిచిన ఆటడినా ఫియర్‌లెస్‌క్రికెట్ కావాలని శుభ్‌మన్‌గిల్, రోహి త్‌శర్మ, విరాట్‌కోహ్లి, సూర్యకుమార్‌యాదవ్; హార్థిక్ పాం డ్యావంటిస్టార్ ఆటగాళ్లప్రస్తుతం భారత జట్టులో ఉన్నా రని, బుమ్రా జడేజా కూడా తిరిగి జట్టులో చేరుతున్నా రని కాబటి భారత జట్టుకు తిరుగుండదని గంగూలీ వెల్ల డించాడు. కాగా వన్డే, టి20ల్లో టీమిండియా నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

# వచ్చే నెల నుంచి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, జనవరి 29:** 2023 సంవత్సరం మొదటి నెల ముగియబోతోంది. ఆ తర్వాత కొత్త నెల కొత్త మార్పులతో ప్రారంభమవుతుంది. ఫిబ్రవరి 1 నుంచి అనేక నియమాలు మారబోతున్నాయి. వీటి ప్రభావం సామాన్య ప్రజలపై కూడా ఉంటుంది. దీనితో పాటు ఆర్థిక మంత్రి




నిర్మలా సీతారామన్ కూడా ఇదే రోజు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇందులో అనేక ప్రకటనలు ఉండవచ్చు. కొన్ని నియమాలు కూడా మారవచ్చు. నివేదిక ప్రకారం జనవరి 31 నుంచి ట్రాఫిక్, ప్యాకేజింగ్, గేమింగ్, ఆదాయపు పన్ను శాఖ, వేతనానికి సంబంధించిన కొన్ని నిబంధనలు ప్రారంభమవుతాయి. ముందస్తుగా కొన్ని నిబంధనలు తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే ప్రతి నెల కొత్త క్తొ రూల్స్ అందుబాటులోకి వస్తున్నాయి. ముఖ్యంగా బ్యాంకులు, వాహనాలు, ఆదాయానికి సంబంధించి ట్యాక్స్ విషయంలో నిబంధనలు మారుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరంకానున్నాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు జరిమానాలు నేరుగా ఖాతా నుంచి తీసివేయబడతాయి. రూ.10వేల వరకు జరిమానా విధించవచ్చు. లేన్ వెలుపల డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయ్యే అవకాశం ఉంది. దీంతో వాహనదారుల జేబులకు చిల్లులుపడే అవకాశం ఉండడంతో పాటు కేసులు కూడా నమోదయ్యే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ కోసం కొత్త నిబంధనలు ముసాయిదాను విడుదలచేసింది. ఈ కొత్త నిబంధనలు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. దీని ప్రకారం స్వీయ నియంత్రణ సంస్థతో నమోదు చేసుకున్న అన్ని ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు రిజిస్ట్రేషన్ సైన్ తప్పనిసరి. దీనితోపాటు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో నమోదు చేసుకోవడం కూడా అవసరం. గేమ్‌లో పాల్గొన్న గేమర్‌ల ఉపసంహారణలు, రీఫండ్‌లు, ఫీజుల గురించిన సమాచారం కూడా ఇవ్వాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి కొత్త ప్యాకే జింగ్ నిబంధనలుఅమలు చేయనుంది. కొత్త నిబంధనల వల్ల ప్రజలకు కూడా ప్రయోజనం ఉంటుంది. ఎడిబుల్ ఆయిల్, మైదా, బిస్కెట్లు, పాలు, నీళ్లు, బేబీ ఫుడ్, సిమెంట్ బ్యాగులు, డిటర్జెంట్లు, బ్రెడ్, పప్పులు, తృణ ధాన్యాలు వంటి 19 రకాల వస్తువుల ప్యాకింగ్‌పై సమాచారం అందించడం తప్పనిసరి. ఇందులో మూలం దేశం, తయారీ తేదీ, బరువు ఉంటాయి. జనవరి 31 తర్వాత ఆదాయపు పన్ను శాఖలోని అనేక నిబంధనలు మారవచ్చు. 2023-24 బడ్జెట్‌లో ప్రకటించవచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సి కింద ప్రభుత్వ పథకాలపై పన్నుమినహాయింపు సౌకర్యం అందుబాటులో ఉంది. ఇందులో కూడా మార్పులు ఉండ వచ్చు. 2014 సంవత్సరం నుంచి, మినహాయింపు గరిష్టపరిపతి రూ.1.5 లక్షలు. కానీ నివేదిక ప్రకారం, దీని పరిమితి రూ.2.5 లక్షల వరకు పెరుగుతుంది. ఇది కాకుండా, గృహరుణ మినహాయింపును కూడా పెంచాలని భావిస్తున్నారు. 2023బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త అందించనున్నట్లుతెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతం ఫిట్‌మెంట్‌ఫ్యాక్టర్‌లో పెరుగుదలఉండవచ్చు. ప్రస్తుతం రూ.18వేలుగా ఉన్న కనీస వేతనం రూ. 26వేలకు పెంచ వచ్చు.

# దిగిరానున్న గోధుమ పిండి ధర..

**ముంబై, జనవరి 29:** గత కొంత కాలంగా పెరుగుతూ వస్తున్న గోధుమల ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. ఇందులో భాగంగా క్వింటాల్ గోధుమలకు రూ.2,350 రిజర్వ్‌ధరతో పాటు రవాణా ఖర్చుతో పాటు ఫిబ్రవరి 1 నుంచి వారం వారీ ఇ-వేలాన్ని ప్రారంభిస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలిపింది. దీని కింద 25 లక్షల టన్నుల గోధుమలను బల్క్ వినియోగదారులకు విక్రయించాలని ఎఫ్‌సిఐ భావిస్తోంది. పెరుగుతున్న గోధుమలు, గోధుమ పిండి ధరలను నియంత్రించడానికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ కింద బహిరంగ మార్కెట్‌లో తన బఫర్ స్టాక్ నుంచి మూడు మిలియన్‌టన్నుల గోధుమలను విక్రయిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ గోధుమలతో చేసిన పిండిని కిలో రూ.29.50-30 కంటే ఎక్కువ ధరకు విక్రయించారు. ప్రస్తుతం కిలో పిండిధర రూ.36-38గా ఉంది. ఈ కోణంలో చూస్తే పిండి రూ.6 నుంచి రూ.8 వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ 30లక్షల టన్నులలో ఎఫ్‌సిఐ 25 లక్షల టన్నుల గోధుమలను ఇ-వేలం ద్వారా పిండి మిల్లుల వంటి బల్క్ వినియోగదారులకు అమ్మనుంది. గోధుమలను పిండిగా మార్చేందుకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు 2లక్షల టన్నులు, ఇతర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు 3 లక్షల టన్నులు సబ్సిడీపై ఇవ్వనున్నారు. ఇలా తీసుకున్న వారు కిలో రూ.29.50 కంటే ఎక్కువ ధరకు విక్రయించకూడదు. నేడో రేపో టెండర్లు పూర్తవుతాయని, బుధవారం ఇ-వేలం నిర్వహిస్తామని ఎఫ్‌సిఐ చైర్మన్ తెలిపారు. ఫిబ్రవరి 1న తొలి వేలం నిర్వహిస్తామని, మార్చి 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. క్వింటాల్‌కు రూ.2,350 రిజర్వ్ ధరతో పాటు సరుకు రవాణా ఛార్జీలతో గోధుమలను అందిస్తామని చెప్పారు. మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో సుమారు 5లక్షల టన్నులు, మహారాష్ట్రలో 4 లక్షల టన్నులు, రాజస్థాన్‌లో 2.5 లక్షల టన్నులు, బీహార్‌లో 1.55 లక్షల టన్నులు, పశ్చిమ బెంగాల్‌లో 1.25 లక్షల టన్నులు, హర్యానాలో లక్ష టన్నులు గోధుమలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గోధుమలకు నిర్ణయించిన రిజర్వ్ ధర సముపార్జన ధరకు సమానమని, క్వింటాల్‌కు ఆర్థిక వ్యయం రూ.2,654 కంటే తక్కువగా ఉంటుందన్నారు.



## వాణిజ్యం

# గూగుల్ ఆండ్రాయిడ్ ఫోన్లలో మార్పులు

**వాషింగ్టన్, జనవరి 29:** ఇప్పటి వరకు స్మార్ట్‌ఫోన్ల ద్వారా ఇంటర్‌నెట్‌లో ఏమైనా సమాచారం వెతకాలంటే డీఫాల్ట్ సెర్చ్ ఇంజిన్‌గా గూగుల్ ఉంటోంది. కానీ ఇప్పుడు ఏ సర్వీస్ ద్వారా సమాచారం శోధించాలనేది పూర్తిగా వినియోగదారుని ఐచ్ఛికం కానుంది. ప్రస్తుతం ఈ అవకాశం ఉన్నా, వినియోగించుకోవాలంటే సెట్టింగ్స్ లోపలికి వెళ్లి పలు మార్పులు చేయాల్సి ఉంది. ఈ తరహా మార్పులను యూరప్ దేశాల్లో ఇప్పటికే గూగుల్ అమలుచేస్తోంది. ఈ మార్పు ద్వారా ఫోన్ తయారీదారులు ఆమోదించబడిన ఆండ్రాయిడ్ ఫోర్క్‌డ్ వెర్షన్‌లను రూపొందించే వెసులుబాటు లభిస్తుంది. తద్వారా భారత్‌లో స్థానికంగా తయారు చేయబడిన బార్‌ఓఎస్ ఇన్‌స్టాల్ చేసుకునేందుకు మార్గం సుగమం అవుతుంది. అంటే ఆపరేటింగ్ సిస్టమ్స్ రూపొందించే మార్కెట్‌లో భారీ పోటీకి తెరతీసినట్లే. ఆండ్రాయిడ్ ఓపెన్ సోర్స్ అయినా, యాంటీ-ఫ్రాగ్మెంటేషన్ ఒప్పందాలు (ఎఎఫ్‌ఎ) అమలు చేయాలని గూగుల్ ఇప్పటి వరకు స్మార్ట్ ఫోన్ల తయారీదారులపై ఒత్తిడి తెచ్చేది. అంటే ఎఎఫ్‌ఎ మీద సంతకం చేస్తే గూగుల్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిందే. దేశంలోని స్మార్ట్‌ఫోన్ తయారీదారులు ఇప్పుడు వ్యక్తిగత గూగుల్ యాప్‌లకు లైసెన్స్ ఇవ్వగలరు. గతంలో జిమెయిల్, గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఫే స్టోర్ ఇన్‌స్టాల్ చేయడానికి గూగుల్ మొబైల్ సర్వీసెస్ (జిఎంఎస్) లైసెన్స్ తప్పదు. ఇప్పటి నుంచి గంపగుత్తగా అనవసరమైన యాప్‌అన్నీ ఇన్‌స్టాల్ చేయకుండా, కావాల్సిన వాటికి మాత్రమే లైసెన్స్ ఇవ్వచ్చు. జిఎంఎస్ లైసెన్సింగ్ ఫీజు తగ్గడం వల్ల చౌక ధరలకే ఫోన్లను




అందించే అవకాశం లభిస్తుంది. యాప్ స్టోర్‌లో కొనుగోళ్లు చేసేటప్పుడు దేశంలోని వినియోగదారులు గూగుల్ పే కాకుండా ఇతర బిల్లింగ్ సిస్టమ్‌ను ఎంచుకోవడానికి గూగుల్ అనుమతిస్తుంది. లాభాల్లో ఎక్కువ వాటాను పొందేందుకు యాప్, గేమ్ డెవలపర్‌లకు ఇది ప్రయోజనం చేకూరుస్తుంది. సేవా రుసుమును మాత్రమే గూగుల్ వసూలు చేస్తుంది.

# హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలోనూ ఉద్యోగుల కోత!

**ముంబై, జనవరి 29:** దేశంలో అనేక కంపెనీలు వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే చాలా కంపెనీలు తమ ఉద్యోగాలను తొలగించగా, అదే దారిలో మరి కొన్ని కంపెనీలు వస్తున్నాయి. దానితో పాటు ఆ ఉద్యోగులకు మరో పెద్ద సమస్య రాబోతోంది. ఈ ఉద్యోగులను కంపెనీ అందించిన పర్సనల్ హెల్త్ కవరేజ్ ప్లాన్ ఇప్పుడు మూసివేసే అవకాశాలున్నాయి. ఉద్యోగం మానేసిన తర్వాత అటువంటి సమయంలో ఉద్యోగుల కోసం వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ ప్రణాళిక గతంలో కంటే చాలా ముఖ్యమైనది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, షేర్‌చాట్, స్విగ్గితో సహా అనేక పెద్ద కంపెనీలలో తొలగింపులు జరుగుతున్నాయి. కంపెనీలు వేలాది మందిని ఉద్యోగాల నుంచి దూరం చేశాయి. మీడియా నివేదికల ప్రకారం, ఈ రిట్రెంచ్‌మెంట్‌లో తొలగించబడిన ఉద్యోగులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. అలాగే యజమాని అందించే ఆరోగ్య బీమాను కూడా కోల్పోయారు. ఈ పరిస్థితులలో తొలగించబడిన ఉద్యోగులకు వ్యక్తిగత ఆరోగ్య కవరేజీ గతంలో కంటే చాలా ముఖ్యమైనదిగా మారింది. కరోనా మహమ్మారి కాలంలో ఆరోగ్య బీమా అనేది ముఖ్యమైనదిగా మారిపోయింది.




కోవిడ్ తర్వాత చాలా మంది ఆరోగ్య బీమా పాలసీలు తీసుకుంటున్నారు. ఇంతకుముందు వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీ సహాయంతో ఏదైనా తీవ్రమైన అనారోగ్యం లేదా ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు ఆర్థిక భద్రతను పొందుతారు. వ్యక్తిగత ఆరోగ్య బీమా అవసరం. వ్యక్తిగత ఆరోగ్య బీమా కవరేజీ లేకుండా ఏదైనా వైద్య ఖర్చుల భారాన్ని వారు స్వయంగా భరించాలి. మెటా, అమెజాన్, గూగుల్, ఐబిఎం, మైక్రోసాఫ్ట్ వంటి పలు టెక్ కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణంపై నలుగురిలో ముగ్గురు ఉద్యోగులు కోల్పోవాల్సి వస్తోందని నివేదికలు వెలువడుతున్నాయి. నలుగురు భారతీయులలో ముగ్గురు ఉద్యోగాలు కోల్పోతామనే భయంతో ఉన్నారు. ఇందులో ధనిక వర్గాల్లో 32 శాతం, 36-55 యేళ్లలోపు 30శాతం, జీత భత్యాల తరగతిలో 30శాతం ఉద్యోగాలున్నాయి.

# 19 సంస్థలకు సెబి ఝలక్

**ముంబై, జనవరి 29:** సుపీరియర్ ఫిన్‌లీస్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) షేర్లలో మోసపూరిత ట్రేడింగ్‌కు పాల్పడినందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబి 19 సంస్థలను సెక్యూరిటీల మార్కెట్ నుంచి నిషేధించింది. చట్టవిరుద్ధంగా రూ.3.89 కోట్ల లాభాలను సొంతం చేసుకున్న విషయం సెబిదర్యాప్తు చేసింది. బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్‌లు, వాణిజ్య వివరాలు, కాల్ డేటా రికార్డులు, వాట్సాప్ చాట్‌లు, ఆడియో కాల్ రికార్డింగ్‌ల ఆధారంగా నిషేధం విధించింది. ఎస్ఎఫ్ఎల్ షేర్లు మొదట మార్కెట్ ప్లాట్‌ఫారమ్ నుంచి కొనుగోలు చేశారు. తర్వాత టెలిగ్రామ్ ఛానెల్‌లను నిర్వహించే వ్యక్తుల సహాయంతో, ఎస్ఎఫ్ఎల్ షేర్లను కొనుగోలు చేయాలని తప్పుడు ప్రచారం చేయించారు. ఇది నమ్మిన చాలా మంది ఎస్ఎఫ్ఎల్ షేర్లు కొనుగోలు చేశారు. దీంతో




స్టాక్‌లో పెరుగుదల కనిపించింది. దీంతో వారు ప్రాఫిట్ బుక్ చేసుకున్నారని సెబి దర్యాప్తులో తేలింది. "మిలియన్ల మంది ప్రజలు ఉపయోగిస్తున్న టెలిగ్రామ్, వాట్సాప్ మొదలైన సోషల్ మీడియా మెసేజింగ్ అప్లికేషన్‌లనుఉపయోగించడం ద్వారా ఎవరైనా తప్పుడు ప్రచారం చేయడం వల్ల రిటైల్ పెట్టుబడిదారులు నష్టపోతారని సెబి పేర్కొంది. రెగ్యులేటర్, ప్రైమా ఫేసీ, 14 ఎంటిటీల ఖాతాలకు పెద్ద మొత్తంలో చట్టవిరుద్ధమైన లాభాలు వచ్చినట్లు సెబి కనుగొంది. మిగిలిన ఐదు ఎంటిటీలు వారి ట్రేడింగ్ ఖాతాలలో చట్టవిరుద్ధమైన లాభాలను పొందేందుకు వీలు కల్పించాయని తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.